RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 286 శనివారం 17 - 05 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## గ్రేటర్‌లో స్మార్ట్ పోల్స్

- విద్యుత్‌శాఖ సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- ఫ్యూచర్‌సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు
- గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్ ఏర్పాటు
- 60 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునేలా ప్రణాళిక



ఫ్యూచర్‌సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఇక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదని ఆదేశించారు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. సచివాలయం, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలన్నారు. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునేలా ప్రణాళిక చేయాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని పుట్ పాత్‌లు, నాలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో విద్యుత్‌శాఖపై ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ - మిగతా 2 లో

## తడిసిన ధాన్యాన్ని కొంటాం



- అందుబాటులో ధాన్యంతడిసి కాకుండా టార్పాలిన్లు
- ధాన్యం ఎంత వచ్చినా ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు సిద్ధం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాఫీగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు అంకితభావంతో కృషి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ - మిగతా 2 లో

## నేడే హైదరాబాద్‌లో తిరంగ యాత్ర




సాయంత్రం 5 గంటలకు ట్యాంక్‌బండ్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర

దేశభక్తి నినాదాలు, సైన్యానికి మద్దతుగా కార్యక్రమాలు

తిరంగ యాత్రలో ప్రజలంతా పాల్గొనాలని ఆహ్వానం

## మోడలింగ్‌కు పెరుగుతున్న ఆదరణ

- అందాల కిరీటం వెనుక ఎంతో శ్రమ
- హైదరాబాద్‌లో మోడలింగ్‌కు పెరుగుతున్న ఆదరణ
- ఎన్నో రకాల మోడలింగ్స్ ఉన్నాయంటున్న నిపుణులు
- ర్యాంప్ వాక్‌కు పెరుగుతున్న డిమాండ్
- దక్షిణాది వారు అవకాశాలపరంగా కొంత వెనకబడ్డారు
- మిస్‌వరల్డ్ పోటీలు ఈ దృక్పథాన్ని మారుస్తుందనే భావన





## గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు

- 82మంది మృతి!
- గాజాలోని పలు ప్రాంతాలపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్
- గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేయడం ఇది వరుసగా మూడో రోజు
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా పర్యటనలో ఉండగా గాజాపై ఇజ్రాయెల్ విస్తృతమైన దాడులకు పాల్పడడం గమనార్హం



గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులతో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. గాజాపై వరుస దాడులతో ఇజ్రాయెల్ విరుచుకు పడుతోంది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు జరిపిన ఈ దాడుల్లో దాదాపు 82మంది పౌరులు మరణించినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా పర్యటనలో ఉండగా గాజాపై ఇజ్రాయెల్ విస్తృతమైన దాడులకు పాల్పడడం గమనార్హం.గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేయడం ఇది వరుసగా మూడో రోజు. తాజాగా దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్, దేర్ అల్-బలా నగర శివార్లపై వైమానిక - మిగతా 2 లో

## అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌లో పాకిస్థాన్ జెండాల అమ్మకం




- కేంద్రం ఆగ్రహం
- ఈ-కామర్స్‌లో పాక్ జెండాల అమ్మకంపై సీసీపీఏ కొరడా
- అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సహా పలు సంస్థలకు నోటీసులు జారీ
- వెంటనే ఆ వస్తువులను తొలగించాలని కేంద్ర మంత్రి ప్రహ్లద్ జోషి ఆదేశం
- ఇది జాతీయ మనోభావాలకు విరుద్ధమని సీఏఐటీ ఫిర్యాదు
- జాతీయ చట్టాలను పాటించాలని ఈ-కామర్స్ సంస్థలకు స్పష్టం

## ఘనంగా తిరంగ యాత్ర



- ఆ మాట అనగానే..పౌరుషం వస్తోంది' చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- తిరంగా ర్యాలీలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, దగ్గుబాటి పురంధేశ్వరి
- వీర జవాన్ మురళీనాయక్ త్యాగానికి దేశం రుణపడి ఉంటుందన్నారు
- పహల్గమ్ అనగానే మనలో ఖబర్దార్ అనే హెచ్చరించే పౌరుషం వస్తోంది

ఏపీలో తిరంగ యాత్ర ఘనంగా నిర్వహించారు. విజయవాడలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఎన్డీయే కూటమి నిర్వహించిన ఈ తిరంగా ర్యాలీలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గబాటి పురంధేశ్వరి పాల్గొన్నారు. ఈ తిరంగా యాత్రకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో విజయవాడలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పాక్ కాల్పుల్లో ఏపీకి చెందిన తెలుగు వీర

## లిక్కర్ స్కాంలో ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్




ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం చోటు

రూ.3,200 కోట్ల లిక్కర్ స్కాం కేసులో మాజీ సీఎం కార్యాలయ కార్యదర్శి, ఓఎస్డీ ఆరోపణలు

## మోదీ సంకల్పం, ఆర్మీ పవర్‌కు 'ఆపరేషన్ సిందూర్' ప్రతిబింబం

- ప్రధాని మోదీ దృఢ సంకల్పం, ఆర్మీ పవర్, నిఘా సమాచారం ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిబింబమన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- 26/11 ముంబయి ఉగ్రదాడుల తర్వాత ఇంటెలిజెన్స్ బ్యూరో కింద మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు
- ఇప్పటికైతే తమ ఆపరేషన్‌ను నిలిపివేశామని, తమ భవిష్యత్తు చర్యలు పాకిస్థాన్ బిహేవియర్‌పై ఆధారపడి ఉంటాయి



ప్రధాని నరేంద్ర మోదీ దృఢ సంకల్పం, వివిధ సంస్థల ద్వారా సేకరించిన కచ్చితమైన నిఘా సమాచారం, భారత సాయుధ దళాల అమోఘమైన ఫైర్ పవర్‌కు- ఆపరేషన్ సిందూర్ ప్రతిబింబమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం అన్నారు. ఢిల్లీలో వివిధ సంస్థల నిఘా సమాచార భాగస్వామ్యం కోసం కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ఈ మేరకు వ్యాఖ్యానించారు. 26/11 ముంబయి ఉగ్రదాడుల తర్వాత ఇంటెలిజెన్స్ బ్యూరో కింద మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు చేశారు. వివిధ ఏజెన్సీల మధ్య సకాలంలో సమాచారం పంచుకునే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బారత్- పాక్, పీఓకేలోని 9 ఉగ్ర శిబిరాలపై మెరుపు దాడులు చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు - మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌లో పాకిస్థాన్ జెండాల అమ్మకం




భారతదేశంలోని ప్రముఖ ఈ-కామర్స్ వేదికలైన అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సహా పలు సంస్థలు పాకిస్థాన్ జాతీయ జెండాలు, సంబంధిత వస్తువులను విక్రయిస్తున్నాయన్న ఆరోపణలపై కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) తీవ్రంగా స్పందించింది. ఇవి జాతీయ మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ, సదరు సంస్థలకు నోటీసులు జారీ చేసింది. ఈ ఉత్పత్తులను తక్షణమే తమ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న అమెజాన్ ఇండియా, ఫ్లిప్‌కార్ట్, యూబై ఇండియా, ఎట్సీ, ది ఫ్లాగ్ కంపెనీ, ది ఫ్లాగ్ కార్పొరేషన్ వంటి ఈ-కామర్స్ సంస్థలకు సీసీపీఏ నోటీసులు పంపినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. పాకిస్థాన్‌కు చెందిన జెండాలు, ఇతర వస్తువులను ఈ-కామర్స్ వేదికలపై విక్రయించడం జాతీయ మనోభావాలను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. "ఇటువంటి సున్నితత్వ లోపాలను సహించబోము. ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు తక్షణమే అటువంటి కంటెంట్‌ను తొలగించి, జాతీయ చట్టాలకు కట్టుబడి ఉండాలి" అని మంత్రి ప్రహ్లాద్ జోషి తన పోస్టులో స్పష్టం చేశారు.అంతకుముందు, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) ఈ విషయంపై కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, ప్రహ్లాద్ జోషిలకు లేఖ రాసింది. భారతదేశంలో పనిచేస్తున్న ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లపై పాకిస్థానీ జెండాలు, ఇతర వస్తువుల అమ్మకాలను నిషేధించాలని ఆ లేఖలో కోరింది. పాకిస్థాన్ జాతీయ చిహ్నాలతో కూడిన జెండాలు, ఇతర వస్తువులు ఈ ప్లాట్‌ఫామ్‌లలో కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయని సీఏఐటీ తన లేఖలో పేర్కొంది.సీఏఐటీ జాతీయ అధ్యక్షుడు బీసీ భారతీయ, మంత్రి గోయల్‌కు రాసిన లేఖలో, "మన జాతీయ మనోభావాలు, సార్వభౌమాధికారం దెబ్బతినేలా ఉన్న ఒక విషయంపై నా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాను. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రధాన ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లపై పాకిస్థానీ జెండాలు, లోగోలతో కూడిన మగ్గులు, టీ-షర్టులు బహిరంగంగా అమ్ముడవుతున్న విషయం వెలుగులోకి వచ్చింది" అని తెలిపారు. "పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా మన వీర సాయుధ దళాలు అత్యంత కీలకమైన జాతీయ ప్రాముఖ్యత కలిగిన 'ఆపరేషన్ సిందూర్'లో చురుకుగా పాల్గొంటున్న తరుణంలో ఈ కలవరపరిచే పరిస్థితి నెలకొంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ఇటువంటి చర్యలు మన సాయుధ దళాల గౌరవాన్ని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, ప్రతి దేశభక్తుడైన భారతీయ పౌరుడి భావోద్వేగాలను ఘోరంగా నిర్లక్ష్యం చేయడాన్ని ప్రతిబింబిస్తాయి" అని సీఏఐటీ లేఖలో పేర్కొంది. "ఇది కేవలం పొరపాటు కాదు. ఇది జాతీయ ఐక్యతను దెబ్బతీసే ప్రమాదం ఉన్న తీవ్రమైన విషయం, మన అంతర్గత సామరస్యం, భద్రతకు ముప్పు కలిగించే అవకాశం ఉంది" అని హెచ్చరించింది.

## నేడే హైదరాబాద్‌లో తిరంగ యాత్ర



ఆపరేషన్ సిందూర్ సక్సెస్ అయిన సందర్భంగా బీజేపీ చేపట్టిన 'తిరంగ యాత్ర' నేడు హైదరాబాద్‌లో జరగనుంది. హైదరాబాద్‌లో నేడు సాయంత్రం 5 గంటలకు ట్యాంక్‌బండ్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహించబడుతుంది. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ యాత్రలో కేంద్ర మంత్రి, తెలంగాణ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి జమ్మూ కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి రిటైర్డ్ ర్యాంక్ అధికారులు, సైనిక అధికారులు, రక్షణ సిబ్బంది, కళాకారులు, బీజేపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. దేశభక్తి నినాదాలు, సైన్యానికి మద్దతుగా కార్యక్రమాలు జరపనున్నట్టు కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరంగ యాత్రలో ప్రజలంతా పాల్గొనాలని ఆయన ఆహ్వానం పలికారు. కాగా ఈ కార్యక్రమానికి హైదరాబాద్ పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

## ఘనంగా తిరంగ యాత్ర



చేశారు. అతను చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీ పై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు.ఉగ్రవాదంపై పోరులో రక్షణ దళాలు పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాను అని పేర్కొన్నారు. అంతా గర్వించదగ్గ దళాలు భారతదేశానికి ఉండడం గర్వకారణం అన్నారు. జాతీయ జెండాను చూడగానే దేశభక్తి ఉప్పొంగుతుంది. జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య ఈ ప్రాంతం వారే కావడం మన అదృష్టమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇక పహల్గమ్ అనగానే మనలో ఖబర్దార్ అనే హెచ్చరించే పౌరుషం వస్తోందని వ్యాఖ్యానించారు. ఈ తిరంగా ర్యాలీలో జాతీయ జెండాలు చేతబట్టి దేశభక్తి నినాదాలు చేస్తూ సైనికులకు మద్దతు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు.c

## లిక్కర్ స్కాంలో ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్



ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన పాత్ర పోషించారని అనుమానిస్తున్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను నేడు సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. మూడు రోజుల విచారణ అనంతరం వీరి ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. రేపు వీరిని ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్టు సమాచారం. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.3,200 కోట్ల లిక్కర్ స్కాం కేసులో మాజీ సీఎం కార్యాలయ కార్యదర్శి కె. ధనుంజయ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నేటి సాయంత్రం వరకు వారిని అరెస్ట్ చేయకూడదు అనే ఆదేశాలు ఉండటంతో.. ఈ మూడు రోజులు వారిని సిట్ ఆఫీసులో విచారించారు. సుప్రీం విధించిన గడువు ముగియడంతో కొద్దిసేపటి క్రితం వారిని అరెస్ట్ చేశారు అధికారులు.

## మోదీ సంకల్పం, ఆర్మీ పవర్‌కు 'ఆపరేషన్ సిందూర్' ప్రతిబింబం

మొదటిపేజీ తరువాయి

ఏర్పడ్డాయి. మే10న ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. అయితే ఇప్పటికైతే తమ ఆపరేషన్‌ను నిలిపివేశామని, తమ భవిష్యత్తు చర్యలు పాకిస్థాన్ బిహేవియర్‌పై ఆధారపడి ఉంటాయని ప్రధాని మోదీ తేల్చి చెప్పారు. అంతేతాకుండా న్యూక్లియర్? బూచిని చూపి భారత్‌ను ఇబ్బందిపెట్టలేరని గట్టి వార్నింగ్ ఇచ్చారు.ఇదిలా ఉండగా, ఇటీవల ఏప్రిల్ 19న ప్రపంచంలోని ఐదో ఎత్తైన శిఖరం మౌంట్ మాకాలును(8,485 మీటర్లు) విజయవంతంగా అధిరోహించిన ఐటీబీపీని అమిత్‌షా అభినందించారు. "ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ సిబ్బంది పర్వత శిఖరంపై తిరంగ జెండాను ఎగురవేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన స్వచ్ఛ భారత్ అభియాన్ స్ఫూర్తితో పరిశుభ్రతా డ్రైవ్‌ను నిర్వహించారు. 150 కిలోల చెత్తను తొలగించారు" అని ఐటీబీపీ జవాన్లను కొనియాడారు. సిబ్బంది ధైర్యం, నిబద్ధతపై అమిత్? షా ప్రశంసలు కురిపించారు. కేంద్ర సాయుధ పోలీసు దళం విభాగమైన ఐటీబీపీ ఈ శిఖరాన్ని అధిరోహించడం ఇదే మొదటిసారి అని సీఏపీఎఫ్? తెలిపింది. మౌంట్ మకాలు చైనా-నేపాల్ సరిహద్దులో ఉంది.మార్చి 21న దిల్లీలోని ఐటీపీబీ ప్రధాన కార్యాలయంలో ఈ చారిత్రాత్మక అంతర్జాతీయ పర్వతారోహణ యాత్ర ప్రారంభమైంది. డిప్యూటీ కమాండెంట్ అనూప్ కుమార్ నేగి నేతృత్వంలో, డిప్యూటీ కమాండెంట్ నిహాస్ సురేష్ డిప్యూటీ లీడర్‌గా, 12 మంది సభ్యుల యాత్రా బృందాన్ని ఆరుగురు సభ్యులతో రెండు గ్రూపులుగా విభజించారు. ఈ యాత్రలో భాగంగా రెండు బృందాలు మౌంట్ మకాలు, మౌంట్ అన్నపూర్ణను (8,091 మీటర్లు) అధిరోహించారు. విజయవంతమైన



అధిరోహకులలో అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ (%ఎజ%) సోనమ్ స్టోబ్దాన్, ప్రదీప్ పన్వర్, %ఎజ% బహదూర్ చంద్, కానిస్టేబుల్ విమల్ కుమార్ ఉన్నారు.

## గ్రేటర్‌లో స్మార్ట్ పోల్స్ - ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు



మొదటిపేజీ తరువాయి

సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు పాల్గొన్నారు.భవిష్యత్ అవసరాలపై దృష్టి : వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం చేపట్టే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్‌కు భారీ డిమాండ్ ఏర్పడుతుందని సీఎం అన్నారు. విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్‌పై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపై దృష్టి సారించాలని సీఎం చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిలో ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సీఎం తెలిపారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు.భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోందన్నారు. హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. విద్యుత్? అవసరాలపై హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యుత్? డిమాండ్?కు అనుగుణంగా సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేయాలన్నారు. విద్యుత్?లైన్ల ఆధునీకరణపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం రేవంత్? రెడ్డి కీలక సూచనలు చేశారు.విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లు : ఈ ఏడాది విద్యుత్ డిమాండ్? 17,162 మెగావాట్లకు చేరినట్లు అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. గతేడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్? డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2034-35 వరకు డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని భవిష్యత్? అంచనాలను సీఎంకు చెప్పారు. రాష్ట్రంలో అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.

## సాఫీగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేలా కృషి

మొదటిపేజీ తరువాయి

నుండి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావుతో కలిసి వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ సాఫీగా చేపట్టాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడిసి కాకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాలలో లోడింగ్ చేసి ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఇందుకు జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ మాట్లాడుతూ...జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు తావు లేకుండా సాఫీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో కనీవిని ఎరగని రీతిలో ఈసారి 1.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అంచనా ఉందన్నారు. ఇప్పటికే 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతుల ఖాతాలకు ఎప్పటికప్పుడు డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. మరో 88 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉందని తెలిపారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే 15, మే 20224 లో జిల్లా మొత్తంలో 2, 109 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రూ. 5.65 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగిందని, ఈసారి ఇప్పటికే 50,834 ధాన్యం సేకరించి రూ. 55.89 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం ఉప్పలు తిప్పలుగా రావడం చూస్తే గతం కన్నా 2,500 శాతం ఎక్కువ



ధాన్యం సేకరించనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. ధాన్యం ఎంత వచ్చినా ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు

మొదటిపేజీ తరువాయి



దాడులు చేసింది. 66 మృతదేహాలను ఇండోనేషియా ఆస్పత్రికి తరలించినట్లు ఆరోగ్య అధికారులు తెలిపారు. మరో 16 మృతదేహాలను నాజర్ ఆస్పత్రికి తరలించారని తెలిపారు. కాగా, తాజా దాడులపై ఇజ్రాయెల్ సైన్యం ఇంత వరకూ స్పందించలేదు. ఇక బుధవారం గాజాపై చేసిన దాడుల్లోనూ 70 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు.ఇటీవల అమెరికా మధ్యవర్తిత్వంతో హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో ఇరు దేశాలు బందీలను విడుదల చేస్తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇటీవల మాట్లాడుతూ గాజాలో తమ యుద్ధాన్ని ఆపడానికి ఎటువంటి మార్గం లేదని స్పష్టం చేశారు. హూతీలు తమపై దాడులు జరపడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. హూతీలను కచ్చితంగా ఎదురుదెబ్బ తీస్తామన్న నేతన్యాహు గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈసారి దాడులు మామూలుగా ఉండవని, బాంబుల మోతలతో హోరెత్తుతాయని హెచ్చరించారు. హమాస్ ఉగ్రవాద సంస్థను అంతం చేసే వరకు గాజా స్ట్రిప్‌లో యుద్ధం కొనసాగుతుందని చెప్పారు. దీంతో కాల్పుల విరమణపై ఆశలు సన్నగిల్లాయి.ఇక ట్రంప్ గురువారం పశ్చిమాసియాలో మాట్లాడుతూ, గాజాను అమెరికా అధీనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. గాజాలో కూలిన శిథిలాల కిందే ప్రజలు ఉంటున్నారని అన్నారు. అది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని చెప్పారు. గాజాకు సంబంధించి తనకు మంచి ఆలోచనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆ ప్రాంతాన్ని స్వేచ్ఛా మండలంగా మలచడానికి కృషి చేస్తానని తెలిపారు. అయితే అందుకు ముందుగా గాజాలోని పాలస్తీనియన్లు ఖాళీ చేయాలని ప్రతిపాదించారు.

## మోడలింగ్‌కు పెరుగుతున్న ఆదరణ

మొదటిపేజీ తరువాయి

ఫ్యాషన్ రంగంలో రాణించాలని ఎంతో మంది యువతీయువకులు కలలు కంటుంటారు. గ్లామర్ ప్రపంచాన్ని ఏలాలని, అందాల పోటీల్లో విజేతలైతే రాత్రికిరాత్రే సెలబ్రిటీ హోదా వస్తుందని పరితపిస్తుంటారు. కొందరు ఇష్టంతో ఈ రంగంలోకి అడుగు పెడితే, మరికొందరు సరదాగా, యాదృచ్ఛికంగా ప్రవేశించి కెరీర్‌గా మలచుకుని రాణిస్తున్నవారు ఉన్నారు. గతంతో పోలిస్తే ఈ రంగంలోకి రావాలని కోరుకుంటున్నవారి సంఖ్య పెరుగుతోంది. విశ్వసుందరి, ప్రపంచ సుందరి వంటి కిరీటాలను సుస్మితాసేన్, ఐశ్వర్యరాయ్ గెలిచిన తర్వాత ఇది మరింత పెరిగింది. పిల్లల ఆలోచనలను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. కొవిడ్ అనంతరం ఈ రంగం కొంత స్తబ్దుగా ఉన్నా మిస్ వరల్డ్ పోటీలకు నెలరోజుల పాటూ హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తుండటంతో ఫ్యాషన్ రంగంలో సందడి మొదలైంది.ఈ స్థాయికి వచ్చేందుకు మోడల్స్ పడే శ్రమ ఎంతో ఉంటుంది. నాజూకైన ఆకృతి కోసం ఇష్టమైన ఆహారాన్ని త్యాగం చేస్తారు. శరీరంలో కొవ్వు, క్యాలరీలు పెరగకుండా ప్రతిదీ కొలతలు చూసుకుని తింటారు. ఫిట్‌నెస్ కాపాడుకునేందుకు కసరత్తులు, ప్రశాంతంగా ఉండేందుకు యోగ వంటివి ఆచరించాలి. ఆపై ర్యాంప్‌పై క్యాట్ వాక్ చేసేందుకు రోజుల తరబడి ప్రాక్టీస్? చేయాలి. అప్పుడే వేదికపై సరైన ప్రజెంటేషన్ సొంతమవుతుంది. అందాల పోటీల్లో నెగ్గాలంటే అందంతో పాటు ఆత్మవిశ్వాసం ఉండాలి. ఇవన్నీ పుట్టుకతోనే ఎవరికి రావు. అందుకే నగరంలో మోడలింగ్ రంగంలో శిక్షణనిచ్చే స్టూడియోలు, కోర్సులు నేర్పే కళాశాలలు ఎన్నో ఉన్నాయి. యూట్యూబ్‌లో చూసి నేర్చుకుంటున్న వారూ ఉన్నారు.మోడలింగ్‌లోనే ఎన్నో రకాలున్నాయని ఈ రంగంలోని నిపుణులు చెబుతున్నారు. రన్‌వే, ఫ్యాషన్, కమర్షియల్, ఫిట్‌నెస్, పార్ట్స్ మోడలింగ్ వరకు ఎన్నో అవకాశాలు ఈ రంగంలో ఉన్నాయి. ఫ్యాషన్ షోల్లో పాల్గొనే వారంతా రన్‌వే మోడల్స్. ఎక్కువగా ముంబయికి చెందిన వారు ఉన్నారు. మనవాళ్లు అప్పుడప్పుడు ఇందులో మెరుస్తుంటారు.దక్షిణాది వారు అవకాశాలపరంగా కొంత వెనకబడ్డారు : ఇబ్రహీంపట్నం సమీపంలోని యాచారం గ్రామానికి చెందిన ఉర్మిళా చౌహాన్? 2023లో మిస్? తెలంగాణ కిరిటాన్ని గెలుచుకున్నారు. చిన్నప్పటి నుంచి అందాల పోటీలు అంటే ఆసక్తని తెలిపారు. బీటెక్ చదివే రోజుల్లో బెంగళూరులో మిస్



ఇండియా ఆడిషన్స్ జరుగుతున్నాయని తెలిసి తెలంగాణ తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు వెళ్లారని, 2023లో మిస్ తెలంగాణగా ఎంపికైనట్లు వివరించారు. తరువాత అవకాశాల కోసం ముంబయి మారినట్లు చెప్పారు. హైదరాబాద్‌ను, తల్లిదండ్రులను వదిలి వెళ్లడం ఇష్టం లేక ఇక్కడే ఉండిపోయినట్లు పేర్కొన్నారు. ఎక్కువగా ముంబయి నుంచి మోడల్స్‌ను పిలిపిస్తుంటారని, దక్షిణాది వారు అవకాశాలపరంగా కొంత వెనకబడ్డారని చెప్పారు. సంప్రదాయ కుటుంబాల నుంచి పిల్లల్ని అందాల పోటీలకు పంపేందుకు తల్లిదండ్రులు సంకోచిస్తున్నారని వివరించారు. త్వరలో జరిగే మిస్‌వరల్డ్ పోటీలు ఈ దృక్పథాన్ని మారుస్తుందనే భావిస్తున్నట్లు తెలిపారు.రన్‌వే మోడల్స్‌కి మంచి అవకాశాలు : సరదాగా మోడలింగ్ రంగంలోకి వచ్చిన తాను, 2016లో మిస్ రాజమండ్రిగా ఎంపికయ్యాయని చెబుతోంది నటి, మోడల్ గీతిక. మిస్ ఏపీ రన్నరప్‌గా నిలిచారని చెప్పారు. ఒకవైపు మోడలింగ్, నటనపై ఇష్టం ఉండటంతో సినిమాల్లో చేస్తున్నట్లు వివరించారు. ర్యాంప్‌వాక్‌పై ఏఐ మోడల్స్ నడవలేరు, అందుకే రన్‌వే మోడల్స్‌కి మంచి అవకాశాలు ఉన్నాయని, నగరంలోనూ మంచి గ్రూమింగ్ సదుపాయాలు ఉన్నాయని వివరించారు.

# శాంతి చర్చలు జరపాలి

## ప్రొఫెసర్ హరగోపాల్



**ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ సేన న్యూస్ :** మధ్య భారతదేశంలో ఆదివాసులపై జరుగుతున్న దాడిని వ్యతిరేకిస్తూ, శాంతి చర్చలకు సుముఖంగా ఉన్న విప్లవకారులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలను జరపాలని ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధక విద్యార్థులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో " శాంతి చర్చలు - మేధో స్పందన " అనే అంశంపై రౌండ్ టేబులు సమావేశం జరిగింది. సి పి ఐ( మావోయిస్ట్) పార్టీ తరపు నుండి శాంతి చర్చల కోసం అనేక ప్రకటనలు విడుదల చేసినా కేంద్ర ప్రభుత్వం చర్చలను వ్యతిరేకిస్తున్న సందర్భంలో సమాజంలో మేధావులు ఏ పాత్ర వహించాలి అని మేధావులు, విద్యార్థి సంఘాలు చర్చించారు. రీసెర్చ్ స్కాలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆజాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల తరపు నుండి ప్రతినిధులు పాల్గొని వాళ్ళ అభిప్రాయాన్ని తెలియజేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ భారతదేశం శాంతిని కోరుకునే దేశం అన్నారు. మావోయిస్టులు చర్చలకు సానుకూలంగా ఉన్నా ప్రభుత్వం ఇంకా స్పందించకపోవడం సరికాదన్నారు. శాంతి చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడడానికి ముందుగా కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటన చేయాలని తెలియజేసారు. ఆపరేషన్ కగార్ లో చనిపోయేవాళ్ళు ఈ దేశ పౌరులు, ఆదివాసులేనన్నారు. ఏ సమస్య అయినా శాంతితో, చర్చలతోనే ముగుస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగం బద్ధంగా నడుచుకునే ప్రభుత్వాలు దానిని గౌరవించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ అధ్యక్షులు జస్టిస్ చంద్ర కుమార్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, భారత్ బచావో నేషనల్ వైస్ చైర్మన్ ఎం. ఎఫ్. గోపినాథ్, పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ రావు, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, భారత బచావో జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ గాదె ఇన్నయ్య పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులుగా ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ బెల్లయ్య నాయక్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే బోస్, సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి జె వి చలపతిరావు, సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. ఎల్. పద్మ, సిపిఐ(ఎం ఎల్) న్యూ డెమోక్రసీ సెంట్రల్ కమిటీ మెంబర్ బొక్కల భాస్కర్, విసకె తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్, ఏ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భట్టు వెంకటేశ్వర్లు, ఏ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు సాగబోయిన పాపారావు, టి పి సి సి ప్రచార కమిటీ మెంబర్ కోట శ్రీనివాస్, ఓయూ జేఏసీ చైర్మన్ విజయ్, ఉస్మానియా న్యాయ విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, ఎస్ ఎఫ్ ఐ ఉస్మానియా యూనివర్సిటి అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్, అజయ్, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు అనిల్, పి డి ఎస్ యు ( విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి ఆలూరి విజయ్, ఎస్ ఎస్ ఎఫ్ కమిటీ సభ్యులు శివ, డి ఎస్ ఏ అధ్యక్షులు శ్రవణ్, ఏ ఎస్ ఏ అధ్యక్షులు దివాకర్, గిరిజన శక్తి ఓయు అధ్యక్షులు హనుమంత్ నాయక్, బి ఆర్ ఎస్ వి నాయకులు రమేష్, జంగయ్య, రాజేష్ నాయక్, క్రాంతి కిరణ్, పి కె ఎం అధ్యక్షులు జాన్, రైతాంగ సమితి అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, సి ఆర్ పి పి అధ్యక్షులు పల్లా రవీంద్ర నాథ్, టి పి ఎఫ్ రాంబాబు, సామాజిక వేత్త నార్ల రవి, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర అండతో నాసిరకం సింగూర్ కాలువ పనులంటున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**తెలంగాణ సేన న్యూస్ :** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలో సింగూర్ ఎడమ కాల్వపనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే,.చేయితో లేపితే విరిగిన లైనింగ్ బెడ్ మంత్రి దామోదర అండతో నాసిరకం సింగూర్ కాలువ పనులంటున్న క్రాంతి కిరణ్ సింగూర్ ఎడమ కాలువ పనులు పూర్తి అవినీతి మయం చేతితో కదిపితే పగిలిన లైనింగ్ వర్షానికి కొట్టుకుపోయే విధంగా పనులు వర్షం నెపంతో మళ్ళీ ఎస్టిమేషన్ లు పెంచే కుట్ర పథకం ప్రకారమే ఉత్తుత్తి పనులు.మంత్రి భయానికి అటు వైపు చూడ్డానికి భయపడుతున్న ఇరిగేషన్ అధికారులు.ఇప్పటికే జరిగిన పనులపై విచారణ చేపట్టి జరిగిన అవినీతి బయట పెడుతూ కాంట్రాక్టర్ మరియు అధికారులపై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్.గత తొమ్మిది మాసాలుగా సింగూర్ ఎడమ కాలువ పనులు చేపట్టామంటూ మూడు పంటలకు నీళ్లు ఎగ్గొట్టిన మంత్రి దామోదర రాజనర్సింహ గారు కాల్వ పనుల్లో అవినీతికి పాల్పడుతున్నారని ఆందోల్ మాజీ ఎం ఎల్ ఏ క్రాంతి కిరణ్ ఆరోపించారు. జంగిల్ కటింగ్ చేసి అక్కడక్కడ మట్టి దిబ్బలను లెవెల్ చేసిన కాంట్రాక్టర్ లైనింగ్ ను గట్టిపరిచే బెడ్ ను నాసిరకంగా వేశారని ఆయన ఆరోపించారు. ఈరోజు సింగూర్ ఎడమ కాల్వ పనులను పతిశీలి ంచిన ఆయన అక్కడ జరుగుతున్న పనిని చూసి ఆశ్చర్య పోయారు. కాలువ లైనింగ్ లో వేసిన బెడ్ ను చేయితో లేపగా అమాంతంగా లేచి వచ్చి విరిగిపోయింది. దీంతో నాసిరకం పనులతో కాల్వ లైనింగ్ నిర్మాణం పూర్తిచేయడానికి కుట్ర చేస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయని క్రాంతి కిరణ్ ఆరోపించారు. ఇప్పటికె వంద శాతం కాలువ నిర్మాణం పూర్తి చేయకుండానే బిల్లులు పొందారని గతంలోనే క్రాంతి కిరణ్ ఆరోపించగా ఈ పనులను కూడా తూ తూమంత్రంగా చేసి 150 కోట్లు మింగే ప్రయత్నం జరుగుతున్నట్టు కనిపిస్తోంది అని ఆయన తాజాగా ఆరోపించారు. తొమ్మిది మాసాలుగా జరుగుతున్న పనులు పై వెంటనే విచారణ చేపట్టి ఎంత మేర పనులు జరిగాయో, ఎంత నిధులు మంజూరు జరిగాయో పూర్తి వివరాలు చెప్పాలంటు డిమాండ్ చేశారు. మంత్రి భినామీలతోనే పనులు చూపిస్తున్నారని జరిగిన పనులపై పూర్తి విచారణ చేపట్టి అవినీతికి పాల్పడ్డ అధికారులపై కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేకుంటే అవినీతితో జరుగు తున్న నాసిరకం సింగూరు కాలువ పనులను అడ్డుకోవాల్సి వస్తుం దంటూ హెచ్చరించారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్,పుల్కల్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ చారి, మాజీ సర్పంచ్ సిద్దయ్య, మహేష్, మానిక్ రెడ్డి, శివకాంతం వున్నారు.

# భూభారతి చట్టం అమలుతో రైతుల భూ సమస్యలకు పరిష్కారం

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క.

భూభారతి చట్టం ద్వారా భూవివాదాలకు శాశ్వత పరిష్కారం.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





**కుంటాల/మే 16/తెలంగాణ సేన న్యూస్ :** శుక్రవారం భూభారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేసిన కుంటాల మండలంలోని మున్నూరు కాపు సంఘంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి. అనసూయ సీతక్క, సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రులకు అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చిందని అన్నారు. ప్రజలకు రెవెన్యూశాఖ సేవలు సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తుందని పేర్కొన్నారు. భూభారతి కార్యక్రమం ద్వారా భూ సంబంధిత సమస్యల పరిష్కారం వేగవంతంగా జరగడమే కాకుండా, రైతులకు నమ్మకమైన భూ సమాచారం అందుతోందని మంత్రి తెలిపారు. వాస్తవిక డేటాతో భూ పత్రాలను సమర్పించడం వల్ల భవిష్యత్తులో హక్కులపై ఆందోళనలు తలెత్తవని స్పష్టం చేశారు. జూన్ 2 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకువస్తామని అన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా భూ సమస్యలను అ పరిష్కృతంగా ఉంచుతే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. తహసిల్దార్, ఆర్డిఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్, సీసీఎల్ఏ, ఆపై ట్రిబ్యునల్ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థను ఈ చట్టం అనుసరించి రూపొందించినట్లు తెలిపారు. భూ యజమానుల భూ కమతాలకు మ్యాపులను పట్టాదారు పాసుపుస్తకంలో ముద్రించి ఇస్తామని తెలిపారు. భూ భారతి చట్టం అమలుతో రెవెన్యూ అధికారులే స్వయంగా గ్రామాల్లోకి వచ్చి, గ్రామ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నారు అని అన్నారు. ఆరువేల మంది లైసెన్సు కలిగి ఉన్న సర్వేయర్లను అధికారికంగా నియమిస్తున్నామని చెప్పారు. దీంతో భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియ సులభతరం అవుతుందని అన్నారు. త్వరలోనే గ్రామ రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని అన్నారు. దీని ద్వారా గ్రామ స్థాయిలోనే భూ సమస్యల పరిష్కారంపై అవగాహన ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. భూములు ఉన్న ప్రతి ఒక్కరికి భూ భారతి చట్టం ద్వారా రక్షణ ఏర్పడుతుందని అన్నారు. పట్టా లేని భూములను సాగు చేసుకుంటున్న అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు అందజేస్తామని అన్నారు. భూ భారతి చట్టాన్ని సమర్ధవంతంగా అమలుపరచాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజల యొక్క భూ సమస్యలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. వారి భూ సమస్యలకు సంబంధించి భూభారతి చట్టాన్ని అనుసరించి పరిష్కార మార్గాలను తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని అన్నారు. తొలి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందవద్దని అన్నారు. మొదటి విడతగా ప్రతీ నియోజక వర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని, మరో నాలుగు విడతల్లో కూడా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని అన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, మనిషి జీవితానికి భూమిని మించిన ఆస్తి లేదని, భవిష్యత్ లో భూసమస్యలను తలెత్తకుండ రైతన్నలకు భరోసా ఇచ్చేలా అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. నూతన భూ భారతి చట్టం రైతులకు వరం అన్నారు. నిజమైన భూ యజమానులకు భూభారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుంది అని తెలిపారు. ధరణి అమలులో ఉన్నప్పుడు ప్రజలు ఎన్నో భూ సమస్యలు ఎదుర్కొన్నారు అని తెలిపారు. సొంత ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, రైతుల భూసమస్యలు భూభారతి తో పరిష్కార అంశాలను వివరించారు. జిల్లా లోని ఒక మండలంలో పైలెట్ గా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగితుందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో, ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను అధ్యయనం చేసిన తర్వాత, ఎంతో మంది రెవెన్యూ, రిటైర్డ్ ఉద్యోగులు భూ చట్టాల, న్యాయ నిపుణులను సంప్రదించి ఈ భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, భూభారతి చట్టం అమలు ద్వారా ప్రజల భూ సమస్యలకు పరిష్కారం లభించడమే కాకుండా, భవిష్యత్తులో ఎటువంటి భూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయన్నారు. కుంటాల మండలాన్ని భూభారతి చట్టం అమలుకు పైలట్ మండలంగా ఎంపిక చేయడంతో మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి ప్రజల భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామన్నారు. ఇప్పటికే పేరు చిరునామా తప్పుగా నమోదించబడినట్లు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. భూభారతి చట్టంలో అప్పిలియేట్ వ్యవస్థ దృఢంగా ఉందని తెలిపారు.కుంటాల మండలంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా స్వీకరించిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించిన దరఖాస్తుదారులకు మంత్రులు అధికారుల చేతుల మీదుగా సంబంధిత పత్రాలను అందజేశారు.కడెం మండలంలోని పునరావాసిత గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ గ్రామ ప్రజలకు పంపిణీ చేసిన భూములకు సంబంధించి యాజమాన్య హక్కు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, ముధోల్, ఖానాపూర్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, భైంసా, నిర్మల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆనంద్ రావు పటేల్, భీమ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లోక సభ సభ్యుడు గడ్డం వంశీకృష్ణకు అవమానం

దళిత పార్లమెంటు సభ్యుడు అయినందున వివక్షత

మంత్రి శ్రీధర్ బాబు ది మనువాద భావజాలం

సరస్వతి పుష్కరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎంపీని ఆహ్వానించక పోవడం

మాల సంఘాల జేఏసీ చైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య

మంత్రివర్గం నుంచి శ్రీధర్ బాబును బర్తరఫ్ చేయాలి మాల సంఘాల డిమాండ్



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్, మే 16 :** లోకసభ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ను అవమానించారని, దళిత పార్లమెంటు సభ్యుడు అయినందునే వివక్షత తో సరస్వతి పుష్కరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించలేదని మాల సంఘాల జేఏసీ చైర్మన్ జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మనువాద బావాజాలమని, ఉద్దేశ్య పూర్వకంగానే శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం లో ప్రారంభమైన సరస్వతీ పుష్కరాల సందర్భంగా స్థానిక ఎంపీ నీ పిలవకుండా అవమానించారని, దీనివెనుక మంత్రి శ్రీధర్ బాబు హస్తం ఉందని అన్నారు.దళితు లంటే చిన్నచూపు ఆయన వద్దకు వచ్చే ప్రజలతో సాష్టాంగ నమస్కారము పెట్టించుకు నే మనస్తత్వం ఆయనదని చెన్నయ్య ఆరోపించారు. దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా , మంత్రి శ్రీధర్ బాబు కనుసన్నల్లోనే ఇదంత జరిగిందని, ఒకవైపు రాహూల్ గాంధీ భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని రాజ్యాంగం ప్రకారం దేశ ప్రజలు అంతా సమానని ఒకవైపు చెపుతుంటే, రాష్ట్రంలో మంత్రి శ్రీధర్ బాబు మాత్రం దళితులు వేరు మేము వేరు అనే రీతిలో ప్రవర్తిస్తున్నారని, స్థానిక ఎంపీని అవమానించిన మంత్రి శ్రీధర్ బాబు ను వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాదారం వినయ్ కుమార్, పంజాగుట్ట అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పుణ్య భాణు ప్రకాష్, నాయకులు వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడుని పరామర్శించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

చంద్రశేఖర్ ఆరోగ్య నిలకడగా ఉంది



**సికింద్రాబాద్, మే 17 తెలంగాణ సేన :** టీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు గరికపోగుల చంద్రశేఖర్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే ఆయన్ను సికింద్రాబాద్‌లోని రైల్వే హాస్పిటల్‌కి తరలించారు. వైద్యులు తక్షణ చికిత్స అందించి ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.ఈ విషయాన్ని తెలిసిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ హాస్పిటల్‌కి వెళ్లి చంద్రశేఖర్‌ను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# నేడు ట్యాంక్ బండ్‌లో తిరంగా ర్యాలీ

దేశ భద్రతా బలగాలకు సెల్యూట్

బిజెపి సీనియర్ నాయకుడు మేకల సారంగపాణి



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ మే 16 :** "సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ" ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో దేశ భద్రతా బలగాలకు సంఘీభావంగా "తిరంగా ర్యాలీ" శనివారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌లో నిర్వహించనున్నారు. ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం నుండి వివేకానంద విగ్రహం వరకు కొనసాగనుంది.దేశప్రేమకు ప్రతీకగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కి, త్రివిధ దళాలకు సెల్యూట్ చేయనున్నారు. యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు నివాళులు అర్పిస్తారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పి, ప్రపంచ దేశాల మన్ననలు పొందిన భారత సైనికుల సాహసానికి ఈ ర్యాలీ అంకితం చేయనున్నారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు జి. భరత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బీజేవైఎం అధ్యక్షుడు శివాజీ, శ్రవణ్ కుమార్ ప్రజలను ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. పాలు ప్రాంతాల్లో వార్ ప్రచారం నిర్వహించి, వాకర్స్, యువత, క్రీడాకారులకు ఈ కరపత్రాలు అందజేశారు. ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు, యువత, మహిళలు, కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు, కాలనీ అసోసియేషన్లు, కళాకారులు, దేశభక్తులు పాల్గొని "దేశ రక్షణలో మేము సైతం సిద్ధం" అనే నినాదంతో ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ గిరి, అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, బోండా ఉపేందర్ తదితర స్థానిక బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# భోలక్ పూర్ లో ఉచిత వైద్య శిబిరం



**బన్సీలాల్ పేట్, మే 16 తెలంగాణ సేన :** జనహిత సేవా ట్రస్ట్, భారత్ వికాస్ పరిషత్, కిమ్స్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో భోలక్ పూర్ లోని ఎవర్ గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ లు 175 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్ ఒంటినొప్పులు ఉన్నవారికి ఎక్సర్ సైజ్ లను చూపించారు.ఈ శిబిరంలో జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నరసింహామూర్తి, నర్సింగ్ రావు, భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నాగ శేఖర్ గుప్తా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, సతీష్ కుమార్, బాలభారతి, సుజాత శివరామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, రాంబాబు, జనార్ధన్, సదానంద్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**గంగారం తెలంగాణ సేన :** మండలంలోని జంగాలపల్లి లో బానోత్ రవీందర్ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్ నాయక్,ప్రధాన కార్యదర్శి భూక్య బాలు, బొజ్జ,హరిలాల్,బాలు, మాలోత్ దీప్ల,రాందాస్,రాములు ,గ్రామ యూత్, దేవేందర్,ఇదిరమ్మ కమిటీ సభ్యులు,గడ్డం రవి,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించకపోతే చర్యలు తప్పవు

కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 16 :** కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని ,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హనుమంతరావు హెచ్చరించారు.శుక్రవారం కలెక్టర్ ధాన్యం కొనుగోలు ను స్వయంగా పరిశీలించేందుకు, ఆత్మకూరు మండలం లింగరాజు పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేపట్టేందుకు లారీలు ఏర్పాటు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాల తో రైతు అతలాకుతలం అవుతుంటే కొనుగోలు చేసిన ధాన్యం తరలించకపోవడం సహించరానిది అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట పౌర సరఫరాల అధికారిని రోజా రాణి పిఎసిఎస్ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సకలైశ్వర్య ప్రధాయిని పద్మావతి అమ్మవారి కుంకుమార్చన సేవ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 16 :** సకలైశ్వర్య ప్రధాయి ని పద్మావతి అమ్మవారి విశేష కుంకుమార్చన సేవ ,ఘనంగా నిర్వహిం చారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని స్వర్ణగిరి దివ్య క్షేత్రం సకలైశ్వర్య ప్రధాయిని అయిన పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శత నామాలతో, విశేష కుంకుమార్చన సేవ ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన వేంకటేశ్వర స్వామిని, మాడ వీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ, భక్తుల గోవింద నామ స్మరణల తో, మేల తాల మృదంగ వాయిద్య, మంగళ ధ్వనులతో ,భక్తజన సమూహం మధ్య గీతా ఆలాపనులతో, స్వామివారి తిరువీధి ఉత్సవ సేవ,కనుల పండుగగా భక్తజనుల గోవింద నామ స్మరణల మధ్యన సాగింది.

# మే 20న జరగవలసిన సమ్మె జూలై 9కి వాయిదా వేయడం జరిగింది



**నిర్మల్ /మే 16/తెలంగాణ సేన న్యూస్ :** భారత దేశంలో నెలకొని ఉన్న పరిస్థితుల రీత్యా సమ్మెను వాయిదా వేయడం జరిగిందని తెలియజేస్తూ శుక్రవారం రోజు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్మల్ లో సమా వేశంలో రాష్ట్ర నాయకులు రాజన్న అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస వేతనాలు నెల 26,000 ఇవ్వాలని కట్టు బానిసలుగా తయారు చేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్స్ లు రద్దు చేయాలని, కనీస పెన్షన్ 9000 రూపాయలు అమలు చేయాలని, రైతు రుణాలు మాఫీ చేసి కనీస పంటల మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని,మే 20వ తారీఖున స్థానికంగా ఉన్న కార్మికుల తో ర్యాలీలు, సభలు నిర్వహించాలని ఆల్ ఇండియా జాతీయ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి కె రాజన్న. జిల్లా అధ్యక్షులు ఎం బక్కన్న. జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మణ్.రాజన్న. గంగాధర్. పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎన్ సీ సంతోష్



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గజ్వేల్ ప్రముఖ వ్యాపారవేత్త చిరంజీవి దంపతుల కుమార్తె అల్లుడు వివాహం శుక్రవారం వైభవంగా నిర్వహించారు ఈ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, వారితో పాటు తాజా మాజీ కౌన్సిలర్ రహీం, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్,నాయకులు కొమరవెల్లి శంకరయ్య,ప్రవీణ్,రమణ, చందా నాగభూషణం,సందీప్,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ ఏక మొత్తంలో మూడు నెలల ది ఒకేసారి అందిస్తాం

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**
**అందించేందుకు దానికి తగిన ఏర్పాట్లు చేయాలి**
**పక్షం రోజుల్లో లక్ష టన్నుల కు పైగా ధాన్యం కొనుగోలు చేస్తాం బీకలెక్టర్**
**ప్రజా పాలన మీ సేవ ద్వారా ఇచ్చినటు వంటి రేషన్ కార్డుల విచారణ త్వరితగతిన పూర్తి చేయాలి**
**మంత్రి ఉత్తమ్ ,చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, పౌరసరఫరాల కమిషనర్ దేవేంద్ర చౌహన్, ధాన్యం కొనుగోళ్ళ పై జిల్లా కలెక్టర్ ల తో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 16 :** రేషన్ ఏక మొత్తంలో ఒకేసారి మూడు నెలలది అందించేందుకు, యోచిస్తున్నట్లు అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. పక్షం రోజుల లో సుమారు లక్ష టన్నుల కు పైగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ,కలెక్టర్ హనుమంతరావు వివరించారు.శుక్రవారం యాసంగి 2024- 25 వరి ధాన్యం కొనుగోళ్ల తీరుపై ,రాష్ట్ర మంత్రుల బృందం జిల్లా కలెక్టర్ ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్, అధ్యక్షతన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కార్మిక రోడ్డు రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ లు రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు తీరుపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. జిల్లాకు సంబంధించి 2.37 లక్షల మెట్రిక్ టన్నుల కొను గోళ్లు విజయవంతంగా పూర్తి చేయ గలిగామని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ సీజన్ కు సంబంధించి ఇప్పటికే 452 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల లో జమ చేయడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాల దృష్ట్యా , ఇంకా ఎక్కువ ధాన్యం కుప్పలు ఉన్న కేంద్రాలను గుర్తించి, ఆయా కేంద్రాలకు ప్రత్యేక అధికారులను నియమించి కొను గోళ్లను త్వరితగతిన చేపడుతున్నామన్నారు .రోజువారీగా కొనుగోలుకు సంబంధించి వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో జిల్లా యంత్రాంగం పర్యటించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని. అంతేకాకుండా అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకొని రైతన్నలు నష్టపోకుండా తగిన చర్యలను తీసుకుంటు న్నామన్నారు.గత సంవత్సరంతో పోల్చితే ఇప్పటివరకు కొనుగోలు ఎక్కువగానే జరిగాయన్నారు.రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ...ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమై ఎప్పటికప్పుడు ధాన్యం సేకరణ జరుగుతున్న తీరును పర్యవేక్షిస్తున్నామని, క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వచ్చినా కలెక్టర్ లు ప్రత్యేక చొరవ చూపించి కొనుగోళ్ల ను వేగవంతం చేయాలన్నారు.అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతాంగం తమ ధాన్యం కుప్పలను కవర్లతో కప్పి ఉంచేలా చూడాలని, తగినన్ని రవాణా వాహనాలు ఏర్పాటు చేసి వెనువెంటనే కేటాయించిన మిల్లులకు ధాన్యం రవాణా చేయాలని ఆదేశించారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సన్న బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, . ప్రజాపాలన, మీ సేవ ద్వారా ఇచ్చినటువంటి రేషన్ కార్డుల ఎంక్వయిరీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, రోజారాణి , పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరికృష్ణ , డి ఆర్ డి ఓ నాగిరెడ్డి , డి సి ఓ మురళి , డి ఏ ఓ గోపాల్ , జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో లైఫ్ క్యూర్ హాస్పిటల్ ప్రారంభం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో అయ్యప్ప దేవాలయం ఎదురుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ క్యూర్ హాస్పిటల్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ లైఫ్ క్యూర్ హాస్పిటల్ శివకుమార్, హాస్పిటల్ డాక్టర్స్ కు అభినందనలు తెలిపారు, లైఫ్ క్యూర్ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.



# గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బరిలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్

**గంగారం తెలంగాణ సేన :** కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో గంగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ముడిగ విజయ్ కుమార్ కు అవకాశం కల్పించాలని కోరుతూ నేడు మండల కేంద్రం లో నిర్వహించిన పార్టీ సంస్థాగత కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు అయిన రవళి రెడ్డి లకు ముడిగ విజయ్ కుమార్ నామినేషన్ పత్రాన్ని అందజేశారు ముడిగ విజయ్ కుమార్ 2009 సీతక్క కోసం బావురుగొండ గ్రామంలో ముఖ్య కార్యకర్తగా పార్టీ కోసం పని చేశాను 2012 లో సీతక్క కుమారుడు, సీతక్క మేనల్లుడుతో పరిచయం ఏర్పడి 2014 లో నియోజకవర్గ ఎలక్షన్ల లో సుర్కుగా సీతక్క కోసం కృషి చేయడం జరిగింది,2014నుండి 2019 వరకు పార్టీ కోసం కృషి చేస్తున్న క్రమంలో 2019 లో పార్టీ అధిష్టానం గంగారం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించారు ప్రస్తుతం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతూ సీతక్క బాటలో పేద ప్రజల కోసం నిత్యం ప్రజల







మనసులో కదిలే విధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నా బాధ్యతగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మారిన రాజకీయ పరిణామాలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ కి అనుబంధగానే ఉంటూ పార్టీ లో క్రియాశీలంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు పార్టీ కి విదేయుడిగా ఉంటూ ప్రస్తుతం గంగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో భాగంగా తన నామినేషన్ ను పార్టీ పరిగణనలోకి తీసుకుని, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అవకాశం ఇస్తే ఎల్లపుడూ పార్టీ కి కట్టుబడి ఉంటు సీతక్క బాటలో పేద ప్రజల కోసం నిత్యం ప్రజల మనిషిగా కృషి చేస్తానని శిరస్సు వంచి పార్టీ పెద్దలను వేడుకుంటున్నాను.ఏది ఏమైనా నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పేద ప్రజల కోసం కృషి చేస్తున్న ప్రజల నాయకుడు అయినా ముడిగ విజయ్ కుమార్ కు అధిష్టానం అవకాశం కల్పిస్తుందా లేదా అనేది వేచి చూడాల్సిందే?

# కొత్తగూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతివాటం సీఎం రిలీఫ్ ఫండ్ నొక్కేసిన వైనం



**కొత్తగూడ తెలంగాణ సేన :** కొత్తగూడ మండలం ఏదల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మినేని సోమయ్య కు సిఎంఆర్ఎఫ్ లో దరఖాస్తు చేసుకోగా 45000 మంజూరు చేశారు.... కానీ ఆ విషయం అతనికి తెలియదు ఇది గమనించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు వచ్చిన చెక్కును కోనాపురం గ్రామానికి చెందిన బత్తుల సోమయ్య ఎకౌంట్లో వేసి 5000 అతనికి ఇచ్చి 40,000 కాజేశారని బాధితుడు వాపోయాడు. విషయం పై బాధితుడు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

# యాసంగి ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూడాలి





**నిర్మల్ ప్రతినిధి /మే 16/తెలంగాణ సేన న్యూస్ :** జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్ నుండి శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇప్పటివరకు జిల్లాల వారీగా కొనుగోలు చేసిన ధాన్యం, అంచనాల వివరాలను కలెక్టర్లతో సమీక్షించారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సమర్థవంతంగా కొనుగోలు చేసి, వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా అధికంగా తూకం వేయకూడదని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన వరి ధాన్యం వివరాలు, ఇంకను కొనుగోలు చేయాల్సిన అంచనాలు వెల్లడించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని, ట్యాబ్‌ల ద్వారా రోజువారీగా కొనుగోలు వివరాలు నమోదు చేయాలని సూచించారు. రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని, తేమ పేరుతో రైతులనుండి అధికంగా ధాన్యం సేకరిస్తే సంబంధిత కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 60 శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని ప్రతి ధాన్యపు గింజను కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో, ఇంచార్జ్ డి ఎస్ ఓ కోమల్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్టసి డే శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ




**నర్సంపేట తెలంగాణ సేన :** ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో బస్టాండ్ యందు ప్రయాణికులకు గులాబీ పుష్పాలు అందించి బస్సులో రెగ్యులర్ గా ప్రయాణం చేసే నర్సంపేట కి చెందిన చల్ల సోమనర్సయ్య, కమలాపురం కి చెందిన ముత్తినేని శ్రీలత గార్లను శాలువాలతో సన్మానం చేసి మర్యాద పూర్వక రోజు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం డిపో ఉద్యోగులకు గేట్ మీటింగ్ ద్వార ప్రయాణికులను చిరునవ్వు తో పలకరించి మర్యాద పూర్వకంగా ఉండాలని తెలియజేసారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన కండక్టర్ యాదగిరి గారిని శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.



**జోగులాంబ గద్వాల తెలంగాణ సేన న్యూస్, మే 16 :** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ శుక్రవారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన%% ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూమి మనిషి జీవితంలో ఒక ఎమోషనల్ అటాచ్మెంట్: మంత్రి సీతక్క



**నిర్మల్ /మే 16/తెలంగాణ సేన న్యూస్ :** "భూమి అనేది మనిషి జీవితంలో ఒక ఎమోషనల్ అటాచ్మెంట్. ఇది కేవలం ఆస్తి మాత్రమే కాదు, తరతరాలుగా మన సంస్కృతి, జీవన విధానాలతో ముడిపడి ఉంది" అని మంత్రి సీతక్క అన్నారు. కుంటాల మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూభారతి చట్టం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "భూమికి సంబంధించిన సమస్యలు తరచుగా కుటుంబాలలో చిచ్చు రేపుతున్నాయి. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ భూమిని తమ ఆస్తిగా భావిస్తారు. అందుకే భూమికి సంబంధించిన వివాదాలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చింది" అని తెలిపారు."ఈ చట్టం ద్వారా భూమికి సంబంధించిన అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ముఖ్యంగా, పేద రైతుల భూములను కాపాడటం, వారికి న్యాయం చేకూర్చడం ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం" అని ఆమె వివరించారు.అంతేకాకుండా, "భూమికి సంబంధించిన రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా పారదర్శకతను పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీని ద్వారా భూమికి సంబంధించిన మోసాలను అరికట్టవచ్చు" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# మామడ మండల బీజేపీ ఉపాధ్యక్షుడిగా సుంచు శ్రీనివాస్ నియామకం



**మామడ, మే 16(తెలంగాణ సేన న్యూస్) :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మామడ మండల శాఖలో నూతన నియామకం జరిగింది. బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, సుంచు శ్రీనివాస్‌ను మామడ మండల బీజేపీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, మండల అధ్యక్షుడు రంజిత్ కుమార్ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా రితేష్ రాథోడ్ మాట్లాడుతూ, "సుంచు శ్రీనివాస్ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే కార్యకర్త. ఆయన నియామకం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుంది. మామడ మండలంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారు" అని అన్నారు.సుంచు శ్రీనివాస్ మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ నాయకులకు ధన్యవాదాలు. పార్టీ అభివృద్ధి కోసం నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. మామడ మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను" అని అన్నారు.

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కు వేత్తనాలు ఇవ్వండి

**కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆబోతుల కిరణ్ కుమార్**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 16 :** అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కు వేతనాలు ఇవ్వాలని, కలెక్టర్ హనుమంతరావుకు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కలెక్టర్ దృష్టికి తీసుకు పోవడంతో, అందుకు సానుకూలంగా స్పందించి సోమవారం లోపు జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటాము అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పట్టణ పురపాలక సంఘంలో ఎన్ ఎం ఆర్ లు గా పారిశుద్ధ్య , నీటి సరఫరా కార్మికులు, డాటా ఎంట్రీ ఆపరేటర్ లకు మార్చ్ నెల నుంచి ఇప్పటివరకు వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.మున్సిపల్ కార్మికులు వివిధ విభాగాల ఔట్సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ కొత్తగూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతివాటం..

**సీఎం రిలీఫ్ ఫండ్ నొక్కేసిన వైనం**



**కొత్తగూడ తెలంగాణ సేన :** కొత్తగూడ మండలం ఏదల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మినేని సోమయ్య కు సిఎంఆర్ఎఫ్ లో దరఖాస్తు చేసుకోగా 45000 మంజూరు చేశారు.... కానీ ఆవిషయం అతనికి తెలియదు.... ఇదిగమనించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు వచ్చిన చెక్కును కోనాపురం గ్రామానికి చెందిన బత్తుల సోమయ్య ఎకౌంట్లో వేసి 5000 అతనికి ఇచ్చి 40,000 కాజేశారని బాధితుడు వాపోయాడు.... విషయం పై బాధితుడు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం సాధిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ. మనుబోతుల సప్న- లింగన్న వాళ్ల తాత బత్తుల సోమయ్య కోనాపురం గ్రామానికి చెందిన బొల్లం ఐలయ్య -ప్రశాంత్ రెడ్డిబి బత్తుల సోమయ్య అకౌంట్లో చెక్కు వేసి డబ్బులు డ్రా చేశారు.

# కల్లు తాగిన కోతి నిప్పులు తొక్కినట్లుగా కేటీఆర్

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 16 :** కల్లు తాగిన కోతి నిప్పులు తొక్కితే ఎలా ఉంటుందో, కేటీఆర్ మాటలు ఉన్నాయి అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ,కోడి గుడ్డు పైన ఈకలు పీకి నట్లుగా, బి ఆర్ ఎస్ రాజకీయం చేస్తుంది అని మండిపడ్డారు. సైకో రాము కేటీఆర్ కల్లు తాగిన కోతి లాగా మాట్లాడుతుండు అని ,రామప్ప గుడి దగ్గర అత్యుత్సాహంతో ఎవరో ప్రపంచ సుందరీమణుల పోటీలో పాల్గొనే యువతి కాళ్లు కడిగి ఉండవచ్చు, దానికి తెలంగాణ మహిళల ఆత్మ గౌరవం ఏమైంది అంటూ, సోనియాగాంధీకి ట్విట్ చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 సంవత్సరాలు కేటీఆర్ ఇంటి ఆడబిడ్డ గురించి తప్ప, ఏ ఇంటి బిడ్డ గురించి మాట్లాడలేదు, అలాంటిది ఇప్పుడు మహిళల ఆత్మగౌరవం గుర్తు వచ్చిందా అని హాస్యస్పదం అన్నారు.కలెక్టర్ ల కాళ్లు కడిగించు కున్న దౌర్భాగ్య పరిస్థితి మీది , జనాలను తప్పుదోవ పట్టించాలని, కేటీఆర్ రోజు ఏదో ఒకటి కల్పించుకొని తప్పుడు ప్రచారం చేయటం అలవాటు అయిందని ధ్వజమెత్తారు.అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చేస్తుంటే ,కేటీఆర్ ఏదో ఒక రకంగా ,ఇబ్బందులు కల్పించే ప్రయత్నాలు చేస్తుంటాడని ఆరోపించారు. గతంలో దండు కున్న వందల కోట్ల రూపాయలతో కొన్ని యూట్యూబ్ ఛానల్స్ తో కేటీఆర్ తన పార్టీ అనుకూల ప్రచారం చేసుకుంటూ, మార్ఫింగ్ వీడియోలతో తప్పుడు ప్రచారం చేసుకుంటున్నాడని అన్నారు. కొండా సురేఖ ఏ సందర్భంలో మాట్లాడిందో ఆమె సమాధానం చెబుతుంది అని తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్‌తో 3 రోజుల్లో పాక్ ఎంత నష్టపోయిందో తెలుసా



భారతదేశం చేసిన దాడులు పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలకు మాత్రమే కాకుండా ఇతర వాటికి కూడా నష్టం కలిగించాయిబీ ఇందులో ముజఫరాబాద్‌లోని మదర్సా మరియు మసీదు ఉన్నాయి. దెబ్బతిన్న పౌర ఆస్తులకు మరమ్మతులు మరియు పరిహారం కోసం పాకిస్తాన్ ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీని కారణంగా పాకిస్తాన్.. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత భారతదేశం –పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న సైనిక వివాదం ముగిసింది. శనివారం సాయంత్రం 5 గంటల నుండి రెండు దేశాల మధ్య కాల్పులు లేదా డ్రోన్ దాడి జరగలేదు. రెండు దేశాల సైన్యాలు కూడా ఇలాంటి వాదనలే చేశాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ ఎదుర్కొన్న నష్టాల గురించి మాట్లాడుకుంటే అవి చిన్నవి కావు. పేద పాకిస్తాన్ షేర్ మార్కెట్‌లోనే రూ. 80 వేల కోట్లకు పైగా నష్టపోయింది. ఇతర నష్టం గురించి ఇంకా ఎటువంటి సమాచారం వెల్లడి కాలేదు. పాకిస్తాన్ కు చెందిన ఎన్ని విమానాలు, డ్రోన్లు ధ్వంసం అయ్యాయి? అలాగే పాకిస్తాన్ మౌలిక సదుపాయాలకు ఎంత నష్టం వాటిల్లింది? వైమానిక దళం, విమానాశ్రయాలను మూసివేసిన తర్వాత పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ఎంత నష్టపోయింది? ఒక అంచనా ప్రకారం, పాకిస్తాన్ వీటన్నిటిలో అనేక బిలియన్ డాలర్ల నష్టం జరిగి ఉండవచ్చు. కానీ ఇది ఇంకా నిర్ధారించబడలేదు. కానీ స్టాక్ మార్కెట్ నష్టాల గణాంకాల నుండి మనం అంచనా వేస్తే, పాకిస్తాన్‌కు పెద్దగా నష్టం జరగలేదు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో తెలుసుకుందాం.

**పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ కుప్పకూలింది:**

ముందుగా పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ గురించి మాట్లాడుకుంటే, ఆపరేషన్ సిందూర్ తర్వాత, కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ మూడు రోజులు తెరిచి ఉంది. అలాగే ఈ మూడు రోజులలో %ఖాజు% రెండు రోజులు భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. చివరి ట్రేడింగ్ రోజు అయిన మే 9న బెయిలౌట్ ప్యాకేజీ పొందే అవకాశం ఉన్నందున స్టాక్ మార్కెట్లో స్వల్ప పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత కూడా ఈ మూడు రోజుల్లో మొత్తం మార్కెట్ దాదాపు 6,400 పాయింట్లు పడిపోయింది. ఇక గణాంకాలను పరిశీలిస్తే, మే 6న పాకిస్తాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ 113,568.51 పాయింట్ల వద్ద ముగిసింది. అదే రోజు అర్ధరాత్రి భారతదేశం వైపు నుండి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. మరుసటి రోజు మే 7న కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ 3,559.48 పాయింట్లు తగ్గి 110,009.03 పాయింట్ల వద్ద ముగిసింది. ఆ తర్వాత మే 8న రెండు దేశాల మధ్య ఘర్షణ పెరిగి కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌పై ఒత్తిడి పెరిగింది. దీని కారణంగా మే 8న 6,482.21 పాయింట్లు పతనం అయింది. మే 8న పతనం చాలా తీవ్రంగా ఉండటంతో మార్కెట్లో ట్రేడింగ్‌ను కొంతకాలం నిలిపివేయాల్సి వచ్చింది. అటువంటి పరిస్థితిలో కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ రెండు రోజుల్లో 10,041.69 పాయింట్ల నష్టాన్ని చవిచూసింది. మే 9న పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ పెరుగుదలను చూసి 3,647.82 పాయింట్ల లాభంతో 107,174.64 పాయింట్ల వద్ద ముగిసింది. పాకిస్తాన్ మార్కెట్ మూడు రోజుల్లో మొత్తం 6,393.87 పాయింట్ల నష్టాన్ని చవిచూసింది.

**80 వేల కోట్లకు పైగా నష్టం:**

పాకిస్తాన్ స్టాక్ మార్కెట్లో జరిగిన ఈ భారీ నష్టం కారణంగా అక్కడి పెట్టుబడిదారులు కూడా భారీ నష్టాలను చవిచూశారు. ఈ నష్టం రూ.80 వేల కోట్లకు పైగా ఉంటుందని చెబుతున్నారు. కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ వాల్యుయేషన్ ప్రకారం ఇది చాలా ఎక్కువ. మే 6న ముగిసినప్పుడు దాని విలువ 50.67 బిలియన్లు. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైంది. మే 9న స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వా 100 విలువ 47.82 బిలియన్లకు పడిపోయింది. దీని అర్థం పెట్టుబడిదారులు మూడు రోజుల్లో 2.85 బిలియన్లను కోల్పోయారు. పాకిస్తానీ రూపాయలలో లెక్కిస్తే అది 80 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది.


**ప్యాకేజీ కంటే నష్టం ఎక్కువ**

ప్రత్యేకత ఏమిటంటే ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ స్టాక్ మార్కెట్‌కు కలిగించిన నష్టం అంత పెద్దది. పాకిస్తాన్ నుండి పొందాల్సిన డబ్బు మొత్తానికి కూడా ఆమోదం లభించలేదు. పాకిస్తాన్‌కు 2.1 బిలియన్ డాలర్లను బెయిలౌట్ ప్యాకేజీగా ఇస్తున్నట్లు ప్రకటించింది. దీనిలో ఒక బిలియన్ డాలర్లు వెంటనే ఇవ్వబడతాయి. అదే సమయంలో, పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ విలువ 2.85 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. ఇది పెకెల్ కంటే అనేక మిలియన్ డాలర్లు ఎక్కువ. అటువంటి పరిస్థితిలో కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్, అమెరికా ని వేడుకుంటున్న ప్యాకేజీ కంటే ఎక్కువ నష్టాన్ని కలిగించిందని మీరు ఊహించవచ్చు.

**పాకిస్తాన్ ఇక్కడ కూడా నష్టాలను చవిచూసింది?**

భారతదేశం చేసిన దాడులు పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలకు మాత్రమే కాకుండా ఇతర వాటికి కూడా నష్టం కలిగించాయిబీ ఇందులో ముజఫరాబాద్‌లోని మదర్సా మరియు మసీదు ఉన్నాయి. దెబ్బతిన్న పౌర ఆస్తులకు మరమ్మతులు మరియు పరిహారం కోసం పాకిస్తాన్ ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీని కారణంగా పాకిస్తాన్ ఖజానా మరియు దాని ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి ఉంటుంది. పాకిస్తాన్ తన సైన్యాన్ని హై అలర్ట్‌లో ఉంచి, తన సొంత పరిమిత ప్రతీకార చర్యతో స్పందించింది. ఫైటర్ స్క్వాడ్రన్లు, వైమానిక రక్షణ విభాగాలను సమీకరించడం మరియు సరిహద్దుకు దళాలను రవాణా చేయడం వంటి ఖర్చులు భారీగా ఉంటాయి. అధిక ఉద్రిక్తత సమయంలో ఇంధనం, నిర్వహణ మరియు లాజిస్టిక్స్ ఖర్చులు కూడా ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని కలిగిస్తాయి. భారతదేశం యొక్క దౌత్య మరియు ఆర్థిక చర్యలు పాకిస్తాన్‌ను కొంతవరకు ఒంటరిని చేశాయి. భారత మార్కెట్‌కు ప్రాప్యత కోల్పోవడం (పరిమితం అయినప్పటికీ) గతంలో భారతదేశంలో కొనుగోలుదారులను కనుగొన్న సిమెంట్, పండ్లు మరియు వస్త్రాలు వంటి ఉత్పత్తుల పాకిస్తాన్ ఎగుమతిదారులను దెబ్బతీస్తోంది. అయితే, పాకిస్తాన్ అంతర్జాతీయ ప్రతిష్టకు ఇంకా ఎక్కువ నష్టం జరిగింది.

# వార్ దెబ్బకు మరింత కుదేలు ఆర్థిక సంక్షోభంలో పాకిస్తాన్ గట్టెక్కేదెలా



ముష్కేట దాడితో పాకిస్తాన్‌కు ఊపిరాడనంత పనైంది. ఇప్పుడు యుద్ధం ఆగింది. కానీ, కొన్నాళ్ల పాటు ఓవైపు భారత్ వాయుసేన భీకరంగా విరుచుకుపడింది. మరోవైపు బెలూచిస్తాన్.. బెంబేలెత్తించింది. దీంతో.. ఇప్పటికే ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్ పాతాళంలోకి కూరుకుపోతోంది. ఇప్పుడు మరో కొత్త సమస్య.. ఆ దేశాన్ని ఇబ్బంది పెడుతోంది. ఉగ్రవాద శిబిరాలే టార్గెట్‌గా భారత త్రివిధదళాలు జరుపుతున్న దాడులు.. పాకిస్తాన్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే అప్పుల దేశంగా మారిపోయిన పాకిస్తాన్‌ను.. ఇప్పుడు చమురు సంక్షోభం వెంటాడుతోంది. చమురు నిల్వలు దాదాపు అడుగంటిపోవడంతో.. ఏం చేయాలో పాలుపోవడం లేదట. దీంతో, రాజధాని ఇస్లామాబాద్‌లో పెట్రోల్ బంకులను క్లోజ్ చేసేసింది. రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వులు జారీ చేసింది. యుద్ధవాతావరణంతోనే పాకిస్తాన్‌లో ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలుస్తోంది. పాక్ క్యాపిటల్ ఇస్లామాబాద్‌లో పెట్రోల్ బంకులు మూసి వేయడానికి గల కారణాలు ఏంటనే విషయంపై స్పష్టమైన వివరాలు తెలియకపోయినా.. భారత్‌తో పెట్టుకున్నందుకే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. భారత వైమానిక దాడులతో ఇప్పటికే ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్‌కు.. ఇది మరో పెద్ద కష్టంగా కనిపిస్తోంది. ప్రధాన ఎయిర్‌బేస్‌లపై ఇండియన్ ఆర్మీ దాడులు చేయడంతో తప్పని పరిస్థితుల్లోనే.. పాక్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. అయితే, ఇది ఇస్లామాబాద్‌కే పరిమితమైతే ఓకే.. ఒక వేళ దేశ వ్యాప్తంగా ఇదే నిర్ణయం అమలు చేస్తే ఎలాగన్న భయం పాకిస్తానీలను వెంటాడుతోంది. భారత సైన్యం జరిపిన దాడులతో.. పాక్ స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు సాయం చేయాలని కోరుతూ.. పలు దేశాలను పాకిస్తాన్ ఆర్థిక సాయం కోరుతోంది. భారత్ ఆకస్మిక దాడులతో భారీ నష్టాలు వచ్చాయని, ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పతనమైందని ఏకరువు పెడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో.. పాకిస్తాన్ వాణిజ్య కేంద్రంగా ఉన్న కరాచీ పోర్టుపై భారత నావికా దళం భీకర దాడి చేసింది. అరబ్ దేశాల నుంచి చమురును దిగుమతి చేసుకునేందుకు పాకిస్తాన్‌కు ఆ పోర్టే కీలక ఆధారం. అయితే, ఆ పోర్టుపైనే ఇండియన్ ఆర్మీ దాడి చేయడంతో పాక్‌లో చమురు సంక్షోభం తలెత్తినట్లుగా తెలుస్తోంది. ఆర్థికంగా దివాళా తీసిన పాక్‌కు.. ఇప్పుడు ఐఎంఎఫ్ తీసుకున్న నిర్ణయం పెద్ద ఉపశమనమనే ఇచ్చిందని చెప్పాలి. భారత్-పాక్ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ100కోట్ల డాలర్ల రుణం తక్షణం ఆ దేశానికి ఇచ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి ఐఎంఎఫ్ ముందుకొచ్చింది. 100కోట్ల డాలర్లు అంటే మన కరెన్సీలో 8వేల 540కోట్లు. అదే పాకిస్తాన్ కరెన్సీలో 28వేల కోట్లు. ఇప్పటికే భారత్‌పై డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులకు దిగుతున్న పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్ నిధులు భారీగా కలిసొచ్చే అవకాశం ఉంది. అసలే ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉన్న పాక్‌కు ఫండ్ ఓకే రిలీఫ్ ఇవ్వనున్నాయి. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్.. ఐఎంఎఫ్ ఇచ్చే నిధుల్ని కూడా భారత్‌పై ఉగ్రవాదుల్ని ఉసిగొల్పేందుకు, అమాయకుల్ని చంపేందుకే వాడుతుందని.. దేశవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. టర్కీ, చైనా నుంచి డ్రోన్లు, ఇతర ఆయుధాలు కొనుగోలు చేసి.. తమపై దాడి చేసేందుకే ఈ నిధులను పాక్ వినియోగిస్తుందని భారత్.. ఐఎంఎఫ్ బోర్డ్ మీటింగ్‌లోనే ఎండగట్టింది. దీనిపై ఐఎంఎఫ్‌లో శుక్రవారం జరిగిన ఓటింగ్‌కు దూరంగా ఉండి నిరసన తెలిపింది భారత్. పాకిస్తాన్‌కు నిధులు ఇవ్వాలనే నిర్ణయాన్ని జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తప్పుబట్టారు. జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునేందుకు ఐఎంఎఫ్ నుంచి వచ్చే డబ్బును ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే ఆర్థికంగా అతలాకుతలమవుతున్న పాక్‌కు.. ఐఎంఎఫ్ ఇచ్చే ఈ నిధులు హెల్ప్ అవుతాయా? అవి సరైన మార్గంలోనే ఉపయోగించబడతాయా? దీనివల్ల ఇండియాకు నష్టం జరుగుతుందా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# మే 15 వరకు పౌర విమానాల రాకపోకలపై ఆంక్షలు.. 32 విమానాశ్రయాలు మూసివేత



ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, దేశవ్యాప్తంగా 24 విమానాశ్రయాలలో విమాన కార్యకలాపాలు శనివారం (మే 10) వరకు మూసివేస్తున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం (మే 8) ప్రకటించింది. కానీ పాకిస్తాన్ నుండి నిరంతర దాడులు జరిగిన తరువాత, కేంద్ర ప్రభుత్వం తేదీని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. మే 15 వరకు కేంద్ర ప్రభుత్వం మూసివేయాలని నిర్ణయించిన 24 విమానాశ్రయాలలో చండీగఢ్, శ్రీనగర్, అమృత్సర్, లూథియానా, భుంటార్, కిషన్‌గఢ్, పాటియాలా, సిమ్లా, జైసల్మేర్, పఠాన్‌కోట్, జమ్మూ, బికనీర్, లేహ్, పోర్‌బందర్ సహా అనేక ఇతర విమానాశ్రయాలు ఉన్నాయి. ఈ విమానాశ్రయాలన్నీ భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న నగరాల్లో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిలో, భద్రత దృష్ట్యా ఇవన్నీ మూసివేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భారతదేశం-పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న వివాదం దృష్ట్యా, అనేక విమానయాన సంస్థలు ప్రయాణీకులకు ప్రయాణ సలహాను జారీ చేశాయి. విమానాశ్రయ మూసివేతలు, పెరిగిన భద్రతా ప్రోటోకాల్‌ల గురించి ప్రయాణీకులు తమను తాము అప్‌డేట్ చేసుకోవాలని కోరుతూ కంపెనీలు సలహాలు జారీ చేశాయి ఎయిర్ ఇండియా శుక్రవారం (మే 9) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఒక పోస్ట్‌ను షేర్ చేసింది. "విమానయాన అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాల మూసివేత ప్రస్తుతానికి కొనసాగుతుంది. ఇంతలో, జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, చండీగఢ్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే అన్ని విమానాలు గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు రద్దు చేయబడ్డాయి" అని ఎయిర్‌లైన్ కంపెనీ పోస్ట్‌లో రాసింది. "ప్రస్తుత సమయంలో, ప్రయాణానికి చెల్లుబాటు అయ్యే టిక్కెట్లను కలిగి ఉన్న వినియోగదారులందరికీ ప్రయాణ మార్పు లేదా టికెట్ రద్దుపై పూర్తి వాపసు విషయంలో ఛార్జీ ఒకసారి తగ్గింపు ఇవ్వడం జరుగుతుంది" అని కంపెనీ పేర్కొంది. అదే సమయంలో, మే 15 వరకు 24 నగరాల్లో విమానాశ్రయాలు మూసివేయడంతో విమానాల రద్దుకు సంబంధించి విమానయాన సంస్థ ఇండిగో కూడా ఒక పోస్ట్‌ను షేర్ చేసింది.

# పాకిస్తాన్‌కు అంతర్జాతీయ రుణ సంస్థల నుంచి భారీగా అప్పు భారత్ అభ్యంతరం




అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద పాకిస్తాన్‌కు రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. 1 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో దాదాపు రూ.8540 కోట్లు,)అదే పాకిస్తాన్ కరెన్సీలో దాదాపు రూ.28 వేల కోట్ల రుణం అందించడానికి అంగీకరించింది. ఐఎంఎఫ్ పాకిస్తాన్‌కు రుణాలు అందించడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రుణ ప్రతిపాదనను ఓటింగ్‌కు ఉంచినప్పుడు భారతదేశం మాత్రమే ఆ ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఐఎంఎఫ్ నిర్ణయాన్ని వ్యతిరేకించడానికే భారతదేశం ఈ నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్ కింద ఇవ్వడంలనే 700 కోట్ల డాలర్లలో 100 కోట్ల డాలర్ల విడుదల, కొత్త అప్పు కింద మరో 130 కోట్ల డాలర్లు.. మొత్తం కలిపి 230 కోట్ల డాలర్ల రుణం ఇచ్చే ప్రతిపాదనను పరిశీలించేందుకు ఐఎంఎఫ్ శుక్రవారం బోర్డు మీటింగ్ నిర్వహించింది. కానీ, పాక్ అప్పు ఇచ్చే విషయంలో ఓటింగ్‌కు దూరంగా ఉండటం ద్వారా భారతదేశం తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేసింది. అధికారికంగా తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. గత35 ఏళ్లలో 28 సార్లు పాక్ అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాలు తీసుకుందని, గడిచిన ఐదేళ్లలో నాలుగు ఐఎంఎఫ్ ప్రోగ్రామ్‌లు పాక్‌లో అమలయ్యాయని గుర్తుచేసింది. కానీ, ఆ రుణాలు ఇచ్చే సమయంలో ఐఎంఎఫ్ పెట్టే షరతులకు కట్టుబడి ఉండలేదని, వాటిని అమలు చేయడంలో మాత్రం పాక్‌కు ఎప్పుడు కట్టుబడి లేదని, ఈ విషయాల్లో పాక్‌కు ఎక్కడా మంచి రికార్డు లేదని భారత్ ధ్వజమెత్తింది. గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించలేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది. ఆ నిధులను పాక్ సక్రమంగా వినియోగించి ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేదని చెప్పుకొచ్చింది భారత్.

# బంగారాన్ని ఇక బటానిల్లా కొనొచ్చు సీసం నుంచి బంగారం ఉత్పత్తి



శాస్త్రవేత్తలు సీసాన్ని బంగారంగా మార్చడంలో విజయం సాధించారు. లార్జ్ హాడ్రాన్ కొలైడర్‌లోని అధిక-శక్తి ఘర్షణల ద్వారా ఈ విజయం సాధ్యమైంది. ఈ ఆవిష్కరణ వల్ల భవిష్యత్తులో బంగారం ఉత్పత్తి పెరిగి, దాని ధర తగ్గే అవకాశం ఉంది. ఇది బంగారం ధరలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ప్రస్తుతం బంగారం ధర భారీగా ఉంది. ఆ ధర చూసి.. బంగారం కొనాలంటేనే భయపడిపోయే పరిస్థితి ఉంది. బంగారం ధర ఎప్పుడెప్పుడు తగ్గుతుందా అని చాలా మంది ఎందుకు చూస్తున్నారు. అలాంటి వారి కోసం ఒక అదిరిపోయే గుడ్ న్యూస్. కొన్ని రోజుల్లో బంగారాన్ని ఏకంగా బటానీల్లా కొనొచ్చు. సరదాగా షాపింగ్‌కు వెళ్లి కేజీల లెక్క గోల్డ్‌ను సొంతం చేసుకోవచ్చు. వింటుంటే ఆశ్చర్యంగా ఉంది కదా.. కానీ, ఈ విషయం తెలుసుకుంటే మీరు కూడా నిజమే అంటారు. లార్జ్ హాడ్రాన్ కొలైడర్ అని పిలువబడే యూరోపియన్ ఆర్గనైజేషన్ ఫర్ న్యూక్లియర్ రీసెర్చ్‌లోని భౌతిక శాస్త్రవేత్తలు, సీసాన్ని బంగారంగా విజయవంతంగా మార్చడంలో శాస్త్రీయ విజయం సాధించారు. సీస కేంద్రకాల అధిక-శక్తి ఘర్షణల సమయంలో పరిశోధకులు బంగారు కేంద్రకాల ఏర్పాటును గమనించారు. ఆధునిక భౌతిక శాస్త్రం ద్వారా యుగాల నాటి రసవాద ఆకాంక్షను గ్రహించారు. ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్వహించిన ఈ ప్రయోగాలు బిగ్ బ్యాంగ్ తర్వాత కొంతకాలం ఉన్న ప్రాథమిక శక్తులు, పరిస్థితులపై విలువైన ఇన్‌సైట్స్‌ను అందిస్తాయి. ఫిజికల్ రివ్యూ జర్నల్స్ లో ప్రచురితమైన ఒక నివేదికలో సహకారం లార్జ్ హాడ్రాన్ కొలైడర్ లో సీసం బంగారంగా మారడం గమనించారు. ఈ పద్ధతిలో మరింత బంగారం ఉత్పత్తి చేసి భారీగా మార్కెట్‌లోకి వదిలితే.. సప్లయ్ పెరిగి, డిమాండ్ తగ్గి.

# భారత వాయుసేన దాడులు పాకిస్థాన్‌లో చమురు సంక్షోభం రాజధానిలో పెట్రోల్ బంకులు క్లోజ్




భారత వైమానిక దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్‌కు మరో సంక్షోభం వచ్చిపడింది. భారత్ దాడితో కుదేలవుతున్న పాక్‌ను ఇప్పుడు చమురు కొరత వేధిస్తోంది. ఇస్లామాబాద్ రాజధాని టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వు జారీ చేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 48 గంటల పాటు ఇస్లామాబాద్‌లోని అన్ని పెట్రోల్ బంకులను మూసివేస్తున్నట్లుగా అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. అయితే, పెట్రోల్ బంకులు మూసి వేయడానికి గల కారణాలు ఏంటనే విషయంపై స్పష్టమైన వివరాలు మాత్రం తెలిసి రాలేదు. కాగా, పాక్‌లోని 4 ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.

# జియో అద్భుతమైన ప్లాన్.. 180% డేటా, అపరిమిత కాలింగ్ బెనిఫిట్స్ ఇవే




ఈ జియో ప్లాన్‌లో మీరు రోజుకు 100 ఉచితలను పొందవచ్చు. దీనిలో మీరు రోజుకు 2% డేటాను ఉపయోగించవచ్చు. ఈ ప్లాన్ లో మొత్తం 180% డేటా లభిస్తుంది. రీఛార్జ్ చేసిన తర్వాత మీకు ప్లాన్‌లో 20% అదనపు డేటా లభిస్తుంది.. తన కస్టమర్లను సంతోషపెట్టడానికి జియో 90 రోజుల చెల్లుబాటుతో ఒక ప్రణాళికను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్‌లో మీరు పొందుతున్న ప్రయోజనాలను చూసి మీరు కూడా రీఛార్జ్ చేసుకోవాలని భావిస్తారు. 90 రోజుల చెల్లుబాటుతో వచ్చే ఈ ప్లాన్ ధర రూ. 1000 కంటే తక్కువ. అంటే రూ. 899. ఈ ప్లాన్ మూడు నెలల పాటు ఉంటుంది. ఈ ప్లాన్ గురించి ప్రత్యేకత ఏమిటంటే ఇది అన్ని లోకల్, %రాణు% నెట్‌వర్క్‌లలో అపరిమిత కాలింగ్‌ను అందిస్తుంది. ఈ ప్లాన్ తీసుకున్న తర్వాత మీరు ఎంత ప్రయోజనం పొందుతారు? ఉచిత %రాణు%, ఉచిత డేటా ప్రయోజనాన్ని పొందవచ్చు.

# భారత్-పాక్ యుద్ధం కారణంగా మూడు రోజులు ఏటీఎంలు మూసి ఉంటాయా



భారత్- పాకిస్తాన్ యుద్ధం కొనసాగుతోంది. పాక్ కవ్వింపు చర్యలను భారత ఆర్మీ సమర్థవంతంగా తిప్పికొడుతోంది. అయితే ఈ వార్ నేపథ్యంలో సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ యుద్ధం కారణంగా మూడు రోజుల పాటు ఏటీఎంలు బంద్ ఉండనున్నాయని.. పొరుగు దేశాలైన భారతదేశం -పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ఇంటర్నెట్‌లో తప్పుడు సమాచారం వ్యాపిస్తోంది. దేశంలో 2–3 రోజులు మూసివేయబడతాయని వాట్సాప్‌లో ఒక సందేశం విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. పాకిస్తాన్‌తో జరుగుతున్న వార్ కారణంగా రాబోయే రెండు, మూడు రోజుల్లో ఏటీఎంలు మూసి ఉండనున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈరోజు ఎలాంటి ఆన్‌లైన్ లావాదేవీలు చేయవద్దు. మీ జాబితాలోని అన్ని కాంటాక్ట్‌లకు 'డాన్స్ ఆఫ్ ది హిల్లరీ' అనే వీడియోను ఓపెన్ చేయవద్దు అనే సందేశం వైరల్ అవుతోంది. ఈ జియో ప్లాన్‌లో మీరు రోజుకు 100 ఉచిత పొందవచ్చు. దీనిలో మీరు రోజుకు 2% డేటాను ఉపయోగించవచ్చు. ఈ ప్లాన్ లో మొత్తం 180% డేటా లభిస్తుంది. రీఛార్జ్ చేసిన తర్వాత మీకు ప్లాన్‌లో 20% అదనపు డేటా లభిస్తుంది. దీంతో మీరు మొత్తం 200% డేటాను ఉపయోగించుకోవచ్చు. వినోదం కోసం, ఈ ప్లాన్‌లో జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తుంది. దీనిలో మీరు అపరిమిత 5% డేటాను ఉపయోగించవచ్చు. మీ ఫోన్‌లో 5% కనెక్టివిటీ ప్రారంభించబడితే మీరు సెట్టింగ్‌లకు వెళ్లడం ద్వారా దీన్ని చేయవచ్చు. ఈ జియో ప్లాన్‌తో మీ స్టోరేజ్ టెన్షన్ కూడా ముగుస్తుంది. దీనిలో మీకు 50% జీబీ క్లౌడ్ స్టోరేజ్ ఉచితంగా లభిస్తుంది. ఇది మీ ఫోన్ నిల్వను పెంచుతుంది. మీరు జియో క్లౌడ్ స్టోరేజ్‌లో మరిన్ని ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు మొదలైన వాటిని సేవ్ చేయగలుగుతారు. మీ ప్రాంతంలో జియో నెట్‌వర్క్ సరిగ్గా పనిచేయకపోతే మీరు జియో కస్టమర్ కేర్‌కు కాల్ చేయడం ద్వారా దీన్ని ప్రయత్నించవచ్చు. ఇది కాకుండా మీరు మీ ఫోన్ సెట్టింగ్‌లకు వెళ్లడం ద్వారా నెట్‌వర్క్‌ను సెట్ చేయవచ్చు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

శనివారం 17 - 05 - 2025

# తెలంగాణ ప్రతిబింబం జానపద కళారూపం



తెలంగాణ జన జీవితంతో పెనవేసుకున్న జానపద కళారూపం పిట్టల దొర. సమాజంలో మంచిని చెప్తూ, చెడును వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ, సమాజాన్ని మేల్కొలిపే నిజమైన వైతాళికులు ఈ తుపాకీ రాముళ్లు. ఈ జానపద కళారూపాన్ని బుడిగెజంగాలు ప్రదర్శించేవారు. మొదటగా కూచిపూడి బాగవతులు ఈ జానపద వృత్తిని ఆశ్రయించి జీవనం కొనసాగించారు. నాటి తెలంగాణ సమాజంలో ప్రగల్భాలు పలికేవారు తరచూ తారసపడే రోజుల్లో ఇలాంటి కోతల రాయుళ్లను ఎండగట్టి, వారి నిజస్వరూపాన్ని బహిర్గతం చేసేవారు. ఇలాంటివాళ్లను చూసి నవ్వుకోవడం సమాజానికి పరిపాటి. కానీ, వారు చెప్పే విషయాలను విని కొందరైనా ఆలోచించే వ్యక్తులు లేకపోలేదు. చాలా జానపద కళారూపాల్లో హాస్యం పోషించబడుతుంది. కొంతైనా బూతు లేకపోతే కవిత్వాన్ని తిరస్కరించేవారు కూడా లేకపోలేదు. అలాంటిది జానపద కళారూపాల్లో హాస్యానికి ప్రత్యేకమైన స్థానం కల్పించారు జానపదులు. తోలుబొమ్మలాటలో, వీధి భాగవతాల్లో, జంగం కథల్లో, హరికథల్లో హాస్యాన్ని పోషించడానికి ప్రత్యేకమైన పత్రాలుండేవి. ఈ తుపాకీ రాముడి జానపద కళారూపంలో వేషధారణ కూడా ప్రత్యేకంగా ఉంటుంది. చారిత్రక నేపథ్యంగా చూసినా, సమాజ సంస్కృతి, సంప్రదాయబద్ధంగా చూసినా ఈ జానపద కళారూపం వాటిలో ప్రతిబింబిస్తుంది. తుపాకీ రాముని వేషం ధరించేవారు ఖాకీ రంగు ప్యాంటు, అదే రంగు పాత చొక్క, తల మీద ఇంగ్లీషువాళ్లు ధరించే టోపి, భుజం మీద కర్ర తుపాకీ, ఎడమ భుజానికి జోలె వేసుకొని, ఒక కాలు ప్యాంటు చివరను పైకి మడుస్తారు. కొంత మంది వేషంలో చిరిగిన మేజోళ్లు, పాత బూట్లు తొడుక్కొని, జేబులో బీడీలు పెట్టిన సిగరెట్ ప్యాకెట్టు పెట్టుకొని విచిత్రమైన వ్యక్తిలా సమాజానికి కనిపిస్తారు. దాదాపు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ తుపాకీ రాములు కనిపిస్తారు. పూర్వ కాలంలో 'వెంకట్రాముడు' అనే బుడిగె జంగం కళాకారుడు ఈ తుపాకీ రాముడి వేషం ధరించి సమాజంలో తనకంటూ గొప్ప స్థానాన్ని ఏర్పర్చుకున్నాడు. ఈ జానపద కళారూపంలో వేషం వేసే ప్రతి ఒక్కరిని 'తుపాకీ వెంకట్రాముడు' అని పిలవడం పరిపాటిగా మారింది. రాన్రాను విభిన్న పాటాంతరాల సమన్వయంతో 'వెంకట' అనే పదం జారిపోయి తుపాకీ రాముడిగా వ్యవహారమైంది. ఈ తుపాకీ రాముడు జానపద కళారూపం వైయుక్తిక కళారూపం. ఒక్కరే ఈ కళారూపాన్ని ప్రదర్శిస్తారు. తన దగ్గర ఉన్న కర్ర తుపాకీతో కాకులు మొదలైన పక్షులకు గురిపెట్టి 'ఢాం' అని నోటితో శబ్దం చేస్తూ అందరినీ నవ్విస్తుంటాడు. కాబట్టి, క్రమేణా అతన్ని 'పిట్టల దొర' అని పిలవటం మొదలైంది. తెలంగాణ సమాజంలో 'లత్కోర్ సాబ్' అనే పేరుతో కూడా ఈ జానపద కళారూపం ప్రసిద్ధి. ఈ తుపాకీ రాముడు తన ప్రసంగాన్ని యుద్ధ పరాక్రమంతో మొదలుపెట్టి, దేశాన్ని పాలించే రాజు వద్ద ఉన్న మంత్రులను పరిచయ వాక్యం చేస్తాడు. అందరికంటే తానే రాజుకు అత్యంత సన్నిహితుడినని, రాజు తన సలహా తీసుకోకుండా ఏ పని తలపెట్టడని, తను లేకుంటే రాజుకు ఏ పని చేతకాదని చెప్పుకొంటాడు. తాను గల్లా వసూలుకు బయల్దేరానని, ప్రజలందరికీ 'బంగ్లా'లు కట్టిస్తున్నానని, తన బంగ్లా (బంగళా) వద్ద ప్రజలకు విందు ఏర్పాటుచేశానని, ఆ విందు ఏర్పాట్లను వివరిస్తాడు. తన వద్ద ఉన్న బంగారాన్ని కుక్క ముడితే బావిలో పారేశానని, మీకు కావాలంటే మేలు రకానికి వడ్లను పంపిస్తానని, తన వద్ద ఉన్న వరి రకాలను చెప్తుంటాడు. తన అత్త పెండ్లి కోసం గల్లా వసూలు చేస్తున్నానని, దేశంలోని గొప్ప గొప్పవాళ్లు తన అత్తపెండ్లికి వస్తున్నారని, పెండ్లి ఏర్పాట్లు గొప్పగా చేస్తున్నానని చెప్తాడు. కాబట్టి ఊళ్లోవాళ్లంతా వెంటనే ఇంటికి మానెడు ధాన్యం కొలవాలని పురమాయిస్తాడు. హాస్యం పండించే విధంగా పైన పేర్కొన్న ఘట్టాలకు సంబంధించిన మాటలు వల్లిస్తూ, వాచికానికి అనుగుణమైన ఆంగికాన్ని అభినయిస్తాడు. ఈ వేషానికి సంబంధించిన ప్రసంగ పాఠానికి మించి, ప్రజల మెప్పు పొందటంలో విజయం సాధిస్తాడు. తుపాకీ రాముడు తన ప్రతాపాన్ని నవ్వు పుట్టించే విధంగా చాటుకుంటాడు. ప్రజలకు తాను కట్టించే బంగ్లాల గొప్పతనాన్ని ఈ విధంగా తెలియజేస్తాడు. 'ఇక్కడ ఊరి బైట ఇప్పుడు సర్కారు బంగ్లాలు గట్టిస్తున్న. పెద్ద పెద్ద బంగ్లలు వడ్తున్నయి. వేదంత్రాల బంగ్లాలు. బంగ్లకొక్క లక్ష రూపాయల్ కర్సైపోతున్నయి.


జద్దాల జిలేమాల్.. గాలివెడ్తె గల గల. వాన వడ్తె జల జల.. తుంగవి వాసాలు.. వరిగడి దూలాలు. వర్యాకు కప్పు, ఏపవి నిచ్చెన్లు, మీదికెల్లి వాన వడ్తా వుంటె, బంగ్లా కింది కెల్లి వాన నీళ్లు పడిపోతున్నయి. అటువంటి గట్టి బంగ్లాలు గట్టిపిస్తున్న ఇప్పుడు' అంటూ అపూర్వ, విచిత్రమైన బంగళాల నిర్మాణాన్ని వివరించి వినోదం కలిగిస్తాడు. బంగ్లా వద్ద ఇచ్చే విందు విశేషాలను ఇలా తెలుపుతాడు. 'బంగ్లా కాడ దావత్ జెయ్యనీకి బియ్యం గొండవొయిన. చెరువుల నానబోసి తూముకింద మంట బెట్టిన. పొట్టు పలావ్ జేసిన. తెడు చాయ్ జేసిపెట్టిన. చాలామందిని పిలువనంపిన. భోజనాలకు మొకం కడుక్కొని రమ్మంటే, కడుక్కోకనే వొచ్చింద్రు. వాళ్లకు ఏం కూరగాయలు వొండిపెట్న అనుకున్నావు మారాజా. అటువంటి కూరగాయలు మీరు గూడంగ ఎన్నడు రుచిచూసిందరు. అంత మంచి కూరగాయలు జేపిచ్చిన. పొవ్వాకిత్తుల పొగు సేపిచ్చిన, గాంచునూనె తాలింపేసిన. ఒక సంచి ఉప్పు బోసిన. ఒక మిరపకాయేసిన మారాజా. ఒక బస్త యాపకాయ దెచ్చిన. పచ్చిపులుసు పిసికి పెట్టినాను వాళ్లకు. పొట్ట నిండా అన్నం తినాల్నని జమ్మాకేమో ఇస్తార్లేసిన. తుమ్మాకేమో డొల్లలు గుట్టిచ్చిన. ముగ్గురి నడుమ ఒక్క మెతుకు ఇడ్సిపెట్టిన. పొట్ట నిండా తింటావున్నరు. పొట్ట మీద బట్టేసుకొని వచ్చింద్రు. బట్టెందుకంటే దిష్టి తగులకుంట మా రాజా. మిగిలిన అన్నమంతా పెంట మీద పారేస్తా ఉంటే కుక్కులుగూడంగ దింటలేవు' అంటూ కనీవినీ ఎరుగని రీతిలో భోజన పదార్థాలను వడ్డించిన, అద్భుతమైన విందును నవ్వులూరే విధంగా గబ గబా చెప్పుకొని పోతాడు. ఈ విధంగా తుపాకీ రాముని వేషం, పల్లె ప్రజలకు ఆనందాన్ని, హాస్యాన్ని అందిస్తూ, జానపద కళలలో విశిష్ఠమైన స్థానాన్ని సంపాదించుకున్నది.

తెలంగాణ ప్రతిబింబం జానపద కళారూపం

తెలంగాణ జన జీవితంతో పెనవేసుకున్న జానపద కళారూపం పిట్టల దొర. సమాజంలో మంచిని చెప్తూ, చెడును వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ, సమాజాన్ని మేల్కొలిపే నిజమైన వైతాళికులు ఈ తుపాకీ రాముళ్లు. ఈ జానపద కళారూపాన్ని బుడిగెజంగాలు ప్రదర్శించేవారు. మొదటగా కూచిపూడి బాగవతులు ఈ జానపద వృత్తిని ఆశ్రయించి జీవనం కొనసాగించారు. నాటి తెలంగాణ సమాజంలో ప్రగల్భాలు పలికేవారు తరచూ తారసపడే రోజుల్లో ఇలాంటి కోతల రాయుళ్లను ఎండగట్టి, వారి నిజస్వరూపాన్ని బహిర్గతం చేసేవారు. ఇలాంటివాళ్లను చూసి నవ్వుకోవడం సమాజానికి పరిపాటి. కానీ, వారు చెప్పే విషయాలను విని కొందరైనా ఆలోచించే వ్యక్తులు లేకపోలేదు. చాలా జానపద కళారూపాల్లో హాస్యం పోషించబడుతుంది. కొంతైనా బూతు లేకపోతే కవిత్వాన్ని తిరస్కరించేవారు కూడా లేకపోలేదు. అలాంటిది జానపద కళారూపాల్లో హాస్యానికి ప్రత్యేకమైన స్థానం కల్పించారు జానపదులు. తోలుబొమ్మలాటలో, వీధి భాగవతాల్లో, జంగం కథల్లో, హరికథల్లో హాస్యాన్ని పోషించడానికి ప్రత్యేకమైన పత్రాలుండేవి. ఈ తుపాకీ రాముడి జానపద కళారూపంలో వేషధారణ కూడా ప్రత్యేకంగా ఉంటుంది. చారిత్రక నేపథ్యంగా చూసినా, సమాజ సంస్కృతి, సంప్రదాయబద్ధంగా చూసినా ఈ జానపద కళారూపం వాటిలో ప్రతిబింబిస్తుంది. తుపాకీ రాముని వేషం ధరించేవారు ఖాకీ రంగు ప్యాంటు, అదే రంగు పాత చొక్క, తల మీద ఇంగ్లీషువాళ్లు ధరించే టోపి, భుజం మీద కర్ర తుపాకీ, ఎడమ భుజానికి జోలె వేసుకొని, ఒక కాలు ప్యాంటు చివరను పైకి మడుస్తారు. కొంత మంది వేషంలో చిరిగిన మేజోళ్లు, పాత బూట్లు తొడుక్కొని, జేబులో బీడీలు పెట్టిన సిగరెట్ ప్యాకెట్టు పెట్టుకొని విచిత్రమైన వ్యక్తిలా సమాజానికి కనిపిస్తారు. దాదాపు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ తుపాకీ రాములు కనిపిస్తారు. పూర్వ కాలంలో 'వెంకట్రాముడు' అనే బుడిగె జంగం కళాకారుడు ఈ తుపాకీ రాముడి వేషం ధరించి సమాజంలో తనకంటూ గొప్ప స్థానాన్ని ఏర్పర్చుకున్నాడు. ఈ జానపద కళారూపంలో వేషం వేసే ప్రతి ఒక్కరిని 'తుపాకీ వెంకట్రాముడు' అని పిలవడం పరిపాటిగా మారింది. రాన్రాను విభిన్న పాటాంతరాల సమన్వయంతో 'వెంకట' అనే పదం జారిపోయి తుపాకీ రాముడిగా వ్యవహారమైంది. ఈ తుపాకీ రాముడు జానపద కళారూపం వైయుక్తిక కళారూపం. ఒక్కరే ఈ కళారూపాన్ని ప్రదర్శిస్తారు. తన దగ్గర ఉన్న కర్ర తుపాకీతో కాకులు మొదలైన పక్షులకు గురిపెట్టి 'ఢాం' అని నోటితో శబ్దం చేస్తూ అందరినీ నవ్విస్తుంటాడు. కాబట్టి, క్రమేణా అతన్ని 'పిట్టల దొర' అని పిలవటం మొదలైంది. తెలంగాణ సమాజంలో 'లత్కోర్ సాబ్' అనే పేరుతో కూడా ఈ జానపద కళారూపం ప్రసిద్ధి. ఈ తుపాకీ రాముడు తన ప్రసంగాన్ని యుద్ధ పరాక్రమంతో మొదలుపెట్టి, దేశాన్ని పాలించే రాజు వద్ద ఉన్న మంత్రులను పరిచయ వాక్యం చేస్తాడు. అందరికంటే తానే రాజుకు అత్యంత సన్నిహితుడినని, రాజు తన సలహా తీసుకోకుండా ఏ పని తలపెట్టడని, తను లేకుంటే రాజుకు ఏ పని చేతకాదని చెప్పుకొంటాడు. తాను గల్లా వసూలుకు బయల్దేరానని, ప్రజలందరికీ 'బంగ్లా'లు కట్టిస్తున్నానని, తన బంగ్లా (బంగళా) వద్ద ప్రజలకు విందు ఏర్పాటుచేశానని, ఆ విందు ఏర్పాట్లను వివరిస్తాడు. తన వద్ద ఉన్న బంగారాన్ని కుక్క ముడితే బావిలో పారేశానని, మీకు కావాలంటే మేలు రకానికి వడ్లను పంపిస్తానని, తన వద్ద ఉన్న వరి రకాలను చెప్తుంటాడు. తన అత్త పెండ్లి కోసం గల్లా వసూలు చేస్తున్నానని, దేశంలోని గొప్ప గొప్పవాళ్లు తన అత్తపెండ్లికి వస్తున్నారని, పెండ్లి ఏర్పాట్లు గొప్పగా చేస్తున్నానని చెప్తాడు. కాబట్టి ఊళ్లోవాళ్లంతా వెంటనే ఇంటికి మానెడు ధాన్యం కొలవాలని పురమాయిస్తాడు. హాస్యం పండించే విధంగా పైన పేర్కొన్న ఘట్టాలకు సంబంధించిన మాటలు వల్లిస్తూ, వాచికానికి అనుగుణమైన ఆంగికాన్ని అభినయిస్తాడు. ఈ వేషానికి సంబంధించిన ప్రసంగ పాఠానికి మించి, ప్రజల మెప్పు పొందటంలో విజయం సాధిస్తాడు. తుపాకీ రాముడు తన ప్రతాపాన్ని నవ్వు పుట్టించే విధంగా చాటుకుంటాడు. ప్రజలకు తాను కట్టించే బంగ్లాల గొప్పతనాన్ని ఈ విధంగా తెలియజేస్తాడు. 'ఇక్కడ ఊరి బైట ఇప్పుడు సర్కారు బంగ్లాలు గట్టిస్తున్న. పెద్ద పెద్ద బంగ్లలు వడ్తున్నయి. వేదంత్రాల బంగ్లాలు. బంగ్లకొక్క లక్ష రూపాయల్ కర్సైపోతున్నయి. జద్దాల జిలేమాల్.. గాలివెడ్తె గల గల. వాన వడ్తె జల జల.. తుంగవి వాసాలు.. వరిగడి దూలాలు. వర్యాకు కప్పు, ఏపవి నిచ్చెన్లు, మీదికెల్లి వాన వడ్తా వుంటె, బంగ్లా కింది కెల్లి వాన నీళ్లు పడిపోతున్నయి. అటువంటి గట్టి బంగ్లాలు గట్టిపిస్తున్న ఇప్పుడు' అంటూ అపూర్వ, విచిత్రమైన బంగళాల నిర్మాణాన్ని వివరించి వినోదం కలిగిస్తాడు. బంగ్లా వద్ద ఇచ్చే విందు విశేషాలను ఇలా తెలుపుతాడు. 'బంగ్లా కాడ దావత్ జెయ్యనీకి బియ్యం గొండవొయిన. చెరువుల నానబోసి తూముకింద మంట బెట్టిన. పొట్టు పలావ్ జేసిన. తెడు చాయ్ జేసిపెట్టిన. చాలామందిని పిలువనంపిన. భోజనాలకు మొకం కడుక్కొని రమ్మంటే, కడుక్కోకనే వొచ్చింద్రు. వాళ్లకు ఏం కూరగాయలు వొండిపెట్న అనుకున్నావు మారాజా. అటువంటి కూరగాయలు మీరు గూడంగ ఎన్నడు రుచిచూసిందరు. అంత మంచి కూరగాయలు జేపిచ్చిన. పొవ్వాకిత్తుల పొగు సేపిచ్చిన, గాంచునూనె తాలింపేసిన. ఒక సంచి ఉప్పు బోసిన. ఒక మిరపకాయేసిన మారాజా. ఒక బస్త యాపకాయ దెచ్చిన. పచ్చిపులుసు పిసికి పెట్టినాను వాళ్లకు. పొట్ట నిండా అన్నం తినాల్నని జమ్మాకేమో ఇస్తార్లేసిన. తుమ్మాకేమో డొల్లలు గుట్టిచ్చిన. ముగ్గురి నడుమ ఒక్క మెతుకు ఇడ్సిపెట్టిన. పొట్ట నిండా తింటావున్నరు. పొట్ట మీద బట్టేసుకొని వచ్చింద్రు. బట్టెందుకంటే దిష్టి తగులకుంట మా రాజా. మిగిలిన అన్నమంతా పెంట మీద పారేస్తా ఉంటే కుక్కులుగూడంగ దింటలేవు' అంటూ కనీవినీ ఎరుగని రీతిలో భోజన పదార్థాలను వడ్డించిన, అద్భుతమైన విందును నవ్వులూరే విధంగా గబ గబా చెప్పుకొని పోతాడు. ఈ విధంగా తుపాకీ రాముని వేషం, పల్లె ప్రజలకు ఆనందాన్ని, హాస్యాన్ని అందిస్తూ, జానపద కళలలో విశిష్ఠమైన స్థానాన్ని సంపాదించుకున్నది.



# మనం మనలా ఉండటమే విజయం



2025, మే 10వ తేదీన'పాకిస్థాన్! యుద్ధం చేయలేదుబీ చేయకుండా ఉండలేదుబీ చేస్తే ఉండేలా లేదు!' ధాము నర్మాల అనే జర్నలిస్ట్ మిత్రుడు రాసిన పై లైన్ ప్రస్తుత యధార్థ స్థితిని చెప్తున్నది. అయితే, పాక్-భారత్‌ల బలాబలాలుబీ అంతర్జాతీయ అంశాలుబీ దౌత్య పరిభాషబీ మతానికీ, ఉగ్రవాదానికీ సారూప్య వైరుధ్యాలు ఇవేవీ పట్టకుండా ఊగిపోతున్న రెండు శిబిరాలు మన దేశమంతా గోచరిస్తున్నయి. సామాజిక మాధ్యమాల్లో వీటి ప్రతినిధిత్వం స్పష్టంగా కనిపిస్తున్నది. 'భారతదేశం ఇంటాబయటా విధ్వంసానికి పాల్పడుతున్నది. యుద్ధం ఎవరికీ మంచిది కాదు%’ లాంటి సువచనాలు అలవోకగా దొరలిస్తున్నది ఒక శిబిరం. 'ఇదే అదను, పాక్‌ను నేలమట్టం చేయాలి' అంటూ ఊగిపోతున్నది మరొక శిబిరం. బీ.ఆర్. చోప్రా 'మహాభారత్' సీరియల్ కాలం లాగా మనం నిర్మోహంగా చూడగలిగితే చాలా విషయాలు స్పష్టమవుతయి. పాకిస్థాన్ కంటే మెరుగైన సమాజపు పౌరులుగా భారతీయులకు ఈ దృష్టి అవసరం. ఈ వ్యాసం ఆ ప్రయత్నంలో భాగమే. పహల్గాం ఊచకోత ఉగ్రవాదానికి, మతానికి హద్దు చెరిపివేసింది. మతం అడిగి, ఖురాన్ కల్మా చదవగలరో, లేదో అడిగి మరీ చంపడం ముమ్మాటికీ దారుణ హత్యలే. పాకిస్థాన్ మసీదుల్లో సైతం బాంబులు పేల్చి, సాటి ముస్లింలను బలిగొన్న సంఘటనల సందర్భంలో 'ఉగ్రవాదానికి మతం లేదు' అనగలిగే మా బోంట్లను పహల్గాం అశక్తులను చేసింది. గతంలో కూడా హిందూ-ముస్లిం మత ఘర్షణలు, కర్ఫ్యూలను మనం చూసినం. కట్టుబొట్టు చూసి పరస్పరం చంపుకొన్న విషాదం మనకు ఎరుకే. అయితే ఈ ధోరణి క్రాస్-బోర్డర్ టెర్రరిజానికి వ్యాపించడం కొత్త పరిణామం. భారత ప్రభుత్వం, సైన్యం ఈ అంశాన్ని చాలా లోతుగా చూడటం వల్లనే సంయమనంతో కూడిన ప్రతిచర్యకు దిగింది. పాక్ పౌరులే కాదు, పాక్ మిలటరీ స్థావరాలు సైతం తమ లక్ష్యం కాదంటూ ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి జరిపింది. నెహ్రూ కాలం నాటి దౌత్య పరిణతి ఇప్పుడూ కొనసాగుతుండటం ముదావహం. అటు ఐక్యరాజ్య సమితిలో పాక్ ఒంటరి అయ్యింది, తన మిత్ర దేశం చైనా కూడా మౌనం వహించవలసి రావడం ఎవరు దోషో తేటతెల్లం చేసింది. కాబట్టే సౌదీ, దుబాయ్, అఫ్ఘాన్ లాంటి ముస్లిం దేశాలు పాక్‌ను తప్పుబట్టినయి. ఉగ్రదాడులను ప్రోత్సహించడం పాక్ మానుకోవడం ఒక్కటే సమస్యకు పరిష్కారం. పేదరికం, నిరక్షరాస్యతలో తమ పౌరులను నిరంతరం ఉంచుతూ, వారి దుస్థితికి కారణం దాయాది భారత్ అని రెచ్చగొడుతూ పబ్బం గడుపుకొంటరు పాక్ పాలకులు, ముఖ్యంగా సైనికాధికారులు, నియంతలు! వారు మాత్రం లండన్‌లో విలాస జీవితం గడుపుతూ ఉంటరు. తమ పిల్లలకు పంజాబీ, ఉర్దూ భాషలు రానంత 'బ్రిటిషర్లు'గా వారిని పెంచుతరు. సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. దశాబ్దంన్నర క్రితం ట్యునీషియాలో నియంతను 28 రోజుల్లో దించేసింది సామాజిక మాధ్యమ ప్రేరేపిత 'జాస్మిన్ విప్లవం'. బంగ్లాదేశ్, శ్రీలంకలో సైతం ప్రజాగ్రహానికి రాజసౌధాలు బూడిదైనయి. పాక్‌లో ఇలాంటి ప్రజా తిరుగుబాటు రావాల్సిందే. కొందరు భారత రాజకీయవాదులు కోరుకుంటున్నట్టు అది మన వల్ల సాధ్యం కాదు. కోడిగుడ్డు లోపలి నుంచి ఒత్తిడి వస్తే ప్రాణం పోసుకుంటుంది, బయటి ఒత్తిడికి చితికిపోతుంది. సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. 'గజ్వా-ఏ-హింద్' (భారతదేశ ఇస్లామీకరణ) అజెండాను తమ మదర్సాలలో పెంచి పోషిస్తున్నది పాక్. ఆ విషవాయువులను ఒక్క సామాన్య ప్రజలే కాదు అక్కడి మేధావులు, చదువుకున్నవాళ్లు కూడా నిరంతరం పీల్చుతూనే ఉంటరు. పహల్గాం, యూరి, చార్ధామ్ సహా కశ్మీర్ ఇతర ప్రాంతాల్లో దాడుల వెనుక ఉన్న మనస్తత్వం ఇదే. 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించి కేంద్ర రక్షణ శాఖ వెల్లడించిన విషయాలను మనం ఎలాంటి ప్రశ్నలు లేకుండా స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. భావోద్వేగాలకు లోనై సైన్యానికి ముప్పు కలిగే స్థాయిలో బాహాటంగా, బాధ్యతారహితంగా సోషల్ మీడియాలో రాయవద్దని కూడా రక్షణ శాఖ ఆదేశాలు ఇచ్చింది. పూనకాలతో ఊగిపోయే మన వాట్సాప్ యూనివర్సిటీ బ్యాచ్‌లు ఇది గమనించాలి. సశక్తమైన భారత్ ఈసారి త్రివిధ దళాలను మోహరించి ఉగ్రవాదాన్ని అష్టదిగ్బంధనం చేసింది. అత్యంత క్రూరుడైన మసూద్ అజహర్ కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయింది. కశ్మీర్ లోయలో ఎంతోమంది అమాయక ప్రజల ప్రాణాలు తీసిన కరుడుగట్టిన ఉగ్రవాది అజహర్. యునైటెడ్ నేషన్ 'కౌంటర్ రిటాలియేషన్'ను హక్కుగా అన్ని దేశాలకు వర్తింపజేసింది. ఈ హక్కును మనం ఉగ్రవాద శిబిరాలను పేల్చివేయడానికి వాడుతున్నం. ఒకటీ అరా మినహాయిస్తే ప్రపంచ దేశాలన్నీ సంఘీభావంగా ఉన్నయంటేనే మనం ఎంత బాధ్యతగా ఉన్నమన్నది తెలుస్తున్నది. కాబట్టే, చైనా కూడా మిన్నకుండిపోయింది. కేంద్రప్రభుత్వం చెప్పినట్టు మన శత్రువు టెర్రరిజం మాత్రమే. తీవ్రవాదులు చదువు, విద్య, ఉపాధి, జీవితం పట్ల ఆశయాలు, ఏ లక్ష్యాలు లేని క్రూరమృగాలు. అందరి జీవితం మరణంతో ముగిస్తే జిహాదీల జీవితం మరణం తర్వాత స్వర్గంలో మొదలవుతుందనే భావజాలంలో కూరుకుపోయిన ఉగ్ర మనస్తత్వాలు చేస్తున్న విధ్వంస చర్యల మీద, వాళ్ల ధ్వంసరచన మీద మనం సమర్థంగా విజయం సాధిస్తున్నం. తీవ్రవాద సంస్థలు స్త్రీలు, పిల్లలను షీల్డ్‌లుగా వాడుకుంటూ, జనావాసాల్లో ఉంటూ, మన దేశం మీద విధ్వంసకర దాడులకు పాల్పడుతున్నరు. అయినా మనం సంయమనం కోల్పోలేదు. సామాన్య ప్రజలు, ప్రార్థనా మందిరాల జోలికి పోకుండా టెర్రరిస్టు క్యాంపుల మీదనే దాడులు జరిపినం. ఈ యుద్ధ నేపథ్యంలో అంతర్జాతీయ విషయాలూ చర్చించుకోవాలి. అగ్రరాజ్యమనే పేరు శాశ్వత పరచుకునే లక్ష్యంతో అమెరికా నిరంతరం యుద్ధాలు ఎగదోస్తూనే ఉంటుంది. వాళ్లు ఎవరికీ మిత్రులు కాదు. రష్యాను అడ్డుకోవడానికి పాకిస్థాన్‌ను ఆర్మీ బేస్‌గా చేసుకొని, వాళ్ల అవసరాల కోసం పాకిస్థాన్‌కు అణు సాంకేతికత, ఎఫ్-16 యుద్ధ విమానాలు ఇచ్చింది. ఈ విమానాల్లో సగం పనిచేయవు. వాటి సాంకేతిక లోపాల మెయింటెనెన్స్ కోసం అప్పుడప్పుడు అమెరికా డబ్బులు ఇస్తుంది. ఈ మధ్య కూడా 400 మిలియన్ డాలర్లు ఇచ్చింది. ఇంత డ బ్బు ఇవ్వడానికి ప్రధాన కారణం పాకిస్థాన్‌ను పావుగా వాడుకొని ఇరాన్ మీద దాడులు చేయడానికి. ఇది మొన్నటి హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం వెనుక ఉన్న చీకటి కోణం. పాకిస్థాన్‌కు సొంత తెగలను తెగనరకడం కొత్తేమీ కాదు. గతంలో జుల్ఫీకర్ అలీ భుట్టోను ఉరితీసిన జనరల్ హక్ తన ఆర్మీని సిరియా, పాలస్థీనా ప్రజలను ఊచకోత కోయడం కోసం, అగ్రరాజ్యం తరపున పంపించాడు. ఇంతటి రక్తచరిత్ర కలిగిన ఆర్మీ, ఇంతటి నమ్మకద్రోహం చేసే సైనిక అధికారులు ఈ భూమండలం మీద ఎక్కడా లేరు. ఇదంతా ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే పాకిస్థాన్ మిలటరీ అధికారులకు స్వపర తేడాలేమీ లేవు. వారు తమ సొంత ప్రజలను కూడా శత్రువులుగా చూస్తారు. దేశ విభజన పంపకాల్లో 76 శాతం సారవంతమైన భూములు తీసుకున్న పాకిస్థాన్.. ఈ రోజు పాపిస్థాన్‌గా మారిపోయింది. మిగిలిన 24 శాతం భూమి తీసుకున్న భారత్ నేడు అన్ని రంగాల్లో మేటి శక్తిగా ఎదిగింది. వాళ్లు పంచనదుల్లో రక్తం ప్రవహింపజేస్తమని బెదిరిస్తరు. ఆ భూమిలో బంగారం పండించడానికి మనం హలం పడుతం. శాస్త్రీయ విద్యకు దూరమవుతున్న ఆటవిక మూకలు ఒక భారతదేశానికే కాదు, ప్రపంచానికీ ప్రమాదకరమే. విద్యే మన శక్తి, విద్యే మన ఆయుధం. ఏ వనరులు సంపూర్ణంగా లేని మన దేశం ఈ రోజు పరిపూర్ణంగా అవతరించడానికి కారణం విద్య మాత్రమే వ్యక్తులే కాదు, దేశాలూ గుర్తింపు రాహిత్యంతో బాధపడుతూ ఉంటయి. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు డొల్ల వాదనలతో నగుబాటు అవుతున్న చందాన కొన్ని దేశాలు కూడా తమ పూర్వపు అస్తిత్వాన్ని కోల్పోయి, కొత్త సాంస్కృతిక ఒరవడిలో తమ ఐడెంటిటీ క్రైసిస్‌ను బయటపెట్టుకుంటూ ఉంటయి. ఇందుకు పాకిస్థాన్ కన్నా గొప్ప ఉదాహరణ ఇంకొకటి లేదు. భారతదేశం నుంచి మతపరమైన వాదనతో విడిపోయిన పాకిస్థాన్ తన గుర్తింపును మొదట్లో అరబ్ దేశాలతో పోల్చుకుంది. వాళ్లు తన్ని తరిమేశారు. తరువాత కాలంలో మాది ఉజ్బెక్ అజర్‌బైజాన్, తుర్క్‌మెనిస్థాన్ లీగ్ అన్నది. పాకిస్థాన్ పంజాబీ నాయకులు తమ మూలాలు టర్కీలో ఉన్నాయని ఇంకో వాదన తెచ్చారు. ప్రస్తుతం టర్కీతో ఫిక్స్ అయిపోయారు. పాకిస్థాన్ పంజాబీ బ్యాచ్ పూర్తిగా పాకిస్థాన్ రాజకీయాలు, ఆర్మీని శాసిస్తాయి. పాకిస్థాన్ అనే నైసర్గిక స్వరూపంలో బలూచ్, ఫష్తూన్, సింధీలు మైనారిటీలు అయిపోయారు. ఈ ఆటలో పాకిస్థాన్ క్రూర క్రీడలకు మిగ తా ప్రాంతాలు బలైపోతూనే ఉన్నయి. కాబట్టే ఈ తెగలు ఇప్పుడు పాకిస్థాన్ ఆర్మీకి చుక్కలు చూపిస్తున్నయి. స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకుంటున్నయి. ఇందులో మనం ప్రధానంగా చర్చించుకోవాల్సింది టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్, ఇరాన్ మధ్యలో జరుగుతున్న ఖలీఫా ఆధిప త్య పోరాటం. ఇస్లాం పుట్టింది సౌదీలో. మొదట్లో సౌదీ తన ఆధిపత్యం ప్రదర్శించుకున్నది. తర్వాత కాలంలో మతతత్వా న్ని పక్కనపెట్టి ఆధునికత వై పు నడిచారు. ఒకానొక సమయంలో పాకిస్థాన్ అరబ్ రిప్రజెంటేషన్ కోసం పాకులాడింది. ఇదే సమయంలో ఇస్లామిస్ట్ ఫండమెంటల్ రాడికలిస్ట్ అయిన ఎర్దోగన్ టర్కీలో అధికారం చేపట్టాడు. ఆర్థికంగా బలమైన టర్కీ పాకిస్థాన్‌కు కశ్మీరి విషయంలో మద్దతిస్తూ, తన ఆధిపత్యం చెలాయిస్తూ వచ్చింది. తన దాయాది అయిన సిరియాలోని షియా అల్ బషర్ ప్రభుత్వాన్ని కూల్చడంలో ప్రధాన పాత్ర వహించింది. ఇప్పటి పాకిస్థాన్ ఆర్థిక దుర్భర పరిస్థితికి ఇస్లామిస్ట్ ఖలీఫా అయ్యే కోరిక కూడా ఒకటి. భారీ భూ కంపంలో భారత సహాయం పొందిన టర్కీ లాంటి దేశానికి ఎలాంటి కృతజ్ఞత లేదు. ఎర్దోగన్ ప్రభుత్వానికి ఇస్లామిజం తప్పి స్తే ఇంకో ఆలోచన లేదు. అదే బాటలో పాకిస్థాన్ ఉన్నది. ఒక టెర్రరిస్ట్ నేషన్‌గా గుర్తింపు పొందిన పాక్ ఏనాటికైనా నాలుగు ముక్కలవడం ఖాయం! ఇప్పటికైనా పాక్ కాస్త తెలివి తెచ్చుకొని ఉగ్రవాదాన్ని తరిమేయడంలో భారత్‌తో కలిసి పనిచేయాలి. లేదంటే ఎన్నటికైనా పాకిస్థాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. సంయమనంతో, బాధ్యతతో మెలగవలసిందిగా సాటి భారతీయులకు మా సవినయ విజ్ఞప్తి. సామాజిక మాధ్యమాల మూసోద్వేగాలలో కొట్టుకుపోవద్దు. సౌత్ ఏషియాలో మనమే అందరికీ ఆదర్శం. కుత్సిత కుల, మత రాజకీయాలకు దేశాన్ని బలి కానివ్వొద్దు. ఏయే కారణాలతో పాకిస్థాన్‌ను విమర్శిస్తున్నామో, మనమూ వారిలా మారొద్దు. చైతన్యవంతమైన, సాంస్కృతిక విలువల పరిపుష్టితో విలసిల్లుదాం.

# తల్లీకూతురి ప్రాణం తీసిన కూలర్.. కామారెడ్డి జిల్లాలో విషాదం



**ఎబిచ్మంద(జుక్కల్), మే 10:** ఉక్కపోతతో ఉపశమనం పొందడానికి ఏర్పాటు చేసుకున్న కూలర్ తల్లీకూతురి పాలిట మృత్యుపాశమైంది. నిద్రిస్తున్న సమయంలో కూలర్‌కు కాలు తగలడంతో విద్యుత్తుషాక్‌కు గురై మృతిచెందారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్ద గుల్లా తండాలో చోటుచేసుకున్నది. జుక్కల్ ఎస్సై భువనేశ్వర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దగుల్లా తండాకు చెందిన శంకబాయి (34), ఆమె కూతురు శివాణి (14) శుక్రవారం రాత్రి కూలర్ పెట్టుకొని నిద్రించారు. కూలర్‌లో ఏదో సమస్య వచ్చి దానికి విద్యుత్తు సరఫరా కాగా.. నిద్రలో ఉన్న శివాణి ఎడమ కాలు కూలర్ నీటి తొట్టెలో పడింది. దీంతో విద్యుత్తు షాక్‌తో ఆమె కాలు పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. శివాణి పక్కనే నిద్రిస్తున్న తల్లి శంకబాయికి శివాణి ద్వారా విద్యుత్తు షాక్ తగిలి ఆమెకూడా మృతి చెందింది. ఇంటి బయట నిద్రించిన శంకబాయి కుమారుడు ప్రతిక్ శనివారం తెల్లవారుజామున ఇంట్లోకి వెళ్లి చూడగా తల్లీచెల్లెలు మృతిచెంది ఉండటంతో స్థానికులకు వెంటనే విషయం చెప్పాడు. తండావాసులు వెంటనే విద్యుత్తు సరఫరా నిలిపివేయించారు. శంకబాయి భర్త డ్రైవర్‌గా పని చేయడంతో ఆయన ఇతర ప్రాంతాలకు వెళ్లినట్టు స్థానికులు తెలిపారు. మరో కూతురు బంధువుల వద్దకు వెళ్లడంతో ప్రాణాపాయం తప్పిందని పేర్కొన్నారు. తల్లీకూతురు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# నేనూ నా తండ్రిలాగా సైనికురాలినవుతా.. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటా..




పాకిస్థాన్ శనివారం కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతూనే మాటతప్పింది. ఒప్పందం కుదిరిన మూడు గంటలకే దొంగదెబ్బ కొట్టింది. ఆర్ఎస్ పుర సెక్టార్ లో భారత్‌పై డ్రోన్‌లతో దాడులకు పాల్పడింది. ఈ దాడిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. నేనూ నా తండ్రిలాగా సైనికురాలినవుతా.. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటా.. పాకిస్థాన్ శనివారం కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతూనే మాటతప్పింది. ఒప్పందం కుదిరిన మూడు గంటలకే దొంగదెబ్బ కొట్టింది. ఆర్ఎస్ పుర సెక్టార్ భారత్‌పై డ్రోన్‌లతో దాడులకు పాల్పడింది. ఈ దాడిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఈ పోరాటంలో ఆర్మీకి చెందిన ఇద్దరు జవాన్‌లు, బీఎస్ఎఫ్ కు చెందిన ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ తోపాటు ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన సార్జెంట్ సురేంద్ర మోగా వీరమరణం పొందారు.

# కదులుతున్న కారులో బాలికపై అత్యాచారం


స్నేహితురాలిని తోసేయడంతో మృతి కదులుతున్న కారులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె స్నేహితురాలిని కారు నుంచి తోసివేయడంతో మరణించింది. బాధితురాలి ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు ఆ కారును అడ్డుకున్నారు. కాల్పులు జరిపి నిందితులను అరెస్ట్ చేశారు. కదులుతున్న కారులో బాలికపై అత్యాచారం.. స్నేహితురాలిని తోసేయడంతో మృతి లక్నో: కదులుతున్న కారులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె స్నేహితురాలిని కారు నుంచి తోసివేయడంతో మరణించింది. బాధితురాలి ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు ఆ కారును అడ్డుకున్నారు. కాల్పులు జరిపి నిందితులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మే 6న సాయంత్రం వేళ నోయిడాకు చెందిన ఇద్దరు యువతులను ముగ్గురు వ్యక్తులు కారులో ఎక్కించుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి లక్నోకు కారులో బయలుదేరారు. కాగా, ఆ వ్యక్తులు మార్గమధ్యలో మద్యం కొనుగోలు చేసి కారులో సేవించారు. కదులుతున్న కారులో యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. ఒక యువతి ప్రతిఘటించడంతో కదుతులున్న కారు నుంచి బయటకు తోసేశారు. దీంతో మీరట్ జిల్లాలోని ప్రాంతంలో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడిన ఆమె చికిత్స పొందుతూ మరణించింది. మరోవైపు కదులుతున్న కారులో మరో యువతిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఖుర్జా ప్రాంతంలో ఆమె తప్పించుకుని పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు వెంటనే స్పందించారు. అలీగఢ్-బులంద్‌షహర్ హైవేపై కారును అడ్డుకున్నారు. అందులో ఉన్న వ్యక్తులు కాల్పులకు ప్రయత్నించగా పోలీసులు ప్రతికాల్పులు జరిపారు. కాగా, ఎన్‌కౌంటర్‌లో కాళ్లకు గాయమైన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నోయిడాకు చెందిన సందీప్, అమిత్, ఘజియాబాద్‌కు చెందిన గౌరవ్‌గా వారిని గుర్తించారు. రెండు పిస్టళ్లు, లైవ్, ఖాళీ



కాట్రిడ్జ్‌లతో పాటు కారును స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 17 - 05 - 2025

# కగార్‌పై కొత్త ప్రతిపాదనలు



'ఆపరేషన్ కగార్' కాల్పుల విరమణను కోరుతూ మావోయిస్టు పార్టీ ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనకు భిన్నంగా ఇప్పుడు కొన్ని కొత్త ప్రతిపాదనలు ముందుకువచ్చాయి. 'శాంతి చర్చల కో ఆర్డినేషన్ కమిటీ' పేరిట వచ్చిన ఆ ప్రతిపాదనలో గమనార్హమైన విశేషం ఒకటున్నది. శాంతిచర్చలు జరగవలసింది తమకు, ప్రభుత్వానికి మధ్య అన్నది మావోయిస్టుల వైఖరి కాగా, వారితో మాత్రమే కాదని, ఆదివాసీలతో, పౌరహక్కుల వారితో కూడానని ఈ కమిటీ కోరుతున్నది. ఈ మాటల అర్థ తాత్పర్యాల్లోకి వెళ్తే మనకు అనేకం కన్పిస్తాయి. ఆ చర్చలోకి వెళ్లేముందు కొన్ని మాటలు చెప్పుకోవాలి. కమిటీ వారు తమ లేఖను కేంద్ర ప్రభుత్వానికి గాక కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు రాశారు. కాల్పుల విరమణ కోసం కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని, ఈ విషయం 'ఇండియా' కూటమిలోని పార్టీల దృష్టికి కూడా తీసుకువెళ్లాలని కోరారు. ఈ మేరకు ఖర్గే ఏమి చేయగలరో వేచి చూడవలసి ఉంటుంది. కమిటీ లేఖలో కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రస్తావనలు మాత్రమే లేవు. 'దశాబ్దాలుగా ఆ ప్రాంతాల్లో కొనసాగుతున్న దోపిడీ, భూముల స్వాధీనం, ప్రజా సమస్యల పట్ల వ్యవస్థల నిర్లక్ష్యం, తదితర కారణాల వల్ల ఈ విపత్కర పరిస్థితి తలెత్తటం' అనే ముఖ్యమైన మాట ఉన్నది. అదేవిధంగా, 'ఆదివాసీల రాజ్యాంగ హక్కుల కోసం పోరాడుతూ జైలుపాలైన ఆదివాసీ నేతలు, ఇతర హక్కుల నేతల' గురించి కూడా పేర్కొన్నారు. నక్సలిజం విషయం ఆషామాషీ వ్యవహారం కాదు. అందుకు గల కారణాలు, చరిత్ర చాలా ఉన్నాయి. అది తేలికగా తేలేది కాదు. కేవలం కాల్పులు, వాటి విరమణలకు పరిమితమైనది కాదు. ఇదంతా రాయటం ఎందుకంటే, ఆదివాసీ ప్రాంతాల్లో 'దశాబ్దాలుగా' జరుగుతున్నదంటున్న దానిలో ఆరంభ పాత్ర, దీర్ఘకాలపు పాత్ర మల్లికార్జున ఖర్గే పార్టీది. అందువల్ల కమిటీ వారు సమస్యను ఆ పార్టీ దృష్టికి తీసుకుపోరాదని అనటం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర తప్పదు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఒకవైపు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కాల్పుల విరమణకు ప్రయత్నిస్తూనే, మరొకవైపు అసలు నక్సలిజానికి కారణాలు? తాము పాలించిన దశాబ్దాల కాలంలో వాటి పరిష్కారానికి చేసిన ప్రయత్నాలు? వాటి నికర ఫలితాలు? ఆ ఉద్యమం అణచివేతకు స్వయంగా తాము తీసుకున్న చర్యలు 'ఆపరేషన్ కగార్'కు ఏ విధంగా భిన్నమైనవి? నక్సలిజం సమస్య పరిష్కారానికి తమతో పాటు తమ 'ఇండియా' కూటమి మిత్రుల సమగ్రమైన విధానం ఏమిటి? దానిని తాము పాలిస్తున్న రాష్ట్రాలలో అమలుపరచగలరా? ఒకవేళ భవిష్యత్తులో కేంద్రంలో అధికారానికి వచ్చినట్టయితే ఆ విధానం కొనసాగించగలరా? ప్రస్తుతానికి మోదీ ప్రభుత్వానికి ఆ కోణం నుంచి చేయగల ప్రతిపాదనలేమిటి? అనేవి కూడా చర్చించి ఒక విధానం రూపొందించి, ఆదివాసీలకు, తక్కిన దేశానికి వివరించటం అవసరం. అప్పుడు, కాంగ్రెస్ పార్టీ వెనుకటి రికార్డు ఎట్లున్నా, భవిష్యత్తు గురించి, వారి విధానాలపై, నిజాయితీపై దేశం చర్చించి అర్థం చేసుకునేందుకు, వారిని నమ్మాలో లేదో తేల్చుకునేందుకు వీలు కలుగుతుంది. లేనట్టయితే, ఏఐసీసీ అధ్యక్షుడు అనేకానేక ఇతర విషయాలలో వలెనే ఈ కమిటీ అంశంలో నూ కేంద్ర ప్రభుత్వానికి ఒక మొక్కుబడి లేఖ రా సి చేతులు దులుపుకోవటం అవుతుంది. ఇంత కూ కమిటీ వారు ఆయనకు నేరుగా కాక బహిరంగ లేఖ రాసినందున, అది ఆయన పట్టించుకునేది లేనిదీ తెలియదు. లేక, కమిటీ వారు ఆ లేఖ ను తనకు నేరుగా కూడా పంపుతారేమో తెలియ దు. అదెట్లా జరిగినా, పైన అనుకున్నట్టు, కాంగ్రెస్ నాయకత్వం ప్రభుత్వ నాయకత్వానికి లేఖ రాస్తూనే, పైన పేర్కొన్న విధానపరమైన స్పష్టతలు ఇవ్వటం అవసరం. లేనట్టయితే, తాము రాష్ట్రాల లో, కేంద్రంలో పాలించిన ప్రతిసారీ ఆదివాసీల పీడన, అణచివేత కొనసాగినట్టు, ముమ్ముందు కూ డా ఆ పనిచేయబోరన్న కనీసపు ఆశాభావమైనా ఆదివాసీలకు, తక్కిన సమాజానికి కలుగబోదు. కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రయత్నాలలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న కొరత ఒకటున్నది. ఇందులో స్వయంగా ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖుల పేర్లు కనిపించటం లేదు. వారి కోసం కృషిచేసే మైదాన ప్రాంతాల వారు మాత్రం అనేకులున్నారు. ప్రస్తుత కో ఆర్డినేషన్ కమిటీ ఆదివాసీ గ్రూపులు, ఆదివాసీ నేతలు అంటూ మాట్లాడటం బాగున్నది గాని, ఆ లేఖ సంతకందార్లలో ఆదివాసీలు కనిపించరు. ఇతరత్రా స్వయంగా ఆదివాసీలు కొన్ని చిన్న బృందాలుగా ఏర్పడి ఈ చర్చలలో పాల్గొంటున్నారు. అది ఆహ్వానించదగినది. కానీ, అవి ప్రాచుర్యం లేని చిన్న గ్రూపులు అయినందున ఎవరి దృష్టికి రావటం లేదు. మావోయిస్టు పార్టీ తనదే సర్వాధిపత్యం అనుకుంటుంది గనుక, ఆదివాసీలను అనుచరులుగా మాత్రమే చూస్తుంది గనుక, తమ అనుబంధ పౌరహక్కుల సంస్థలలోనూ వారిని ముందుకు తీసుకురాకపోవటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ, మైదాన ప్రాంత మేధావులు కూడా ప్రస్తుత కో ఆర్డినేషన్ కమిటీ తరహాలో వారికి చోటు కల్పించరు కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రయత్నాలలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న కొరత ఒకటున్నది. ఇందులో స్వయంగా ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖుల పేర్లు కనిపించటం లేదు. మరొక స్థాయిలో మాట్లాడాలంటే, ఆదివాసీ సమాజాలకు చెందిన ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, ఎంతో కొంత సంపన్నులు అయినవారి సంఖ్య తక్కువేమీ కాదు. నక్సలిజం, దాని అణచివేతలు మొదలై సాగుతున్న ఐదున్నర దశాబ్దాల కాలంలో తమ సమాజాన్ని కాపాడుకునేందుకు వారు చేసినదేమిటనేది వేరే విషాద చరిత్ర. అదే స్థితి 'ఆపరేషన్ కగార్' సందర్భంలోనూ కనిపిస్తున్నది. ఎప్పుడూ వినిపించని ఆదివాసుల గొంతు ఇప్పుడూ వినిపించటం లేదు. ఎవరూ వినిపించనివ్వటం లేదు. అందరికీ వారు ఒక ఇంధనం మాత్రమే. ఇంతకూ మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణను కోరుతున్నది ఎందుకోసం? ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నందున ఈ గండం గడిచి గట్టెక్కేందుకా లేక, ఒకవేళ మోదీ ప్రభుత్వం నిజంగానే కాల్పులు విరమించి చర్చలకు ఆహ్వానిస్తే భవిష్యత్తుకు సంబంధించి అజెండా ఏమైనా ఉన్నదా? తమ అజెండా రాజ్యాంగపరమైన పరిపాలన, సంస్కరణల పరిధిలో ఉండి అందుకు ప్రభుత్వం అంగీకరిస్తే ఉద్యమ విరమణగా ముగుస్తుందా? ఆయుధాలను వదలటమవుతుందా? ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆయుధాలకు తావులేదన్న వాదన ప్రభుత్వం నుంచి వస్తే ఏం చేస్తారు? అట్లాగాక, తమ అజెండాలో ప్రస్తుత రాజ్యాంగాన్నీ, వ్యవస్తనూ అంగీకరించబోము, కనుక ఆయుధ విరమణ ఉండదు, కాల్పుల విరమణ మాత్రమే అన్నది అజెండా అవుతుందా? ప్రస్తుతం తమ వైపు నుంచి ఆరు నెలలు ప్రకటించింది కాల్పుల విరమణే గాని ఆయుధాలు పక్కనపెట్టడం కాదు, విసర్జించటమూ కాదు. అటువంటి స్థితిలో, ప్రస్తుతం పూర్తి పైచేయిగా ఉన్న ప్రభుత్వం కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరిస్తుందసలు? పోరాట విరమణ జరుగదు, కాల్పుల విరమణ మాత్రమే అంటే అమిత్ షా ఒప్పుకొంటారా? రాజ్యాంగం, చట్టాల అమలు గురించి మాట్లాడటం ఒక పరిధి విషయం. అది ఎవరు ఎంతైనా మాట్లాడవచ్చు. కానీ రాజ్యాంగాన్ని, వ్యవస్థను నిరాకరించటమనే సిద్ధాంతం మౌలికంగా భిన్నమైనది. ఆ విషయమై ఏమి మాట్లాడుతారు? మేము నిరాకరిస్తాము, మీరు మాత్రం కట్టుబడండి అంటూ చేసే సూత్రీకరణలు మేధోపరంగా బాగానే ఉంటాయి. కాని వారే అనే 'బూర్జువా, దోపిడీ వ్యవస్థ' అందుకు అంగీకరిస్తుందనుకోవటం, ఆ ప్రకారం రకరకాల చతురమైన తార్కిక వాదనలు చేయటం పూర్తి అవాస్తవికమైన బలహీనత. ముందు కాల్పులు విరమించండి, రాజ్యాంగ విషయాలు, ఇతర విషయాలు తర్వాత కూర్చుని మాట్లాడుకోవచ్చుననటం తమ అమాయకత్వమైనా కావాలి, హోంమంత్రి అమిత్ షా అమాయకుడని భావించటమైనా కావాలి. పైగా ప్రభుత్వంతో తాము సమాన స్కంధ స్థితిలో ఉన్నామనే అవాస్తవిక, స్వీయ భ్రమాత్మక ధోరణి కూడా మావోయిస్టుల ప్రకటనలలో కనిపిస్తున్నది. అటువంటి టేబుల్ కేంద్రం- నాగాల చర్చల వంటి సందర్భాలలో చూశాం. రాజశేఖరరెడ్డి ప్రభుత్వ కాలంలో చూశాం. ప్రస్తుతం పరిస్థితి మోదీ పాలనలో పలు విధాలుగా మారింది. పార్టీ కూడా అనేక విధాలుగా బలహీనపడింది. కనుక సమాన స్కంధత లేదు. మరొకవైపు ఆదివాసీల సమస్య తీవ్రత మారలేదు. వారి సమస్యలు, పార్టీ వైఫల్యాలు, కేంద్రం తీవ్ర వైఖరి అనే మూడింటి మధ్య చిక్కుకొని ఆదివాసీలు అనునిత్యం బలవుతున్నారు. వ్యవస్థకు బలి కావటం ఒకటైతే, కనీసం ఇటీవలి సంవత్సరాల విఫల ఉద్యమానికి బలి కావటం మరొకటిగా ఉంది. కో ఆర్డినేషన్ కమిటీ తన లేఖలో, ఆదివాసీలను చర్చల్లో భాగస్వాములు చేయాలనే ప్రతిపాదనను తెచ్చి మంచిపని చేసింది. కాల్పుల విరమణ ఒక కోణమైతే, అంతకన్న అనేక రెట్లు ముఖ్యంగా, ఆదివాసీలు సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యులు, వారికోసం కృషిచేస్తున్న మైదాన ప్రాంతాల ప్రముఖులూ మావోయిస్టు పార్టీకి సమాంతరంగా సమస్యలపై విడిగా ఒక అజెండాను, ఒక ఉమ్మడి బలమైన వేదికను రూపొందించుకొని గరిష్ఠ స్థాయిలో సాధించుకునేందుకు ప్రయత్నించగలిగితే ఉపయోగం ఉండగలదు. నక్సలైట్ ఉద్యమం ఒక దశ వరకు తన పోరాటాల ఒత్తిడితో ప్రభుత్వాల నుంచి ప్రజల కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా తగినన్ని సాధించిన మాట నిజం. కానీ, వివిధ కారణాల వల్ల ఆ దశ గడిచిపోయిందని గుర్తించాలి.

# సిందూర్ నిలిపివేతపై సందేహాలెన్నో



పహల్గాం ఉగ్రదాడి తర్వాత.. ఆ ఉగ్రదాడికి కారణమైన, ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలను పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పే ఉద్దేశంతో ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజల్లో ఎన్నో ఆశలను రేకెత్తించింది. ఉగ్రవాదులందరినీ మట్టుబెడతారని, తద్వారా పహల్గాంలో అమరులైన అమాయక పర్యాటకుల ఆత్మ శాంతిస్తుందని, ఉగ్ర స్థావరాలకు అడ్డాగా మారిన పాకిస్థాన్ నుంచి ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ స్వాధీనం చేసుకుంటుందని, తద్వారా భవిష్యత్తులో ఇక అక్కడి నుంచి ఉగ్రవాదుల చొరబాట్లు ఉండవని ప్రజలు భావించారు. సింధూ నది నీళ్లను ఆపివేసిన తర్వాత పాక్ కరువు కోరల్లో చిక్కుకొని కాళ్ల బేరానికి వస్తుందనే ప్రచారాలనూ దేశ ప్రజలు విశ్వసించారు. 1971లో బంగ్లా ఏర్పాటు చేసినట్టు బలుచిస్థాన్ ఏర్పాటువరకు మోదీ ప్రభుత్వం వెనుకడుగు వేయదని గాఢంగా నమ్మారు. దేశాన్నేలిన గత ప్రభుత్వాలు, పార్టీల చేతికానితనం వల్లే పాకిస్థాన్ రెచ్చిపోతుందని, నెహ్రూ తప్పిదం వల్లనే కశ్మీర్ సమస్య ఏర్పడిందని, ఇప్పుడు మోదీ పాక్‌కు బుద్ధి చెప్తాడని బీజేపీ ప్రచారం చేసింది. దానితో పాటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈసారి మోదీ కోసమైనా భారత్‌కు మద్దతు పలుకుతారని ప్రజలు నమ్మారు. అందుకే ఆపరేషన్ సిందూర్‌కు దేశ ప్రజలు మద్దతు తెలిపారు. ప్రతిపక్షాలు సైతం తమ రాజకీయ విభేదాలు, సైద్ధాంతిక వైరుధ్యాలను పక్కనబెట్టి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచాయి. వరల్డ్ బ్యాంక్ (ఐఎంఎఫ్) మన అభ్యంతరాన్ని పెడచెవిన పెట్టి పాక్‌కు అప్పు ఇవ్వడం ద్వారా ముందే సంకేతాలిచ్చింది. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం దౌత్యపరంగా విఫలమైంది. ఇక ఆపరేషన్ సిందూ ర్ జరిగిన మూడు రోజులు ఇస్లామాబాద్, కరాచీ, లాహోర్, ఫైసలాబాద్, గుజర్న్‌వాలా, పెశావర్, క్వెట్టా, రావల్పిండి, సియాల్కోట్, సర్గోద, బహావల్‌పూర్ వంటి పాక్‌లోని ప్రధాన పట్టణాలు మన సైన్యం చేసిన దాడులతో అతలాకుతలమయ్యా యి. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఎయిర్ బేస్ లులంచ్ ప్యాడ్‌లు అన్ని ధ్వంసమయ్యాయి. మన దేశం ఇన్ని విజయాలు సాధించిన తర్వాత అమెరికా ఒత్తిడితో కాల్పుల విరమణకు ఒప్పుకోవడం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏ శాంతి ఒప్పందం లేకుండా, ఉగ్రవాదులను అప్పగించకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకున్నారో దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పాలి. పక్కలో బల్లెం లాంటి పాకిస్థాన్ పీక పిసికే ఒక సువర్ణావకాశాన్ని అమెరికా ఒత్తిడికి తలొగ్గి మాత్రమే వదులుకున్నామా? అనేది దేశ ప్రజల ముం దున్న అతిపెద్ద ప్రశ్న. 1971లో కూడా పాకిస్థాన్‌కు మద్దతుగా దాడి చేస్తామని అమెరికా బెదిరించింది. ఆ బెదిరింపులను లెక్కచేయని ఇందిరా గాంధీ పాకిస్థాన్‌ను రెండు ముక్కలు చేయడాన్ని జనం ఇప్పుడు గుర్తు కు తెచ్చుకుంటున్నారు. ఈ కాల్పుల విరమ ణ కూడా మన దేశ ప్రధాని కాకుండా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో ప్రకటించడం యావత్ దేశానికే అవమానకరంగా ఉన్నది. ఆధునిక యుగంలో యుద్ధం ఎలా ఉన్నా దౌత్యనీతి, రాజనీతి ద్వారా మాత్రమే శత్రువును మన కాళ్ల దగ్గరికి తీసుకురాగలమని, ప్రజలను మతపరమైన భావోద్వేగాల కు గురిచేసి ఓట్లు దండుకున్నంత సులువుగా ప్రపంచ దేశాలు మనకు అండగా ఉంచుకోలేమని గుర్తెరగాలి. అంతేకాకుండా అమెరికా లాంటి దేశాలు తమ దేశ ప్రయోజనాలు, వ్యాపార ప్రయోజనాలకే పెద్దపీట వేస్తాయి కానీ, ఆలింగనాలకు మిత్రులైపోయి మనకు సహకరిస్తాయనుకోవడం అవివేకమే అవుతుంది. చరిత్రలో మనకంటే ముందు దేశా న్నేలిన ప్రధానులు, ప్రభుత్వాలు కూడా అప్పటి కాలమాన, దేశ అంతర్గత, అంతర్జాతీయ పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకున్నారు తప్ప బీజేపీ ప్రచారం చేసినట్టు వారికి ధైర్యం లేక కాదు, రాజనీతిజ్ఞత తెలువక కాదు. గత ప్రభుత్వాలను నిందించడం సులువే కానీ, ప్రభుత్వంలో ఉండి సంక్షోభాలు ఏర్పడినప్పుడు దేశాన్ని విజయం వైపు నడిపించడం అంత సులువు కాదన్న విషయాన్ని బీజేపీ నాయకులు, శ్రేణులు ఇకనైనా గమనించాలి. ఆపరేషన్ సిందూర్ విషయంలో అమెరికా జోక్యానికి అవకాశం ఇచ్చి మన దేశ అంతర్గత సమస్య అయిన కశ్మీర్ విషయంలో ఇతర దేశాలకు అవకాశం ఇచ్చినట్టయింది.

# రణ విరమణ ఎందుకు?



'ఒక్క సుముహూర్తాన ఉప్పొంగి భరతోర్వి' అన్నట్టుగా దేశం యావత్తు ఒకే మహదావేశమై పేనుకొని, మన సైన్యం శత్రు నిర్మూలనానికి సమస్త శస్త్రాస్త్రాలతో సమరోత్సాహంతో పూనుకొని అప్రతిహతంగా సాగిపోతుంటే హఠాత్తుగా విరమణ ఏమిటి? అమెరికా మధ్యవర్తిత్వమా? కాల్పుల విరమ ణా? తెల్లవార్లూ జరిపిన మధ్యవర్తిత్వంలో ఉభయపక్షాలు ఒప్పుకున్నాయట. ఇదీ అధ్యక్షుడు ట్రంప్ సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించిన మాట. ఈ మాట జాతి యావత్తునూ అవాక్కయ్యేలా చేసింది. ఇంతకూ కాల్పుల విరమణకు భారత్ ఎందుకు అంగీరించింది? దేశ ప్రజల్లో తీవ్ర తర్జన భర్జన. పహల్గాం ఉగ్ర ఘాతుకంతో సహనాన్ని కోల్పోయి న దేశం 'సమరమే' అని గర్జించింది. నేలరాలిన సిందూరం సాక్షిగా సైన్యం తుపానులా చెలరేగి శత్రు శిబిరాలను నిర్జించింది. ఇదొక చరిత్రాత్మకమైన సం దర్భం. భారత్ చర్యకు ఇంతకన్నా సానుకూల స్పం దన మరెన్నడూ రాదు. ఏ దేశమైనా తనకు పైచేయి గా ఉన్న తరుణంలో రణ విరమణకు సిద్ధమవుతుందా? అనేది దేశ ప్రజలను వేధిస్తున్న ఒక మహా ప్రశ్న. దేశమంతా ఒక్కతాటి మీదికి వచ్చి ఉన్మాదులను దునుమాడాలని, మరోసారి ఉగ్రవాదం తలెత్తకుండా కూకటివేళ్లతో సహా పెకిలించి వెయ్యమని ఆదేశించింది, ఆకాంక్షించింది. అదే సమయంలో శత్రుదేశమైన పాకిస్థాన్ కవ్వింపు కారణంగా సరిహద్దుల్లో ఘర్షణలు జరుగుతున్నాయి. ఇందులో ఒకదానిని మరొక దానినుంచి వేరుచేసి చూడటం సాధ్యం కాదనే ప్రజలు భావిస్తున్నారు. కకావికలమైపోయి శత్రువు అటూ ఇటూ పరుగులు తీస్తున్న సమయం ఇది. ఇంతకూ శత్రువులో పరివర్తన వచ్చిందా? మళ్లీ తన గడ్డ మీద ఉగ్రమూకలను పెంచిపోషించబోనని ఒప్పుకొన్నదా? తను చేసిన తప్పులకు అడ్డంగా దొరికిపోయినా శత్రువులో మార్పు రాలేదు. పైగా ఆ ధోరణి వీడను అని చాటి చెప్తున్న సందర్భం. అందుకు భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాక్ సైనికాధికారులు హాజరుకావడమే ఒక పెద్ద నిదర్శనం. శత్రువు మారలేదు. కథ కంచికి చేరలేదు. కానీ, ఇంతలో కాల్పుల విరమణా? అసలు ఈ అమెరికా మధ్యవర్తిత్వం అనేది ఎక్కడినుంచి వచ్చింది? సైన్యానికి చర్యలు తీసుకోవడంలో స్వేచ్ఛ ఇచ్చినట్టుగా కేంద్రం పదే పదే ప్రకటించిం ది. ఇప్పుడు సైనిక చర్య లక్ష్యసాధన దిశగా దూసుకుపోతుంటే హఠాత్తుగా కాల్పుల విరమణ అంటూ దానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఏమొచ్చిం ది? ఇలాంటి సందర్భాల్లో ఇజ్రాయెల్ లాంటి మరే ఇతర దేశమైనా ఇందుకు ఒప్పుకొంటుందా? అనేది ఆలోచించాల్సిన విషయం. పైచేయి సాధించడానికి అవకాశం వచ్చిన ప్రతీసారి ఏదోరకంగా బయటి శక్తులు అడ్డుపడి కాల్పుల విరమణో, మరోటో తెరమీదికి తెచ్చి మొత్తం వ్యవహారాన్ని ఒక కొలిక్కి రాకుండా మురగబెడుతున్నాయనే విసుగు దేశంలో ఎప్పటినుంచో ఉన్నది. ఈసారి మరీ దారుణం ఏమిటంటే ట్రంప్ మనకు 'కామన్ సెన్స్' ఉందని కితాబిచ్చి మరీ భారత్, పాక్‌లను ఒకే గాటన కట్టడం! ప్రస్తుతం సైనికాధికారుల (డీజీఎంవో) స్థాయిలో కాల్పుల విరమణకు సంబంధించిన విధివిధానాల గురించిన చర్చలు జరుగుతున్నట్టుగా వార్తలు వెలుగుతున్నాయి. ఇవి సైనిక కార్యాచరణకే పరిమితం. కానీ, రాజకీయ లక్ష్యం అనేది ఒకటి ఉంటుంది. అంటే, ఈ సైనిక చర్య ప్రారంభించడానికి వెనుక గల భారతదేశపు ఆకాంక్ష మాటేమిటనేది ఎవరూ మరిచిపోరాదు. నిజమే, కశ్మీర్ అనేది దీర్ఘకాలికమైన వ్యవహారమే. కానీ, ఆపరేషన్ సిందూర్‌కు తక్షణ కారణం పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలు పన్నిన పహల్గాం కుట్రే కదా! అవి మొత్తంగా ధ్వంసమైనట్టుగా, అదే సమయంలో పాకిస్థాన్ ఇంకెప్పుడూ ఉగ్రవాదులను పెంచి పోషించబోనని హామీ ఇచ్చినట్టుగా ఎక్కడైనా సూచనలు కనిపించాయా అంటే అవేమీ లేవు. ఇవాళ భారత ప్రజల మనసులను వేధిస్తున్న సంగతి ఇదే. కేంద్ర ప్రభుత్వం అమెరికా మధ్యవర్తిగా వచ్చినంత మాత్రాన ఎందుకు ఒప్పుకోవాలి? తనకున్న పైచేయి పరిస్థితిని ఎందుకు వదులుకోవాలి? అనేది ఇక్కడ కీలక విషయంగా నిలిచింది. భారత్‌లో సైన్యాన్ని నడిపించేది ఎప్పటికైనా పౌర నాయకత్వమే. కాకపోతే ఆ పౌర నాయకత్వం సైన్యాన్ని ప్రయోగించినందుకు ఆశించిన ఫలితాన్ని పొందిందా? చరిత్రలో ఇలాంటి అవకాశాలు కొన్నిసార్లే లభిస్తాయి. వాటిని ఎలా అందిపుచ్చుకున్నామనేది నాయకత్వ ప్రతిభకు గీటురాయి గా ఉంటుంది. ఈ నేపథ్యంలో కనీసం పాక్ నుంచి విస్పష్టమైన హామీలైనా పొందామా అనేది ప్రస్తుత నేపథ్యంలో ప్రశ్నార్థకమైపోయింది.'ఒక్క సుముహూర్తాన ఉప్పొంగి భరతోర్వి' అన్నట్టుగా దేశం యావత్తు ఒకే మహదావేశమై పేనుకొని, మన సైన్యం శత్రు నిర్మూలనానికి సమస్త శస్త్రాస్త్రాలతో సమరోత్సాహంతో పూనుకొని అప్రతిహతంగా సాగిపోతుంటే హఠాత్తుగా విరమణ ఏమిటి? అమెరికా మధ్యవర్తిత్వమా? కాల్పుల విరమ ణా? తెల్లవార్లూ జరిపిన మధ్యవర్తిత్వంలో ఉభయపక్షాలు ఒప్పుకున్నాయట. ఇదీ అధ్యక్షుడు ట్రంప్ సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించిన మాట. ఈ మాట జాతి యావత్తునూ అవాక్కయ్యేలా చేసింది. ఇంతకూ కాల్పుల విరమణకు భారత్ ఎందుకు అంగీరించింది? దేశ ప్రజల్లో తీవ్ర తర్జన భర్జన. పహల్గాం ఉగ్ర ఘాతుకంతో సహనాన్ని కోల్పోయి న దేశం 'సమరమే' అని గర్జించింది. నేలరాలిన సిందూరం సాక్షిగా సైన్యం తుపానులా చెలరేగి శత్రు శిబిరాలను నిర్జించింది. ఇదొక చరిత్రాత్మకమైన సం దర్భం. భారత్ చర్యకు ఇంతకన్నా సానుకూల స్పం దన మరెన్నడూ రాదు. ఏ దేశమైనా తనకు పైచేయి గా ఉన్న తరుణంలో రణ విరమణకు సిద్ధమవుతుందా? అనేది దేశ ప్రజలను వేధిస్తున్న ఒక మహా ప్రశ్న. దేశమంతా ఒక్కతాటి మీదికి వచ్చి ఉన్మాదులను దునుమాడాలని, మరోసారి ఉగ్రవాదం తలెత్తకుండా కూకటివేళ్లతో సహా పెకిలించి వెయ్యమని ఆదేశించింది, ఆకాంక్షించింది. అదే సమయంలో శత్రుదేశమైన పాకిస్థాన్ కవ్వింపు కారణంగా సరిహద్దుల్లో ఘర్షణలు జరుగుతున్నాయి.

# వంచన సరికాదు!



2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అలవికానీ హామీలు ఇచ్చింది. వాటిలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో చేయించిన వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రధానమైనది. ఇందులో రుణమాఫీ, రైతు భరోసా, క్వింటాల్ వడ్లకు రూ.500 బోనస్ వంటివి ఎన్నో ఉన్నాయి. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం పూర్తయినా ఈ హామీలు అమలుకు నోచుకోకపోవడమే విడ్డూరం. రుణమాఫీ వంటి హామీని అమలు చేశామని గొప్పలకు పోతున్న కాంగ్రెస్ పార్టీ దాని అమలు కోసం తెచ్చిన జీవోలో మాత్రం పారదర్శకతను పాతర పెట్టింది. ఆ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం సేద్యం చేసిన రైతులందరికీ పట్టాదారు పాసు పుస్తకం ఆధారంగా రూ.2 లక్షల రుణమాఫీ అందాలి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలో రేషన్‌కార్డు లేకపోయినా, కుటుంబంలో ఒక చిరుద్యోగి ఉన్నా, పింఛన్‌దారున్నా రుణమాఫీ వర్తించదని ప్రభుత్వం విడుదల చేసిన జీవో సారాంశం. ఇలాంటి అర్థం పర్థం లేని నిబంధనల అమలు పేరుతో చాలామంది రైతులకు రుణమాఫీ అమలు కాలేదు. కొంతమందికి మాఫీ అయినా అది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం శోచనీయం. అంతేకాదు, రుణమాఫీ జాబితాలో అవకతవకలు చోటుచేసుకోవడంతో, తర్వాత ఆ జాబితాను వెబ్‌సైట్ నుంచి తొలగించారు. అయితే, రాష్ట్ర రైతాంగం ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనే ఆశతో ఎదురుచూడటం కారణంగా ఇటు రుణమాఫీ కాక, అటు వడ్డీలు, అపరాధ వడ్డీలు కలిసి ఇప్పుడు రుణం తడిసి మోపెడైంది. ఇదిలా ఉంటే రూ.2 లక్షలకు పైగా ఉన్న రైతులు నిబంధనల ఉచ్చులో చిక్కుకున్నారు. మాఫీ కాని ఈ రైతులు దాదాపు 25 శాతం ఉంటారు. కొన్ని గ్రామాల్లో ఆ శాతం ఇంకొంచెం ఎక్కువగానే ఉన్నది. ఎన్నికల ప్రచారంలో భాగం గా అటు రాహుల్‌గాంధీ, ఇటు రేవంత్ రెడ్డి వంటి కాంగ్రెస్ పెద్దల వాగ్దానాలను నమ్మి అప్పు చెల్లించని, అప్పు తెచ్చుకున్న రైతులకు వడ్డీలు, అపరాధ వడ్డీలు వెరసి భారమవుతున్నాయి. వారి పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. ఖరీఫ్ సీజన్‌లో రైతుబంధు రాకపోయినా, కనీసం రుణమాఫీ అయినా వస్తుందని ఎంతోమంది రైతులు ఆశపడ్డారు. అందుకే రైతు భరోసా రూ.15 వేలు అని చెప్పి, రూ.12 వేలకు కుదించి అమలుచేసినా రైతులు రుణమాఫీని దృష్టిలో పెట్టుకొని పెద్దగా ఇబ్బంది పడలేదు. కానీ, రేవంత్ ప్రభుత్వం మూడున్నర ఎకరాల లోపున్న రైతులకే ఇప్పటివరకు భరోసా వేయడం ఆక్షేపణీయం. రైతు భరోసా సేద్యం లేని భూములకు తొలగించినా ఫర్వాలేదు? కానీ, వ్యవసాయ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా అనేకమంది రైతులకు రైతుభరోసా అందడం లేదు. ఒక సర్వే నెంబర్ బ్లాక్ చేస్తే కొన్నిచోట్ల ఆ సర్వే నెంబర్‌లోని సేద్యం చేసే మొత్తం భూమికి రైతు భరోసా అందలేదు. గతంలో రైతుబంధు పడిన ప్రతీసారి సంబంధిత రైతు ఫోన్‌కు ప్రభు త్వం తరఫున మెసేజ్ వచ్చేది. ఇప్పుడలాంటి పరిస్థితే లేదు. దీంతో ప్రభుత్వం, అధికారుల మధ్య సమన్వయం లోపం ఏమైనా ఉన్నదేమోనన్న అనుమానాలు రైతుల్లో రేకెత్తుతున్నాయి. ఇక రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది కౌలు రైతులను రైతు భరోసాలో ఎక్కడా పరిగణనలోకి తీసుకోలేదు. ఇక ధరణి వెబ్‌సైట్‌లో దొర్లిన తప్పులను సరిదిద్దడమనే అంశం ప్రధానమైనది. ఈ విషయంలో రెవెన్యూ శాఖ అనేక సమావేశాలు పెట్టి రైతుల నుంచి చాలా సమాచారం సేకరించింది. ఒక కమిటీ కూడా వేసి నివేదిక తీసుకున్నది. ఎప్పుడో, నిజాం కాలం నాడు ఇచ్చిన సర్వే నెంబర్లనే ఆధునిక ప్రభుత్వాలు వాడుతూ వచ్చాయి. అవే సర్వే నెంబర్లకు అక్షరాలు, అంకెలు, బై నెంబర్లను ఇచ్చి కాలం వెళ్లదీస్తున్నారే తప్ప సమగ్ర సర్వే జరిపి కొత్త నెంబర్లు ఇవ్వలేదు. భూమి పొజిషన్ ఉన్న రైతుకు రికార్డులో భూమి లేదు, రికార్డులో భూమి ఉన్న రైతు ప్రస్తుతం ఆ భూమి పొజిషన్‌లో లేదు. ఇలా చాలా సమస్యలున్నాయి. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'భూ మాత' వెబ్‌సైట్ పైలట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాల్లో కార్యరూపం దాల్చిందే తప్ప పూర్తిస్థాయిలో అమలుకావడం లేదు. తద్వారా రైతుల భూములకు రక్షణ కరువైంది. గ్రామస్థాయిలో పలుకుబడి ఉన్న రాజకీయ నాయకుల హస్త లాఘవం ఈ భూముల విషయంలో పనిచేస్తున్నది. ఫలితంగా రైతులు తమ భూములు తాము సాగు చేసుకోవడం కోసం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు దాపురించాయి. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వాగ్దానం చేసిన విధంగా సమగ్ర భూ సర్వే ద్వారా రైతుల భూములను స్థిరీకరించాలి. అంతేకాదు, రుణమాఫీ, రైతు భరోసా విషయంలో భేషజాలకు పోకుండా రైతులకు సరైన న్యాయం చేయాలి.

# దీర్ఘకాలిక భాషా విధానం కావాలె



తెలుగు మన మాతృభాష. అయినా, ఇతర భాషలకు దక్కే గౌరవం మన మాతృభాషకు దక్కడం లేదని తెలంగాణ హైకోర్టు జడ్జి ఒకరు ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా వారు తమిళంలోనే మాట్లాడుతారు. కానీ, ఇక్కడేమో ఆంగ్లంలో మాట్లాడినవారికే ఎక్కువ గౌరవం ఇస్తారు. ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసినవారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలి. తెలుగు మూల్యాంకనం చేసేవారి ప్రావీణ్యం, ప్రాతిపదిక ఏమిటో చెప్పాలని టీజీపీఎస్సీని ఈ సందర్భంగా ఆదేశించారు. భాష బోధనలో పిల్లలు సాహిత్య, సామాజిక, సాంఘిక, నైతిక విలువలు, చక్కటి సంభాషణా నైపుణ్యం, సమాచార లేఖనా నైపుణ్యం అలవడుతాయి. మాతృభాష బోధనలో అర్థవంతమైన నైపుణ్యం, సృజనాత్మకత, ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం, దేశభక్తి వంటివి అలవడుతాయి. మాతృభాష నైపుణ్యం, ఇతర భాషల విధానం పట్ల ప్రజలు, ప్రభుత్వాల తీరుకు గ్రూప్-1 సంఘటన ఒక నిదర్శనం. భావ, జ్ఞాన ప్రసారానికి భాష వాహికగా ఉంటుంది. ఒక జాతి మనుగడ భాషపైనే ఉంటుంది. ప్రజల వ్యవహారంలో, విద్య ద్వారా భాష ప్రధానంగా కాపాడబడుతుంది. ప్రజల భాష ముఖ్యంగా వారి జీవన వ్యవహారంలో, సంస్కృతి, నాగరికత, వారి నిత్య కార్యకలాపాలు, విజ్ఞాన, సారస్వతం, కళల్లో నిక్షిప్తమై ఉంటుంది. దీన్ని వారసత్వంగా తర్వాతి తరానికి అందజేయబడుతుంది. మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దేది విద్య. అలాంటి విద్యకు భాష జ్ఞాన వాహకంగానే పరిమితం కాదు, సృజనకు తోడ్పడే అతి ముఖ్యమైన సాధనం. ప్రహ్లాదుడు 'సారమెల్ల చదివితి తండ్రీ' అన్నట్టుగా మాతృభాషలో విద్యను అభ్యసించడం ద్వారా జ్ఞాన సముపార్జనతో పాటుగా అర్థవంతమైన అభ్యసన సాధ్యమవుతుంది. ప్రాచీన కాలం నుంచి ఇప్పటివరకు ప్రజల భాషకు తగిన గౌరవం లభించడం లేదు. భాష బహిరంగమైన విద్య ఒకప్పుడు రహస్యంగా దాచిపెట్టబడింది. ఆధునిక కాలంలో విద్య అందరికీ లభించే సమయానికి ప్రపంచ భాషలు మనుషుల మధ్య అనేక అంతరాలను సృష్టిస్తున్నాయి. మరీ ముఖ్యంగా గత అర్ధ శతాబ్దంలో తీవ్ర మార్పులు వచ్చాయి. డెబ్బయ్యవ దశకం వరకు ఉర్దూ మాధ్యమంలో చదువు కొనసాగింది. తర్వాత తెలుగు మాధ్యమ పాఠశాలలు వచ్చాయి. 2012 తర్వాత ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ మోడల్ స్కూళ్లతో ప్రభుత్వం విద్యను పరిచయం చేసింది. ఇప్పుడు దాదాపుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఆంగ్ల మాధ్యమంలోనే ఉన్నాయి. అంటే, ఒక తరం చదివిన చదువు తర్వాతి తరానికి ఉపయోగపడటం లేదు. ఇది ప్రభుత్వాలు తీవ్రంగా ఆలోచించాల్సిన విషయం. దీర్ఘకాలిక ప్రణాళిక కలిగిన విద్యాప్రణాళిక సమాజానికి శ్రేయస్కరంగా ఉంటుంది. ఆంగ్ల మాధ్యమం లేదా ఇతర భాషలను నేర్చుకోవడమనేది ఐచ్ఛికంగా ఉన్నప్పటికీ.. విద్య, ఉపాధి, సామాజిక గౌరవం మూలంగా ప్రజలు మాతృభాషకు గౌరవం ఇవ్వడం లేదు. ఇది దీర్ఘకాలికంగా సమాజాన్ని గుణాత్మక దోషం వైపు నడిపించే అంశంగా పరిగణించాలి. ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగడమే వివేకం అంటారు. తెలుగు భాష పరిస్థితి ఇప్పుడు అధోగతికి చేరుతుందన్నది భాషావేత్తల ఆందోళన. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా జరిగాయి. ప్రథమ భాషగా 12వ తరగతి వరకు తెలుగును తప్పనిసరి చేయాలనుకున్నా వివిధ కారణాల వల్ల 10వ తరగతి వరకు మాత్రమే పరిమితం చేస్తూ పాలనాపర నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ విద్యలో ద్వితీయ భాషగా తెలుగు స్థానంలో సంస్కృత భాష ప్రవేశపెట్టడం గురించి భాషావేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. వారి ఆవేదన, ప్రజల ఆవేదన అర్థవంతమైనది. భావి సమాజానికి విద్య ఒక్కటే చాలదు. విలువలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, విలువలు గల సమాజ నిర్మాణానికి మాతృభాష అభ్యసనం తప్పనిసరి. ఇక్కడ సమాజం ఆలోచించాల్సింది ఉంది. ఎలాగూ విద్య మాధ్యమం ఆంగ్లభాషలోనే ఉన్నది. మాతృభాష ఒక విషయంగా కూడా చదవకపోతే వారు ఆత్మవిశ్వాసంతో ఎలా జీవించగలుగుతారు. భావ వ్యక్తీకరణ ఎలా చేయగలుగుతారు. సమాజంలోని సంక్లిష్టతలను, జీవిత సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో ఆలోచించాలి. ఇంటర్మీడియట్ స్థాయిలో పిల్లలు కౌమార దశలో ఉంటారు. వారికి మాతృభాష తెలుగు తప్పనిసరి. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం '14,130' మంది సంస్కృతం మాట్లాడుతున్నారు. భారతదేశంలో సంస్కృత భాష సాహిత్యపరంగా నిద్రాణమై ఉన్నది. ప్రజల వాడుక పరంగా మృత భాషగా ఉన్నది. మెకాలే మినిట్ ఆన్ ఎడ్యుకేషన్ కీలక విద్యాపత్రంతో భారతదేశంలో ఆంగ్లేయ విద్యా విధానాన్ని అమలు చేయడంతో ఆంగ్ల విద్యా బోధనకు పునాది, సంస్కృత భాషకు సమాధి కట్టబడింది. వలస పాలనలో పరిపాలనా భాషగా ఆంగ్లం ప్రోత్సహించబడింది. అప్పటివరకు భారతీయ విద్యాబోధనలో ఉన్న సంస్కృతం, అరబిక్, పర్షియన్ భాషలు కనుమరుగయ్యాయి. తెలుగు భాషకకు సంస్కృత భాషతో సమానమైన ప్రాచీన హోదా గుర్తింపు, రాజ్యాంగ గుర్తింపు ఉన్నది. ఆధునిక, సాంకేతిక ఉపకరణాలన్నీ చక్కగా తెలుగును ధరించాయి. కృత్రిమమేధ సైతం తెలుగు భాషను చక్కగా అర్థం చేసుకుంటున్నది. మారగలిగే స్వభావవం ఉన్న భాష ఎప్పటికీ నిలబడగలుగుతుంది. సులువుగా వ్యాప్తిచెందుతుంది. ఆధాన ప్రధానాలతో తెలుగు భాష చక్కగా విస్తరించి, 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో అధిక జనాభా మాట్లాడే భాషల్లో హిందీ, బెంగాలీ తర్వాత 2వ స్థానంలో ఉన్నది. తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి ఇంటర్మీడియట్ బోర్డును 1971లో స్థాపించారు. విద్యార్థులకు ప్రథమ భాషగా ఆంగ్లం, ద్వితీయ భాషగా తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్, ఫ్రెంచ్, తమిళం, కన్నడ, ఒరియా, మరాఠి.. తృతీయ భాషగా ఆప్షనల్ సబ్జెక్ట్స్ ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే తెలంగాణలో తెలుగు ద్వితీయ భాషగా, ఆప్షనల్ భాషగా విద్యార్థులు ఎంపిక చేసుకోవడమేమిటని చాలాకాలంగా విద్యావేత్తలు, మాతృ భాషాభిమాన సంస్థలు, వ్యక్తులు ఆందోళనను వ్యక్తంచేస్తూనే ఉన్నారు. అయినా విద్యావిధానం, ఉపాధి అవకాశాలు, తల్లిదండ్రుల ఆశల పేరుతో ఇన్నాళ్లు నెట్టుకొచ్చారు

# కరాచీ బేకరీ యజమాని ఎవరు పాకిస్తాన్‌తో సంబంధం ఏంటి




భారతదేశం - పాకిస్తాన్ విభజన విషాదాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఖాన్‌చంద్ రామ్నాని తన నలుగురు కుమారులతో కలిసి పాకిస్తాన్‌లోని సింధ్ నుండి హైదరాబాద్‌కు వచ్చారు. అతనికి సింధ్‌లో ఆహారం, బేకరీ వ్యాపారం ఉండేది. భారతదేశానికి వచ్చేటప్పుడు అతను కరాచీ నగరం.. పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితి మొత్తం ప్రపంచంలో కలకలం సృష్టించింది. ఈ ఉద్రిక్తత వేడి హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో ఉన్న కరాచీ బేకరీకి కూడా చేరింది. పాక్- భారత్ మధ్య యుద్ధం నేపథ్యంలో నిరసనకారులు బేకరీ పేరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే బేకరీ పేరు మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కరాచీ బేకరీ నిరసనలను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. అంతకుముందు 2019లో పుల్వామా దాడి సమయంలో ఈ బేకరీ కూడా ధ్వంసమైంది. ఇంతకీ కరాచీ బేకరీ పేరు మీద ఎందుకు గొడవ జరుగుతోంది? దానికి పాకిస్తాన్ తో ఏదైనా సంబంధం ఉందా? దాని యజమాని ఎవరు? పూర్తి వివరాలు తెలుసుకుందాం.

**విభజన ద్వారా బేకరీ పునాది:**

1947 విభజన సమయంలో భారతదేశం పాకిస్తాన్ విభజన విషాదాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఖాన్‌చంద్ రామ్నాని తన నలుగురు కుమారులతో కలిసి పాకిస్తాన్‌లోని సింధ్ నుండి హైదరాబాద్‌కు వచ్చారు. అతనికి సింధ్‌లో ఆహారం, బేకరీ వ్యాపారం ఉండేది. భారతదేశానికి వచ్చేటప్పుడు అతను కరాచీ నగరం జ్ఞాపకాలను, కొన్ని ప్రత్యేక వంటకాలను తనతో తీసుకువచ్చాడు. ఈ జ్ఞాపకాలకు గౌరవసూచకంగా అతను హైదరాబాద్‌లోని తన దుకాణానికి 'కరాచీ బేకరీ' అని పేరు పెట్టాడు. 1953లో ఖాన్‌చంద్ హైదరాబాద్‌లోని మొజంజాహీ మార్కెట్‌లో కరాచీ బేకరీకి పునాది వేశారు. ఈ బేకరీ పేరు పాకిస్తాన్‌లోని కరాచీ నగరం నుండి ప్రేరణ పొందింది. కానీ దీనిని ఒక భారతీయ కుటుంబం నిర్వహిస్తోంది.

**వ్యాపారం విస్తరణ:**

ఈ సింధీ వ్యాపారవేత్త ఖాన్‌చంద్ రామ్నాని 1960లలో క్రమంగా తన వ్యాపారాన్ని విస్తరించాడు. అతను చేతితో తయారు చేసిన స్వీట్స్, ఉస్మానియా బిస్కెట్లను అమ్మడం ప్రారంభించాడు. ఇది హైదరాబాద్ ప్రజలకు ఇష్టమైనవిగా మారాయి. ప్రారంభంలో అతను టోకు వ్యాపారుల నుండి బేకరీ ఉత్పత్తులను కొనుగోలు చేసి అమ్మేవాడు. కానీ తరువాత అతను తన సొంత ఉత్పత్తులను తయారు చేయడం ప్రారంభించాడు. 2007లో రామ్నాని కుటుంబం నగరంలోని సంపన్న ప్రాంతమైన బంజారా హిల్స్‌లో రెండవ శాఖను ప్రారంభించింది. తరువాత ఖాన్‌చంద్ కుమారుడు లేఖరాజ్, రామ్నాని కుటుంబంలోని ఇతర సభ్యులు ఈ బేకరీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపించారు. ప్రస్తుతం బేకరీ యజమానులు రాజేష్, హరీష్ రామ్నాని.

**అనేక నగరాల్లో అవుట్‌లెట్‌లు:**

కరాచీ బేకరీకి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై సహా అనేక నగరాల్లో శాఖలు ఉన్నాయి. మీడియా నివేదికల ప్రకారం, దీనికి హైదరాబాద్‌లోనే 24 అవుట్‌లెట్‌లు ఉన్నాయి. ఈ బేకరీలోని పండ్లు, ఉస్మానియా బిస్కెట్లు అత్యంత ప్రసిద్ధి చెందాయి. దీని ఉత్పత్తులు , కెనడా, , ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సింగపూర్, గల్ఫ్ దేశాలతో సహా 20 కి పైగా దేశాలలో కూడా అమ్ముడవుతున్నాయి.

# చాలా రోజుల తర్వాత ఓ అద్భుతం మిస్సైళ్లలా దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్ సూచీలు

చాలారోజుల తర్వాత ఓ అద్భుతం.. కొన్నాళ్లపాటు పడడం తప్పు.. పైపైకి దూసుకొచ్చిన సందర్భాలు చాలా తక్కువ.. అలాంటిది ఇవాళ స్టాక్ మార్కెట్ ఊహించని స్థాయిలో ఆకాశంలోకి దూసుకెళ్లింది.. స్టాక్ మార్కెట్ సూచీలు మిస్సైళ్లలా దూసుకెళ్లాయి. 2024 డిసెంబర్ 16 తర్వాత బెంచ్ మార్క్ సూచీలను చేర చాలారోజుల తర్వాత ఓ అద్భుతం.. కొన్నాళ్లపాటు పడడం తప్పు.. పైపైకి దూసుకొచ్చిన సందర్భాలు చాలా తక్కువ.. అలాంటిది ఇవాళ స్టాక్ మార్కెట్ ఊహించని స్థాయిలో ఆకాశంలోకి దూసుకెళ్లింది.. స్టాక్ మార్కెట్ సూచీలు మిస్సైళ్లలా దూసుకెళ్లాయి. ఇవాళ స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 2వేల 9వందల 75 పాయింట్లు పెరిగి 82వేల 429 పాయింట్ల దగ్గర ఆగింది. ఇటు నిఫ్టీ చూస్తే కనివినీ ఎరగని రేంజ్‌లో 9వందల 16 పాయింట్లు పెరిగి 24వేల 924 పాయింట్ల దగ్గర ఆగింది. మదుపర్ల సంపద ఇవాళ ఒక్కరోజే 16లక్షల కోట్లు పెరిగింది. 2024 డిసెంబర్ 16 తర్వాత బెంచ్ మార్క్ సూచీలను చేరువ అవ్వడం మళ్లీ ఇదే ఫస్ట్‌టైమ్. దీంతో ఇన్వెస్టర్లు ఆనందంలో మునిగిపోయారు.. మదుపర్లు లక్షల కోట్లు పోగొట్టుకున్నారని ఈ మధ్యకాలంలో తరచువిన్నాం. కానీ ఇవాళ ఒక్కరోజే ఇన్వెస్టర్ల సంపద 16లక్షల కోట్లు పెరిగి.. మొత్తం సంపద 4వందల 32లక్షల కోట్లకు చేరింది.

**అసలు ఈ బుల్ రన్ ఎందుకు కొనసాగింది అనేది విశ్లేషిస్తే.. నాలుగు అంశాలు కనిపిస్తున్నాయి.**



అమెరికా-చైనా టారిఫ్‌వార్‌కి బ్రేక్ పడడం

ఇండియా-పాక్ బోర్డర్ టెన్షన్స్ తగ్గడం.. కాల్పుల విరమణ ఒప్పందం..

ఫారిన్ ఇన్వెస్టర్లు మళ్లీ ఎంట్రీ ఇవ్వడం

షార్ట్ కవరింగ్ స్టార్ట్ అవ్వడం

అసలు ఇవాళ మార్కెట్ ఎందుకు దూసుకెళ్లింది?.. ఈ ఎగబాకడం కేవలం ఊరింపా.. కొనసాగుతుందా? ఇంతకీ ఇదే జోష్ కంటిన్యూ అవుతందా. లేదంటే ఇవాళ ఒక్కరోజే మార్కెట్లు ఊరించాయా? అనేది చర్చనీయాంశంగా మారింది అయితే.. మరికొన్ని రోజులు ఆశజనకంగానే ఉంటుందని స్టాక్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# క్రెడిట్ కార్డుపై గడువు తేదీ ఎందుకు ఉంటుంది అంటే ఏమిటి




గడువు తేదీ కారణంగా క్రెడిట్ కార్డ్ ఎప్పటికప్పుడు కొత్త భద్రతా లక్షణాలతో అప్‌డేట్ చేయబడుతుంది. దీనివల్ల హ్యాకర్లు కార్డు వివరాలను దొంగిలించడం కష్టమవుతుంది. మాగ్నెటిక్ స్ట్రిప్, చిప్ మొదలైన క్రెడిట్ కార్డు భౌతిక స్థితికి ఒక పరిమితి ఉంది. అందువల్ల కొన్ని.. డిజిటల్ విప్లవ యుగంలో క్రెడిట్ కార్డ్ అత్యంత ముఖ్యమైన చెల్లింపు సాధనాల్లో ఒకటిగా ఉద్భవించింది. అది ముఖ్యమైన బిల్లు చెల్లించడం అయినా లేదా షాపింగ్‌కు వెళ్లడం అయినా. కానీ మీ క్రెడిట్ కార్డులోని 15 లేదా 16 అంకెల సంఖ్య వాస్తవానికి ఏమిటో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఇవి కేవలం యాదృచ్ఛిక సంఖ్యలు కాదు. దీనిలోని ప్రతి అంకె కొంత నిర్దిష్ట సమాచారాన్ని తెలియజేస్తుంది. అదేవిధంగా గడువు తేదీ, వాటి స్వంత ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి.

**ఎయిర్‌టెల్ దిమ్మదిరిగే ప్లాన్.. రూ.399కే బ్రాడ్‌బాడ్, టీడీహెచ్ సేవలు!**

క్రెడిట్ కార్డుల సంఖ్యను ఎలా నిర్ణయిస్తారు?

క్రెడిట్ కార్డ్ నంబర్ మూడు భాగాలుగా విభజించారు. దీన్ని వివరంగా అర్థం చేసుకుందాం:

పాక్‌పై విధ్వంసం సృష్టించిన బ్రహ్మోస్ క్షిపణి ఖరీదు ఎంతో తెలుసా?

1. జారీచేసేవారి గుర్తింపు సంఖ్య

క్రెడిట్ కార్డ్ నంబర్‌లోని మొదటి 6 నుండి 8 అంకెలను (బ్యాంక్ గుర్తింపు సంఖ్య) అంటారు. ఇవి కార్డు జారీ చేసిన బ్యాంకు లేదా ఆర్థిక సంస్థను గుర్తిస్తాయి. దీని ద్వారా క్రెడిట్ కార్డ్ బ్యాంక్ లేదా ఏదైనా ఇతర బ్యాంకు జారీ చేసిందో లేదో సులభంగా తెలుసుకోవచ్చు.

2. ఖాతా సంఖ్య

తదుపరి అంకెలు కార్డుదారుడి ఖాతా ప్రత్యేక గుర్తింపు. ఈ భాగం లావాదేవీ సంబంధిత వ్యక్తి ఖాతా నుండి మాత్రమే జరుగుతుందని నిర్ధారిస్తుంది. భద్రతా పరంగా ఇది చాలా ముఖ్యమైన సంఖ్య అవుతుంది.

3. అంకెను తనిఖీ చేయండి:

చివరి అంకెను 'చెక్ డిజిట్' అంటారు. ఇది ప్రత్యేక గణిత అల్గోరిథంలను ఉపయోగించి పూర్ణ సంఖ్య చెల్లుబాటును తనిఖీ చేస్తుంది. నకిలీ కార్డు నంబర్లను గుర్తించకుండా నిరోధించడం దీని ఉద్దేశ్యం.

గడువు తేదీ ఎందుకు ముఖ్యమైనది?

ప్రతి కార్డుపై విధానంలో గడువు తేదీ ఉంటుంది. ఈ తేదీ తర్వాత కార్డు చెల్లదు. ఆ తర్వాత కార్డుదారుడు బ్యాంకు నుండి కొత్త కార్డు తీసుకోవాలి. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి గడువు తేదీ కారణంగా క్రెడిట్ కార్డ్ ఎప్పటికప్పుడు కొత్త భద్రతా లక్షణాలతో అప్‌డేట్ చేయబడుతుంది. దీనివల్ల హ్యాకర్లు కార్డు వివరాలను దొంగిలించడం కష్టమవుతుంది. మాగ్నెటిక్ స్ట్రిప్, చిప్ మొదలైన క్రెడిట్ కార్డు భౌతిక స్థితికి ఒక పరిమితి ఉంది. అందువల్ల కొన్ని సంవత్సరాల వరకు కార్డును పని చేసేలా ఉంటుంది.

**ఆన్‌లైన్ భద్రత**

క్రెడిట్ కార్డు వెనుక భాగంలో (కార్డ్ వెరిఫికేషన్ వాల్యూ) లేదా (కార్డ్ వెరిఫికేషన్ కోడ్) అని పిలువబడే మూడు అంకెల కోడ్ ఉంటుంది. ఈ కోడ్ ఆన్‌లైన్ లావాదేవీలలో కార్డు భౌతిక ఉనికిని ధృవీకరిస్తుంది. కార్డు మాగ్నెటిక్ స్ట్రిప్ లేదా చిప్‌లో నిల్వ చేయలేరు. అందువల్ల దానిని దొంగిలించడం కష్టం. అందుకే ఆన్‌లైన్ చెల్లింపుల సమయంలో తప్పనిసరి అని అడుగుతారు. తద్వారా సైబర్ నేరస్థుడు ఆన్‌లైన్ వివరాలను దొంగిలిస్తే, అతనికి తెలియకుండా ఉంటుంది

# బైక్ టైర్లను ఎప్పుడు మార్చాలి ఈ 5 సంకేతాలతో అలర్ట్ అవ్వండి

సగటున కొన్ని కిలోమీటర్లు నడిచిన తర్వాత బైక్ టైర్లను మార్చాలి. అయితే, రోడ్డు పరిస్థితులు, ట్రాఫిక్, రైడింగ్ విధానం, వాతావరణం వంటి అంశాలు ఈ దూరాన్ని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. అనేక ఇతర అంశాలు కూడా దీనిని ప్రభావితం చేయవచ్చు. చాలా సార్లు.. ప్రతి ఒక్కరికి బైక్ ఉంటుంది. కానీ బైక్ బాగోగులు చూడటం కూడా చాలా ముఖ్యం. ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించడం, టైర్ల పరిస్థితిని గమనించడం చాలా ముఖ్యం. చాలా మంది బైక్ టైర్లు పూర్తిగా ఆరిగిపోయినా అలాగే నడుపుతుంటారు. బైక్ గ్రిప్, బ్రేకింగ్, బ్యాలెన్స్, మైలేజ్ అన్నీ టైర్ల స్థితిపై ఆధారపడి ఉంటాయి. తరచుగా ప్రజలు ఇంజిన్ ఆయిల్ మారుస్తారు. సర్వీసింగ్ చేయించుకుంటారు. కానీ టైర్లు పూర్తిగా అరిగిపోయే వరకు లేదా పగిలిపోయే వరకు వాటిని మార్చకుండా ఉంటారు.

**బైక్ టైర్లను ఎప్పుడు మార్చాలి?**

సగటున 25,000 నుండి 30,000 కిలోమీటర్లు నడిచిన తర్వాత బైక్ టైర్లను మార్చాలి. అయితే, రోడ్డు పరిస్థితులు, ట్రాఫిక్, రైడింగ్ విధానం, వాతావరణం వంటి అంశాలు ఈ దూరాన్ని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. అనేక ఇతర అంశాలు కూడా దీనిని ప్రభావితం చేయవచ్చు. చాలా సార్లు, చెడు రోడ్లపై నిరంతరం డ్రైవింగ్ చేయడం వల్ల టైర్లలో సమస్యలు మొదలవుతాయి. అటువంటి పరిస్థితిలో రైడర్ కిలోమీటర్ గణితంపై ఆధారపడకూడదు. మీ బైక్ టైర్ మార్చడం గురించి ఆలోచించడం ప్రారంభించాల్సిన కొన్ని సంకేతాలు ఉన్నాయి. బైక్ టైర్ మార్చడంలో ఆలస్యం వల్ల ఏమి జరుగుతుందో, అలాగే సమయానికి టైర్ మార్చడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా తెలుసుకుందాం.

**బైక్ టైర్లను ఎప్పుడు మార్చాలి?**

టైర్ మీద ఉబ్బరం కనిపిస్తే: వాహనం చెడు లేదా అసమాన రోడ్లపై ఎక్కువగా నడిపినప్పుడు టైర్లు త్వరగా పాడైపోతాయి. మీరు టైర్ పై ఏదైనా ఉబ్బెత్తును గమనించినట్లయితే వెంటనే కొత్త టైర్‌ను ఇన్‌స్టాల్ చేసుకోండి. లేకుంటే టైర్ పగిలిపోయే అవకాశం ఉంటుంది. టైర్ వైపులా పగుళ్లు కనిపిస్తే జాగ్రత్తగా ఉండండి: పాత టైర్ల అంచులలో (సైడ్ వాల్స్) తరచుగా పగుళ్లు ఏర్పడతాయి. అలాంటి టైర్లు అధిక వేగంతో నడిపితే పగిలిపోయే ప్రమాదం ఉంది. తద్వారా ప్రాణాలకు ప్రమాదం పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితిలో ఆలస్యం చేయకుండా టైర్ మార్చండి. చదునైన రోడ్లపై కూడా బైక్‌లో కంపనాలు అనుభూతి చెందుతాయి: మీరు పూర్తిగా మృదువైన రోడ్లపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు కూడా కంపనాలు అనుభవిస్తే, అది టైర్ లేదా వీల్ బ్యాలెన్సింగ్ సమస్య కావచ్చు. వెంటనే మెకానిక్ చేత తనిఖీ చేయించుకోండి. అలాగే అవసరమైతే కొత్త టైర్లు అమర్చుకోండి. టైర్ మధ్యలో ఉన్న ఇండికేటర్ బార్ ఎత్తు, ఉపరితలం సమానంగా ఉండాలి: టైర్‌లో తయారు చేసినప్పుడు చిన్న 'ఇండికేటర్ బార్'ని జాగ్రత్తగా చూడండి. టైర్ అరిగిపోయిన ఉపరితలం ఈ సూచికకు సమానంగా మారితే టైర్ జీవితం ముగిసిందని, దానిని మార్చాల్సిన అవసరం ఉందని అర్థం చేసుకోండి. ట్రెడ్ మందం 1.6 మిమీ కంటే తక్కువగా ఉంటే ఇప్పుడు టైర్ మార్చడం అవసరం: 'ట్రెడ్' అని పిలువబడే టైర్ పై పొర కాలక్రమేణా అరిగిపోతుంది. ఈ పొర చాలా సన్నగా మారితే, ముఖ్యంగా 1.6 మిమీ కంటే తక్కువ ఉంటే, మీ వాహనానికి ఇప్పుడు కొత్త టైర్లు అవసరమని స్పష్టమైన సంకేతం.



**టైర్లు మార్చకపోతే కలిగే నష్టం ఏమిటి?**

ప్రమాదం: అరిగిపోయిన టైర్లు వర్షంలో లేదా మలుపులలో జారిపడి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమవుతాయి.

బ్రేకింగ్ పై ప్రభావం: బ్రేకింగ్ చేసేటప్పుడు పాత టైర్లు రోడ్డును సరిగ్గా పట్టుకోలేవు. దీని కారణంగా బైక్ ఆపడానికి ఎక్కువ సమయం పడుతుంది.

అసమతుల్యత: బైక్ స్థిరత్వం దెబ్బతింటుంది. షాక్‌లు ఎక్కువగా అనుభూతి చెందుతాయి.

తరచుగా పంక్చర్లు: పాత టైర్లు బలహీనంగా మారతాయి. దీనివల్ల వాటిలో రంధ్రాలు లేదా పగిలిపోయే అవకాశాలు పెరుగుతాయి.

మైలేజీపై ప్రభావం: అరిగిపోయిన టైర్లు ఎక్కువ ఘర్షణను సృష్టిస్తాయి. దీని వలన ఇంజిన్‌పై భారం పెరుగుతుంది. ఎక్కువ పెట్రోల్ ఖర్చవుతుంది.

టైర్లను సకాలంలో మార్చడం వల్ల కలిగే ప్రయోజనాలు:

సురక్షిత ప్రయాణం: కొత్త టైర్లు రోడ్డుపై మెరుగైన పట్టును అందిస్తాయి. తద్వారా ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

మెరుగైన నియంత్రణ: బ్రేకింగ్, మలుపు తిరగడంలో సహాయపడుతుంది.

మంచి మైలేజ్: కొత్త టైర్లు తక్కువ ఘర్షణను కలిగి ఉంటాయి. ఇది పెట్రోల్‌ను ఆదా చేస్తుంది.

తక్కువ ఖర్చు: పదే పదే పంక్చర్లు, మరమ్మతుల నుండి ఉపశమనం అందిస్తుంది.

టైర్లు మార్చడానికి ఇది సరైన సమయమా?

చాలా సార్లు ప్రజలు తమ బైక్ టైర్ పాడవుతోందని అర్థం చేసుకోలేరు. నిజానికి అన్ని సంకేతాలను గుర్తించలేకపోతున్నారు. కొన్ని ట్రిక్స్ తెలుసుకోవడం ద్వారా టైర్లు మార్చడానికి సరైన సమయం అని గుర్తించవచ్చు.

టైర్ డిజైన్ (ట్రెడ్ ప్యాటర్న్) అరిగిపోయి ఫ్లాట్ గా కనిపిస్తుంది.

టైర్‌లో పగుళ్లు, కోతలు లేదా పొడుచుకు వచ్చినవి కనిపిస్తాయి.

మీరు బైక్ నడుపుతున్నప్పుడు వింత కంపనాలు లేదా జారడం అనిపించవచ్చు.

టైర్లు ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉండకపోయినా, అవి 4-5 సంవత్సరాల కంటే ఎక్కువ పాతవి అయి ఉండాలి.

# కీలక నిర్ణయం విద్యార్థులు మళ్లీ బడిబాట తెరుచుకోనున్న విద్యాసంస్థలు



కొన్ని రాష్ట్రాల్లో వేసవి సెలవులు కొనసాగుతున్నాయి. మరో పక్క కొన్ని రాష్ట్రాల్లో పాఠశాలలు తెరిచే ఉన్నాయి. ఇక మరో వైపు భారత్ - పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు చల్లబడ్డాయి. కాల్పుల విమరణ తెరపడింది.. భారత్-పాక్ మధ్య కొనసాగిన వార్ ప్రస్తుతం విరమించిన విషయం తెలిసిందే. జమ్మూకశ్మీర్‌లో అమాయక ప్రజలను కాల్చి చంపిన ఉగ్రవాదులపై భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్‌పై తన ప్రతాపం చూపించింది భారత్. ఈ యుద్ధం నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లోని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది ప్రభుత్వం. అయితే ప్రస్తుతం భారత్ -పాక్ మధ్య ఉద్రిత్తకతలు చల్లారాయి. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్, శ్రీనగర్‌లలో విద్యాసంస్థలు తెరుచుకోనున్నాయి. భారత్- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలతో ఈ నెల 7వ తేదీ నుంచి విద్యాసంస్థలు మూతపడ్డాయి. పరిస్థితులు సద్దుమణగడంతో పాఠశాలలు, కళాశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. అలాగే రెండు దేశాల మధ్య యుద్ధం నెలకొనడంతో జమ్మూ కాశ్మీర్ సరిహద్దు జిల్లాలైన కథువా, జమ్మూ, రాజౌరి, పూంచ్, సాంబా, ఉధంపూర్‌లలో మంగళవారం కూడా విద్యాసంస్థలు మూసి ఉండనునున్నాయి. మంగళవారం సాయంత్రం పరిస్థితిని సమీక్షించిన తర్వాత ఈ జిల్లాల్లో విద్యా సంస్థలను ప్రారంభించే నిర్ణయం తీసుకోనున్నారు అధికారులు. ,రాష్ట్రంలోని సరిహద్దుయేతర జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు మంగళవారం తెరుచుకుంటాయి. పరిస్థితిని సమీక్షించిన తర్వాత జమ్మూ డివిజన్‌లోని దోడా, కిష్త్వార్, రియాసి, రాంబన్ జిల్లాల్లో మంగళవారం నుండి ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు తెరవాలని నిర్ణయించినట్లు డివిజనల్ కమిషనర్ తెలిపారు. ఇదిలా ఉండగా, సోమవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోడీ జాతినుద్దేశించి ప్రసంగించిన తర్వాత, పాకిస్తాన్ సైన్యం మరోసారి కాల్పుల విరమణను ఉల్లంఘించి జమ్మూలోని సాంబా, పర్గల్, గర?ల్ సెక్టార్లలో డ్రోన్ దాడికి ప్రయత్నించింది. భారత సైన్యం త్వరితగతిన చర్య తీసుకుని శత్రువు దాడిని తిప్పికొట్టింది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ, మూడు ఇళ్లు దెబ్బతిన్నాయని, ఒక వృద్ధ మహిళ గుండెపోటుకు గురైనట్లు సమాచారం. శ్రీ మాతా వైష్ణో దేవి మార్గంలో, సరిహద్దు ప్రాంతాలలో ముందుజాగ్రత్త చర్యగా బ్లాక్‌అవుట్ కూడా విధించారు.

# మైనర్ పిల్లల కోసం పాన్ కార్డ్ పొందడం ఎలా




ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే ముందు అవసరమైన అన్ని పత్రాలను మీ వద్ద ఉంచుకోండి. వీటిలో గుర్తింపు కార్డు, ఓటరు ఐడి, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ ఉన్నాయి. ఇది కాకుండా మీరు పిల్లల జనన ధృవీకరణ పత్రాన్ని కూడా అందించాల్సి రావచ్చు.. ఆధార్ కార్డు లాగే పాన్ కార్డు కూడా నేడు ఒక ముఖ్యమైన పత్రంగా మారింది. పాన్ కార్డ్ లేకుండా మీరు ఏ ఆర్థికపరమైన పనిని పూర్తి చేయలేరు. ఆదాయం లేదా డబ్బుకు సంబంధించిన ఏదైనా పనికి పాన్ కార్డ్ ఎల్లప్పుడూ అవసరం. మైనర్ పిల్లల కోసం ఆధార్ కార్డును తీసుకున్నట్లే మీరు కూడా అదే పద్ధతిలో పాన్ కార్డును పొందవచ్చు. దీని కోసం మీరు ఏ కార్యాలయానికి కూడా వెళ్లవలసిన అవసరం లేదు. మీరు మీ ఇంటి నుండే మీ బిడ్డ కోసం పాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మీరు మీ పిల్లల పేరు మీద స్టాక్ మార్కెట్ లేదా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తే మీకు పాన్ కార్డ్ అవసరం. పిల్లవాడు పెద్దవాడైనప్పుడు లేదా 18 సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు కొత్త పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్త పాన్ కార్డులోని ఫోటో, సంతకం కొత్తవి. అయితే పాన్ నంబర్ అలాగే ఉంటుంది.

**ఈ పత్రాలు అవసరం:**

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే ముందు అవసరమైన అన్ని పత్రాలను మీ వద్ద ఉంచుకోండి. వీటిలో గుర్తింపు కార్డు, ఓటరు ఐడి, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ ఉన్నాయి. ఇది కాకుండా మీరు పిల్లల జనన ధృవీకరణ పత్రాన్ని కూడా అందించాల్సి రావచ్చు.

**ఎలా దరఖాస్తు చేయాలి?**

పాన్ కార్డ్ పొందడానికి ముందుగా మీరు వెబ్‌సైట్‌కి వెళ్లాలి.

దీని తర్వాత మీరు కొత్త పాన్‌కి వెళ్లి, ఇండియన్ సిటిజన్, వ్యక్తిగత విభాగాన్ని ఎంచుకోవాలి.


తరువాత పిల్లల ప్రాథమిక సమాచారం, మీ సమాచారాన్ని నమోదు చేయండి.

దీని తరువాత అవసరమైన పత్రాన్ని స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో సమర్పించండి.

తరువాత మీరు అవసరమైన రుసుము చెల్లించి ఫారమ్‌ను సమర్పించాలి.

ధృవీకరణ తర్వాత మీకు పాన్ కార్డ్ లభిస్తుంది. మీరు ఈ పాన్ కార్డును భౌతికంగా, ఆన్‌లైన్ రూపంలో పొందవచ్చు. మీరు వివిధ పిల్లల సంబంధిత పథకాలలో పెట్టుబడి పెట్టేటప్పుడు దీన్ని ఉపయోగించవచ్చు. సమీపంలోని ఏదైనా ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి కూడా పాన్ కార్డు పొందవచ్చు.

# ఎయిర్‌టెల్ దిమ్మదిరిగే ప్లాన్.. రూ.399కే బ్రాడ్‌బాడ్, టీడీహెచ్ సేవలు




ఎంట్రీ లెవల్ ప్లాన్‌లో సేవలు కూడా ఉన్నాయి. ఈ సంవత్సరం మార్చిలో ప్రారంభించిన ఇది అమెజాన్ ప్రైమ్ వీడియో, ఆపిల్ టీవీం, నెట్‌ఫ్లిక్స్, మరెన్నో 29 స్ట్రీమింగ్ యాప్‌ల నుండి ఆన్-డిమాండ్ కంటెంట్ ను కూడా అందించనుంది.. టెలికాం కంపెనీలు వినియోగదారులను ఆకట్టుకునేందుకు రకరకాల ప్లాన్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. తక్కువ ధరల్లోనే అద్భుతమైన ప్లాన్స్ ప్రవేశపెడుతున్నాయి. అయితే మొబైల్ ప్లాన్లనే కాకుండా ఇంటర్నెట్, టీవీఛానల్స్ విషయంలో సరికొత్త ప్లాన్స్‌ను ప్రవేశపెడుతున్నాయి. టెలికాం మార్కెట్లో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్‌లు తన ఆధిపత్యం కొనసాగిస్తున్నాయి. భారతదేశంలోని బ్రాడ్‌బ్యాండ్, ల్యాండ్‌లైన్, %ఖఒ% కస్టమర్ల కోసం ఎయిర్‌టెల్ బ్లాక్ తన ప్రస్తుత ప్లాన్‌లను సవరించింది. 399 రూపాయల ధరతో కూడిన ఈ ప్లాన్‌లో ఇప్పుడు ఇంటర్నెట్ ప్రోటోకాల్ టెలివిజన్ సేవతో పాటు బ్రాడ్‌బ్యాండ్ సేవ, డైరెక్ట్-టు-హోమ్ తో పాటు ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. ఎయిర్‌టెల్ బ్లాక్ అత్యంత సరసమైన ప్లాన్, చేర్చడంతో వినియోగదారులకు 29 స్ట్రీమింగ్ యాప్‌ల నుండి ఆన్-డిమాండ్ సినిమాలు, షోల పెద్ద లైబ్రరీని అందిస్తుంది. ఎయిర్‌టెల్ సైట్‌లోని లిస్టింగ్ ప్రకారం..రూ. 399 ఎయిర్‌టెల్ బ్లాక్ ప్లాన్ ల్యాండ్‌లైన్ కనెక్షన్‌లో అపరిమిత వాయిస్ కాల్స్, ఎయిర్‌టెల్ బ్రాడ్‌బ్యాండ్ ద్వారా 10% వరకు ఇంటర్నెట్ వేగాన్ని అందిస్తుంది. ఇచ్చిన కోటా అయిపోయే వరకు కస్టమర్లు అపరిమిత ఇంటర్నెట్‌ను ఆస్వాదించవచ్చు. ఆ తర్వాత వేగం 1% తగ్గుతుంది. బ్రాడ్‌బ్యాండ్‌తో పాటు, ఎయిర్‌టెల్ బ్లాక్ ప్లాన్‌లో 260 కి పైగా టీవీ ఛానెల్‌లు కూడా ఉన్నాయి. వీటిని వినియోగదారులు తమ ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ కనెక్షన్‌లో యాక్సెస్ చేయవచు

పై విధ్వంసం సృష్టించిన బ్రహ్మోస్ క్షిపణి ఖరీదు ఎంతో తెలుసా?

ఎంట్రీ లెవల్ ప్లాన్‌లో సేవలు కూడా ఉన్నాయి. ఈ సంవత్సరం మార్చిలో ప్రారంభించిన ఇది అమెజాన్ ప్రైమ్ వీడియో, ఆపిల్ టీవీం, నెట్‌ఫ్లిక్స్, మరెన్నో 29 స్ట్రీమింగ్ యాప్‌ల నుండి ఆన్-డిమాండ్ కంటెంట్ ను కూడా అందించనుంది. సాధారణ కేబుల్ లేదా సెట్-టాప్ బాక్స్ ఆధారిత కనెక్షన్ల మాదిరిగా కాకుండా, ఏదైనా అదనపు హార్డ్‌వేర్ లేదా కనెక్షన్ల అవసరం లేకుండా స్మార్ట్‌ఫోన్, టాబ్లెట్ లేదా స్మార్ట్ టీవీ వంటి ఇంటర్నెట్-కనెక్ట్ చేయబడిన పరికరానికి కంటెంట్‌ను ప్రసారం చేయగలదు. ఈ సంవత్సరం మార్చి నెల నుంచి దేశ వ్యాప్తంగా సుమారు 2 వేల నగరాల్లో ఈ సేవలను ప్రారంభించింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332